# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

GST No.37ACDFM5465G1Z1

RNI-APTEL/2012/46499





ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 14 | సంచిక : 204 | సోమవారం 21-7-2025 | పేజీలు : 12 | వెల-3


# రేషన్ డాన్!

-మచిలీపట్నం కేంద్రంగా జిల్లాలో రేషన్ దందా!

-గిలకలదిండి ఫిషింగ్ హార్బర్ నుంచి కాకినాడ పోర్టుకు తరలింపు

-ఒక్కో బోటులో 300 నుంచి 400 బస్తాలు లోడింగ్

-రోడ్డు మార్గాన ఇబ్బందులు వస్తున్నాయని.. సముద్ర మార్గం ఎంపిక


- అన్నీ తెలిసినా చర్యలు తీసుకోని రెవెన్యూ, సివిల్ సప్లయిస్ అధికారులు!

- పేర్ని నాని సతీమణి గోడౌన్‌లో బియ్యం మాయం ఘటనలోనూ నిందితుడిగా డాన్

- రేషన్ డాన్‌పై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు చేరిన ఫిర్యాదు

వివరాలు 2లో

ఆయన ఓ రేషన్ డాన్. మచిలీపట్నం కేంద్రంగా జిల్లావ్యాప్తంగా రేషన్ బియ్యం దందా నిర్వహిస్తున్నారు. అక్రమ బియ్యం రోడ్డు మార్గాన తరలిస్తుంటే పట్టుకుంటున్నారని సముద్ర మార్గాన్ని ఎంచుకున్నారు. ఇందుకు గిలకలదిండి ఫిషింగ్ హార్బర్‌ను అడ్డాగా మార్చుకున్నారు. ఒక్కో బోటులో 300 నుంచి 400 బస్తాలు లోడ్ చేసి గుట్టుగా కాకినాడ పోర్టుకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. ఈయనపై అనేక కేసులు ఉన్నాయి. పేర్ని నాని సతీమణి గోడౌన్‌లో బియ్యం మాయం ఘటనలోనూ నిందితుడిగా ఉన్నారు. అయినా కూడా దర్జాగా తన దందా కొనసాగిస్తున్నారు. అన్నీ తెలిసి కూడా అధికారులు ఈయనపై చర్యలు తీసుకోక పోవడం పలు అనుమానాలకు తావిస్తోంది.







# ముడుపులిస్తేనే ఆర్డర్లు

2లో

మాన్యువల్ విధానంతో కంపెనీలకు చుక్కలు

2020లోనే 111 ఓఎఫ్‌ఎస్‌ల తిరస్కరణ

కొన్ని కంపెనీలపై అమితమైన ప్రేమ.. ఊరూ పేరు లేని బ్రాండ్లకు వంద శాతం అనుమతులు

పాపులర్ బ్రాండ్లు రాకుండా మోకాలడ్డు

హడావిడిగా తెరపైకి అనామక బ్రాండ్లు

మద్యం కుంభకోణంలో ఆర్డర్ ఫర్ సప్లై (ఓఎఫ్ఎస్)ల ది కీలక పాత్ర. మద్యం సరఫరా చేసేందుకు ప్రభుత్వానికి కంపెనీలు చేసుకొనే విన్నపం ఇది. ఆటోమేటిక్ ఆర్డర్లను తొలగించిన వైసీపీ ప్రభుత్వం మాన్యువల్ విధానం తీసుకొచ్చి కంపెనీలకు చుక్కలు చూపించింది. ఏ కంపెనీకి ఎన్ని ఆర్డర్లు ఇవ్వాలి? ఏ కంపెనీలను ప్రమోట్ చేయాలి? ఏ కంపెనీలను తొక్కేయాలి? అనే వ్యూహరచన అప్పట్లో ఎక్సైజ్ శాఖలో జరిగింది. ఎ-1 కసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి ఆదేశాల మేరకు అధికారులు కొన్ని కంపెనీలపై అమితమైన ప్రేమ చూపించారు. ఒక్క 2020లోనే 111 ఓఎఫ్ఎస్‌లు తిరస్కరించారు. ముడుపులు ఇవ్వడానికి అంగీకరించని కంపెనీల వినతులను ఏకపక్షంగా తిరస్కరించి,

## మరోసారి విదేశీ పర్యటనకు వెళుతున్న ప్రధాని మోదీ

2లో



జులై 23 నుంచి 26 వరకు మోదీ విదేశీ పర్యటన

జులై 23 నుంచి 24 వరకు బ్రిటన్ లో పర్యటన

25, 26 తేదీల్లో మాల్దీవుల్లో పర్యటన

# కుప్పంలో 'సూర్య' వెలుగులు!

మిగతా 2లో

## సోలార్ ప్యానెల్స్‌తో నిండిన నడిమూరు - వెనుకబడిన కులాలకు రూ.20 వేల సబ్సిడీ

అనతికాలంలోనే కుప్పం సోలార్ వెలుగులతో నిండిపోనుంది. నడిమూరులో నమూనాగా చేపట్టిన సూర్యఘర్ సోలార్ ప్రాజెక్ట్ విజయవంతమైన నేపథ్యంలో నియోజకవర్గవ్యాప్తంగా సోలార్ సర్వీసులు ఇవ్వడానికి ఎస్పీడీసీఎల్ ఆధ్వర్యంలో రెస్కో కసరత్తు చేస్తోంది. సంప్రదాయ ఇంధన వనరులకు ప్రత్యామ్నాయంగా పర్యావరణ హితమైన గ్రీన్ ఎనర్జీని ప్రోత్సహించాలన్న సత్సంకల్పంతో ప్రభుత్వం ముందుకు పోతోంది. ఇందులో ప్రధానంగా సంప్రదాయ విద్యుత్తుకు బదులుగా సూర్య శక్తి (సోలార్ ఎనర్జీని) ముందుకు తీసుకొచ్చింది. ఈ క్రమంలో సొంత నియోజకవర్గమైన కుప్పంనుంచి సోలార్ విద్యుత్తును వినియోగంలోకి తేవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచించారు. కేంద్ర ప్రభుత్వ పథకమైన సూర్యఘర్ అందుకు అనువుగా రంగంమీదకు వచ్చింది. దీంతో కుప్పం మండలం నడిమూరు వద్ద సోలార్ విద్యుత్తు ప్రాజెక్ట్‌ను ఈ ఏడాది జనవరి 6వ తేదీన చంద్రబాబు ప్రయోగాత్మకంగా ప్రారంభించారు. గ్రామాన్ని పూర్తిగా సోలార్ విద్యుత్తు కనెక్షన్లమయం చేయడానికి ఎస్పీడీసీఎల్ సహకారంతో కుప్పం రెస్కో ముందుకొచ్చింది. గ్రామంలోని వంద ఇళ్లకు సోలార్ ప్యానెల్స్‌ను అమర్చడం ద్వారా నడిమూరు పైలెట్ ప్రాజెక్ట్‌ను అధికారులు విజయవంతం చేశారు. ఇదే ఊపులో నియోజకవర్గంలో గృహాలు, ప్రభుత్వ కార్యాలయాలతోపాటు వ్యవసాయ కనెక్షన్లను సోలార్ విద్యుత్తుమయం చేయడానికి సన్నాహాలు ప్రారంభమయ్యాయి. ఎస్సీ, ఎస్టీలకు పూర్తి ఉచితంగా సోలార్ విద్యుత్తును అందించనున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా 7,489 ఎస్సీ, ఎస్టీ సర్వీసులున్నట్లు గుర్తించి వాటన్నింటికీ సోలార్ విద్యుత్తు సర్వీసులు ఇవ్వడానికి టెండర్లను పిలిచారు.అలాగే నాలుగు మండలాల్లో



# ఎయిమ్స్.. ఏమి లాభం

పేరుకే పెద్దాస్పత్రి.. గాల్లో కలుస్తున్న ప్రాణాలు

అందుబాటులో లేని అత్యవసర సేవలు

ఐదేళ్లుగా ఓపీ సేవలకే పరిమితం.. ఐపీ సేవలకు ఇంకెన్నాళ్లో?

2లో

కళ్లు చెదిరే భవనాలు.. అత్యాధునిక వైద్య పరికరాలు. ఆధునిక వసతి సౌకర్యాలు.. అనుభవం, నైపుణ్యం గల వైద్య నిపుణులు. మొత్తానికి ప్రపంచ స్థాయి వైద్య సదుపాయాలు కలిగి, దేశంలోనే అత్యుత్తమ వైద్యసంస్థగా చెప్పుకుంటున్న అఖిలభారత

# రేషన్ డాన్!

మచిలీపట్నానికి చెందిన రేషన్ బియ్యం డాన్ రూటే సపరేటు. బియ్యం అక్రమ రవాణా రోడ్డు మార్గాన చేస్తుంటే అధికారులు పట్టుకుంటున్నారు. దీంతో రేషన్ డాన్ రూటు మార్చి సముద్ర మార్గాన్ని ఎంచుకున్నారు. గిలకలదిండి ఫిషింగ్ హార్బర్‌ను తన అక్రమ రవాణాకు కేంద్రంగా మార్చుకున్నారు. ఇక్కడి నుంచి మత్స్యకారులు బోట్ల మీద సముద్రంలోకి చేపల వేటకు బయలుదేరతారు. ఫిషింగ్ హార్బర్ నుంచి పెద్ద బోట్లను మాట్లాడుకుని అందులో బియ్యం బస్తాలను లోడింగ్ చేసి కాకినాడ పోర్టుకు తరలించేస్తున్నారు. ఒక్కో బోటులో 300 నుంచి 400 వరకు రేషన్ బియ్యం బస్తాలను లోడింగ్ చేస్తున్నారు. ఈ విషయం మచిలీపట్నం రెవెన్యూ అధికారులకు తెలిసినా కిమ్మనటం లేదని సమాచారం. బందరు రేషన్ డాన్ నుంచి వచ్చే ముడుపులకు ఆశపడి రేషన్ అక్రమ రవాణాను అడ్డుకోవటం లేదని ఆరోపణలు వస్తున్నాయి. మాజీ మంత్రి పేర్ని నాని సతీమణి గోడౌన్‌లో పేదల బియ్యం దొంగతనం కేసులో.. బందరు డాన్ కూడా నిందితుడిగా ఉన్నారు. గోడౌన్ నుంచి బియ్యాన్ని కాకినాడ పోర్టుకు తరలించిన వ్యవహారంలో ఈయన ప్రముఖ పాత్ర పోషించాడన్న అభియోగాలు ఉన్నాయి. కూటమి ప్రభుత్వంలోనూ బందరు డాన్ తన అక్రమ వ్యాపార విశ్వరూపాన్ని చూపిస్తున్నారు. బందరు రేషన్ డాన్‌పై ఉన్న కేసులు చూస్తే బాప్‌రే అనాల్సిందే. ఇప్పటి వరకు 62 కేసులు అతని మీద ఉన్నా సరే .. ఏ వ్యవస్థకూ వెరవకుండా అక్రమ రేషన్ వ్యాపారాన్ని మరింత ముందుకు తీసుకువెళుతున్నారు. పోలీస్ స్టేషన్‌లో ఈ రేషన్ డాన్‌పై సస్పెక్ట్ షీట్ కూడా ఉంది.

**జిల్లా వ్యాప్తంగా రేషన్ నెట్‌వర్క్** పేదల నుంచి రేషన్ బియ్యాన్ని సేకరించటానికి జిల్లా వ్యాప్తంగా రేషన్ డాన్ తన నెట్‌వర్క్‌ను విస్తరించుకున్నారు. కార్డుదారుల దగ్గర నుంచి బియ్యాన్ని కొనుగోలు చేయటానికి తన మనుషులను ఎక్కడికక్కడ పెట్టుకున్నారు. ఎండీయూ వ్యవస్థ ఉన్నపుడు చాలా మంది ఆపరేటర్లను తన చేతుల్లో పెట్టుకున్నారు. ఇపుడు మళ్లీ డీలర్లను తన చేతుల్లోకి తీసుకున్నారు. వీరు కాకుండా మండలానికి ఒక రేషన్ లీడర్‌ను పెట్టుకుని వారి ద్వారా కూడా సమీకరిస్తున్నారు. ఇలా సమీకరించిన రేషన్ బియ్యాన్ని అంతటినీ తన రహస్య గోడౌన్‌లోకి తీసుకువెళ్లి 25 కేజీల బస్తాలుగా ప్యాకింగ్ చేయిస్తారు. ఇలా ప్యాకింగ్ చేయించిన వేలాది బస్తాలను బోట్ల ద్వారా సముద్ర మార్గాన కాకినాడ పోర్టుకు రవాణా చేస్తున్నారు.

**అధికారులకే బెదిరింపులు** తన నుంచి లబ్ధిపొంది వదిలేస్తే సరి, లేక ఎవరైనా చట్టం తన పని తాను చేసుకు పోతుందని చెప్పే వారిపై అదే చట్టాన్ని ప్రయోగించటం బందరు రేషన్ బియ్యం డాన్ ప్రత్యేకత. చేసేది రేషన్ అక్రమ వ్యాపారమే అయినా జీఎస్టీ బిల్లులతో సక్రమ వ్యాపారం చేస్తున్నట్టుగా వ్యవస్థలను బెదిరించే స్థాయికి ఎదిగారు. పేదల బియ్యాన్ని పట్టుకున్న సివిల్ సప్లయిస్ అ?ధికారులు ఆ బియ్యాన్ని వేలం వేస్తారు. తిరిగి ఆ బియ్యాన్ని డాన్ కొనుగోలు చేస్తారు. దీనికి సివిల్ సప్లయిస్ అధికారులు ఇచ్చే బిల్లులను అనేక కాపీలుగా తీసి వాటిని అడ్డం పెట్టుకుని వ్యవస్థలను మభ్యపెట్టి అక్రమ బియ్యం వ్యాపారం చేస్తుంటారు. ఎవరైనా రెవెన్యూ, సివిల్ సప్లయిస్ అ?ధికారులు కేసులు పెడితే తన దగ్గర జీఎస్టీ బిల్లులు ఉన్నాయంటూ తిరిగి వారిపైన కేసులు వేస్తున్నారు.

**దుకాణం లేకపోయినా రేషన్ డీలర్ల సమావేశాలకు..** బందరు బియ్యం డాన్‌కు ఎలాంటి చౌక దుకాణం లేకపోయినా.. తహసీల్దార్ రేషన్ డీలర్లకు నిర్వహించే సమావేశాలకు హాజరవుతారు. అది కూడా తహసీల్దార్‌కు ముందు వరుసలో కూర్చుంటారు. పేదల రేషన్ బియ్యంతో అక్రమ వ్యాపారం చేస్తున్న రేషన్ డాన్‌ను తన ముందు కూర్చోపెట్టుకుంటున్నారంటే తహసీల్దార్ వ్యవహార శైలిపైనా ఆరోపణలు వస్తున్నాయి. బందరు తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్లకు రేషన్ డాన్ అక్రమాల గురించి అన్నీ తెలిసినా పట్టించుకోవటం లేదని ఆరోపణలు ఉన్నాయి. ఈ రేషన్ డాన్ వ్యవహారంపై ఓ వ్యక్తి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు ఫిర్యాదు చేశారు.

**నాడు జిల్లా బహిష్కరణ** గత టీడీపీ ప్రభుత్వ హయాంలో బందరు డాన్ రేషన్ అక్రమాలపై అప్పటి ఉమ్మడి కృష్ణా జిల్లా కలెక్టర్ బాలయ్య నాయుడు లక్ష్మీకాంతం జిల్లా బహిష్కరణ విధించారు. ఆయన కలెక్టర్‌గా ఉన్నంత కాలం రేషన్ డాన్ జిల్లాలో అడుగు పెట్టడానికి భయపడ్డారు. కలెక్టర్ బదిలీ తర్వాత మళ్లీ జిల్లాలోకి అడుగు పెట్టారు. ఇప్పటికీ జిల్లా అధికార యంత్రాంగంతో ఉన్న తన ఆర్థిక సంబంధాల రీత్యా ఇక్కడే తిష్టవేశారు.

# ముడుపులిస్తేనే ఆర్డర్లు

ఊరూ పేరు లేని కొత్త బ్రాండ్లకు వంద శాతం ఆర్డర్లకు అనుమతులు ఇచ్చేశారు. ఫలితంగా లిక్కర్ మార్కెట్‌లో జే-బ్రాండ్ల హవా కొనసాగింది. కొన్ని కంపెనీలను కమీషన్ల పరిధిలోకి తీసుకొచ్చిన ఆర్డర్లు పునరుద్ధరించారు. కొన్ని బ్రాండ్లను ప్రోత్సహించడం, కొన్నిటికి ప్రాధాన్యం ఇవ్వకపోవడం వెనుక కుట్ర ఉన్నట్లు స్పష్టమవుతోందని చార్జ్‌షీట్‌లో సిట్ స్పష్టం చేసింది.

**అనుమతుల్లో వివక్ష** 2020లో ఆల్కో బ్రూ డిస్టిల్ ఇండియా కంపెనీ 68,450 కేసుల సరఫరాకు రిక్వెస్ట్ పెడితే 25,400 కేసులకే అనుమతించారు. కార్ల్స్‌బర్గ్ ఇండియా కంపెనీ 55,200 కేసులు సరఫరా చేస్తామని అడిగితే కేవలం 7,200 కేసులు మాత్రమే తీసుకున్నారు. పెర్నోడ్ రికార్డ్‌కు 100 శాతం, క్రోన్ బీర్ ఇండియా కంపెనీకి 89శాతం, అన్‌హెసర్ బుష్ ఇన్‌బేవ్ ఇండియాకు 88శాతం శాతం ఆర్డర్లు తిరస్కరించారు. ఎస్ఎన్‌జే డిస్టిలరీస్, ఎస్ఎన్‌జే షుగర్స్ అండ్ ప్రొడక్ట్స్, విశాఖ డిస్టిలరీస్, ఈగల్ డిస్టిలరీస్, ఇతర కొన్ని డిస్టిలరీలకు వంద శాతం ఆర్డర్లు అనుమతించారు.

**డిస్టిలరీల పేరిట దందా!** కేవలం మద్యం వ్యాపారం కోసమే రూ.60కోట్ల పెట్టుబడితో ఆదాన్ డిస్టిలరీస్‌ను ప్రారంభించారు. ప్రభుత్వం, ఏపీఎస్బీసీఎల్, వైసీపీ నేతల సహకారంతో భారీగా ఓఎఫ్ఎస్ లు దక్కించుకున్నారు. ఈ కంపెనీ పూర్తిగా కసిరెడ్డి, విజయసాయిరెడ్డి ఆదేశాలతో నడిచేది. 2020 మే నుంచి 2022 డిసెంబరు మధ్యకాలంలో రూ.732 కోట్ల వ్యాపారం చేసింది. ఇతర డిస్టలరీలను లీజుకు తీసుకుని సొంత బ్రాండ్లను తయారుచేసింది. ఒక్క ఆదాన్ నుంచి రూ.135 కోట్లు వరకూ ముడుపులు నిందితులకు అందినట్లు చార్జిషీట్‌లో పేర్కొన్నారు. అదాన్ కేవలం డబ్బు సంపాదన కోసం ఏర్పాటైన క్రిమినల్ సంస్థగా సిట్ పేర్కొంది. పాండిచ్చేరికి చెందిన లీలా డిస్టిలరీని నిందితులు బలవంతంగా స్వాధీనం చేసుకున్నారు. వైసీపీ సర్కారు వచ్చిన మొదటి ఏడాదిలో ఆదాన్ సరఫరా చేసిన నాసిరకం మద్యం కారణంగా రాష్ట్రంలో పలు మరణాలు సంభవించాయి. ఆ తర్వాత ఆదాన్ నుంచి సరఫరా తగ్గించి లీలా డిస్టలరీ ద్వారా మద్యం సరఫరా చేయాలని నిర్ణయించారు. 2021 జూన్ నుంచి 2024 మార్చి మధ్యకాలంలో మూడేళ్లలో రూ.454 కోట్ల మేర లీలా డిస్టిలరీ ద్వారా వ్యాపారం చేశారు. ఈ సంస్థ నుంచి దాదాపు రూ.62 కోట్లు ముడుపులు చేతులు మారాయి. ఎస్పీవై సంస్థ ద్వారా రాష్ట్రంలో 2019-2024 మధ్యకాలంలో రూ.1,569 కోట్ల వ్యాపారం జరిగింది. లిక్కర్ సిండికేట్‌లో సజ్జల శ్రీధర్‌రెడ్డి సారథ్యంలో ఎస్పీవై ఆగ్రో ఇండస్ట్రీస్ లిమిటెడ్ ప్రధాన పాత్ర వహించింది. ఆదాన్, లీలా డిస్టలరీల తరహాలో షెల్ కంపెనీలకు నిధులు బదిలీ చేసింది.

# కుప్పంలో 'సూర్య' వెలుగులు!

వ్యవసాయానికి సంబంధించి 126 రూరల్ ఫీడర్ల పరిధిలో 34 వేల సర్వీసులున్నట్లు తేల్చి, వీటికి కూడా టెండర్లను ఆహ్వానించారు. ఈ రెండురకాల సర్వీసులు పోనూ బీసీలు, ఓబీసీలు, ఓసీలకు సంబంధించి 43 వేల సర్వీసులు మిగిలాయి. వీటికి కూడా నిర్దేశిత ధరలను నిర్ణయించి సోలార్ విద్యుత్తు సర్వీసులు ఇవ్వడానికి అధికార యంత్రాంగం శ్రమిస్తోంది.

**సబ్సిడీలు, రుణాలతో ప్రోత్సాహం** సోలార్ విద్యుత్తు కనెక్షన్ ఇటు వినియోగదారుడికి అటు సర్వీసు ఇచ్చిన రెస్కోకు ఖర్చులు తగ్గించి, లాభాలు చూపిస్తుందని అధికారులు చెబుతున్నారు. సోలార్ సర్వీసు తీసుకున్న వారికి టూ వే మీటర్లు ఏర్పాటు చేస్తారు. ఇంటిమీద అమర్చే సోలార్ ప్యానెళ్ల ద్వారా ఉత్పత్తి అయిన సోలార్ విద్యుత్తు ఇంటి అవసరాలకు సరిపోగా, మిగిలిన విద్యుత్తు ఇదే మీటర్ ద్వారా వెనక్కు, అంటే రెస్కోకు వెళ్తుంది. ఇలా తాము తీసుకున్న విద్యుత్తుకు సరిపడా ధరను, నెలవారీ బిల్లుల్లో తగ్గించి ఇస్తారు. అంటే ఆమేరకు వినియోగదారుడికి లాభం చేకూరుతుందన్న మాట. ఉదాహరణకు ఒక కిలోవాట్ సామర్థ్యం గల రూఫ్ టాప్ సోలార్ ప్యానెల్ ఏర్పాటు చేసుకుంటే 120 యూనిట్ల విద్యుత్తు ఉత్పత్తి అవుతుంది. ఇన్ని యూనిట్ల సంప్రదాయ విద్యుత్తు వాడితే వినియోగదారుడికి ప్రస్తుతం వస్తున్న బిల్లు రూ.1000. అయితే సోలార్ విద్యుత్తు సర్వీసు తీసుకుంటే ఈ బిల్లు మొత్తం రూ.338కి తగ్గి, వినియోగదారుడికి మొదటి ఏడాది రూ.8 వేలు ఆదా అవుతుంది. నడిమూరు పైలెట్ ప్రాజెక్ట్ ద్వారా 15 వేల యూనిట్ల విద్యుత్తు తిరిగి రెస్కోకే చేరుతుందని అధికారులు ప్రాథమిక అంచనా వేశారు. అంటే సోలార్ విద్యుత్తు సర్వీసులు తీసుకున్న ఆ గ్రామ వినియోగదారులకు అంతమేరకు బిల్లుల్లో ధరలు తగ్గుతాయన్నమాట. అయితే సోలార్ విద్యుత్తు సరఫరాకోసం ఇంటిపైన ఏర్పాటు చేసే (రూఫ్ టాప్) సోలార్ ప్యానెల్స్ ధరలు కొంత అధికంగా ఉండడంతో ఒకేసారి అంత మొత్తం చెల్లించలేమన్న భావనలో నియోజకవర్గ ప్రజలు ఈ సర్వీసులు తీసుకోవడానికి వెనకాడుతున్నారు. ఒక కిలోవాట్ సోలార్ విద్యుత్తుకు రూ.70 వేలు, 2 కిలోవాట్లకు రూ.1.40 లక్షలు, 3 కిలోవాట్లకు రూ.2.10 లక్షలు యూనిట్ ధరగా నిర్ణయించారు. ఇందులో మొదటి రకానికి రూ.30 వేలు, రెండవ రకానికి రూ.60 వేలు, మూడవ రకానికి రూ.78 వేలు ప్రభుత్వ రాయితీ ఇస్తుంది. అంతేకాదు.. సబ్సిడీపోను, వినియోగదారుడు చెల్లించాల్సిన ధర మొత్తాన్ని వెలుగు ప్రాజెక్ట్ ద్వారా రుణాల రూపంలో ఇవ్వడానికి కూడా ప్రభుత్వం ముందుకు వచ్చింది. ఉదాహరణకు ఒక కిలోవాట్ సామర్థ్యం గల సోలార్ రూఫ్ టాప్‌కు ప్రభుత్వ సబ్సిడీ పోను రూ.40 వేలు వినియోగదారు చెల్లించాల్సి ఉంటుంది. ఈ 40 వేలలో రూ.20 వేలు బ్యాంకు రుణం ద్వారా, మిగిలిన రూ.20 వేలు వెలుగు మహిళా రుణాల ద్వారా పంపిణీ చేస్తారు. ఈ మొత్తాన్ని నెలవారీ కంతుల రూపంలో వినియోగదారులు చెల్లిస్తే సరిపోతుంది. ఇదికాక బీసీ వినియోగదారులకు అదనంగా రూ.20 వేలు సబ్సిడీని ప్రభుత్వం ప్రకటించింది.

**వెలుగు ప్రాజెక్ట్ ద్వారా అంగీకార పత్రాలు** సోలార్ విద్యుత్తు సర్వీసులకోసం నియోజకవర్గంలోని గృహాలకు సంబంధించి ప్రజలనుంచి అంగీకార పత్రాలు తీసుకునే ప్రక్రియ ప్రస్తుతం నాలుగు మండలాల్లో నడుస్తోంది. వెలుగు ప్రాజెక్ట్ పరిధిలో మొత్తం 5661 మహిళా స్వయం సహాయక సంఘాలు, స్వయం సహాయక సంఘాలు, 56,585 మంది సభ్యులు ఉన్నారు. ఒక్కో మండలానికి 600 ఇళ్లకు సోలార్ ప్యానెళ్ల ఏర్పాటుకోసం అంగీకార పత్రాలు తీసుకోవడాన్ని ప్రభుత్వం లక్ష్యంగా విధించింది. ప్రతి మండలమూ ఈ లక్ష్యంలో దాదాపు 50 శాతం పూర్తి చేసింది. గ్రామాలు తిరుగుతున్న వీవో లీడర్లు, సీసీలు ప్రజలకు సోలార్ విద్యుత్తుపై అవగాహన కల్పించి సర్వీసులు తీసుకునేలా ప్రోత్సహిస్తున్నారు. సోలార్ విద్యుత్తుతో వినియోగదారుడికి ఎంతో మేలు: సోమశేఖర్, రెస్కో ఎండీ సోలార్ విద్యుత్తు పర్యావరణ హితమే కాక, వినియోగదారుడికి కూడా విద్యుత్తు బిల్లులు ఆదా చేస్తుంది. సామాన్య వినియోగదారునికి ఏడాదికి రూ.8 వేలదాకా బిల్లుల ఖర్చు మిగులుస్తుంది. ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలు, రుణాల సౌకర్యాలు వినియోగించుకుని వినియోగదారులంతా సోలార్ ప్యానెల్ ఏర్పాటు చేసుకోవాలి. కుప్పం నియోజకవర్గం మొత్తాన్ని సోలార్ విద్యుత్తుమయం చేయాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యాన్ని వీలైనంత త్వరలో నెరవేర్చడానికి కృషి చేస్తున్నాం.

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన దుల్కర్ సల్మాన్

మలయాళ స్టార్ హీరో దుల్కర్ సల్మాన్, నిర్మాతలు స్వప్న దత్, చెరుకూరి సుధాకర్ ఆదివారం (జులై 20) నాడు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ భేటీ జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో జరిగింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి దుల్కర్ సల్మాన్‌ను శాలువా కప్పి సత్కరించారు. అనంతరం కాసేపు ముచ్చటించుకున్నారు. దుల్కర్ సల్మాన్ తెలుగు చిత్ర పరిశ్రమలో 'మహానటి', 'సీతారామం', 'లక్కీ భాస్కర్' వంటి స్ట్రయిట్ చిత్రాలతో గుర్తింపు పొందారు. ఇందులో మహానటి, సీతారామం స్వప్న దత్ నిర్మాతగా వైజయంతీ మూవీస్ బ్యానర్ పైనే వచ్చాయి. ప్రస్తుతం దుల్కర్ 'కాంత', ఆకాశంలో ఒక తార అనే చిత్రాల్లో నటిస్తున్నారు. కాంత చిత్రాన్ని రానా దగ్గుబాటికి చెందిన స్పిరిట్ మీడియా సంస్థ నిర్మిస్తోంది.



# ఎయిమ్స్.. ఏమి లాభం

వైద్య విజ్ఞాన సంస్థ (ఎయిమ్స్) ప్రజల ప్రాణాలకు భరోసా ఇవ్వడంలేదు. అత్యవసర సమయంలో ఆస్పత్రికి వెళితే.. హైదరాబాద్‌కు తరలిస్తున్నారు. దీంతో అక్కడికి వెళ్లేలోగా ప్రాణాలు గాల్లో కలుస్తున్నాయి. ఎయిమ్స్‌లాంటి ప్రతిష్టాత్మక సంస్థ రాకతో తమ ప్రాణాలకు డోకా లేదని జిల్లా ప్రజలు భావించారు. గుండెపోటు, రోడ్డు ప్రమాదాలు ఇతరత్ర అత్యవసర సమయాల్లో ప్రాణాలు నిలిపేందుకు కళ్లెదుటే ఎయి మ్స్ ఉందన్న దీమాతోపాటు ధైర్యాన్ని పెంచింది. అయితే ఐదేళ్లుగా ఓపీ సేవలు తప్ప ఐపీ సేవలకు నోచడంలేదు. కనీసం అత్యవసర సేవల వి భాగం కూడా అందుబాటులో లేకపోవడంతో అనేక ప్రాణా లు గాల్లో కలుస్తున్నాయి. ఎయిమ్స్‌లో రోడ్డు ప్రమాదా లు, గుండెపోట్లు సంభవించినప్పుడు బాధితులను, క్షతగాత్రులను హైదరాబాద్‌లోని ప్రైవేటు ఆసుపత్రులకు తరలించాల్సి వస్తుంది. దీంతో వైద్యం ఆలస్యమై విలువైన ప్రాణాలు గాల్లో కలుస్తున్నాయి. గడిచిన ఆరు నెలల్లో 28మంది ప్రాణాలు పోగొట్టుకోగా ఒక్క బీబీనగర్ పట్టణానికి చెందిన వారే 17మంది ఉండడం గమనార్హం. కళ్లెదుటే ఎయిమ్స్ ఉండి కూడా ప్రాణాలకు భరోసా ఇవ్వకపోగా ఊపిరి తీస్తుందనే విమర్శలు స్థానిక ప్రజల నుంచి వ్యక్తమవుతున్నాయి.

**రాష్ట్రానికే తలమానికంగా చెప్పుకునే..** రాష్ట్రానికే తలమానికంగా చెప్పుకుంటున్న అఖిలభారత వైద్య విజ్ఞాన సంస్థ (ఎయిమ్స్) ఓపీ సేవలకే పరిమితమైంది. ఐదేళ్లు గడుస్తున్నా ఐపీ సేవలకు నోచడంలేదు. ప్రాణాపాయ పరిస్థితుల్లో రోగులకు తక్షణమే మెరుగైన వైద్యం అందించే అత్యవసర ఇన్‌పేషెంట్ విభాగం ఎయిమ్స్‌లో లేదు. దీనికారణంగా హైదరాబాద్‌లాంచి మహానగరంలోని ప్రైవేటు ఆస్పత్రులకు తరలించాల్సి వస్తుంది. ట్రాఫిక్, ఇతరత్ర సమస్యలను అధిగమించి ఏదోలా ఆస్పత్రులకు చేరుకున్నప్పటికీ వైద్యం చాలా ఆలస్యమై విలువైన ప్రాణాలు గాలిలో కలుస్తున్నాయి. గడిచిన ఆరు నెలల్లో 28మంది గుండెపోటు, రోడ్డు ప్రమాదాలకు గురై సరైన సమయానికి వైద్యం అందక ప్రాణాలు పోగొట్టుకోగా వీరిలో బీబీనగర్ పట్టనానికి చెందిన వారే 17మంది ఉండడం గమనార్హం. వీరంతా గంట గంటన్నర వ్యవధిలోపే హైదరాబాద్‌లోని ఆస్పత్రులకు తరలించే లోపే ప్రాణాలు వదిలారు. అదే ఎయిమ్స్‌లోనే అత్యవసర సేవల విభాగం అందుబాటులో ఉండి ఉంటే ప్రాణాలు నిలిచేవని మృతుల కుటుంబా లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎయిమ్స్ ఆసుపత్రి చెప్పుకోవడానికి పెద్దదే అయినప్పటికీ ప్రజల ప్రాణా లు కాపాడలేనప్పుడు, ఉన్నా లేకున్నా ఒక్కటేననే భావన ప్రజల్లో రోజు రోజుకు పెరుగుతోంది. ప్రజల ప్రాణాలు పోతున్నా పట్టించుకోరా? అని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ప్రశ్నిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వానికి ప్రజల ప్రాణాలపై ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా తక్షణమే ఎయిమ్స్‌లో ఇన్‌పేషెంట్ విభాగాలను ప్రారంభించి 24 గంటలపాటు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.

**ఐదేళ్లుగా ఓపీ సేవలకే పరిమితం** కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు మంజూరు చేసిన ప్రతిష్టాత్మకమైన ఎయిమ్స్ ఏర్పాటుకు అప్పటి రాష్ట్ర ప్రభుత్వం బీబీనగర్ మండలం రంగాపురంలో అప్పటి నిమ్స్ భవనాలతోపాటు 201 ఎకరాల స్థలాన్ని సేకరించి 2018లో కేంద్ర ప్రభుత్వానికి అప్పగించింది. దీంతో కేంద్ర ప్రభుత్వం 2020లో జూన్2 రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆరు విభాగాల ఓపీ సేవలను తొలుత ప్రారంభించింది. ఎయిమ్స్ వైద్యంపై ప్రజలకు ఆసక్తి పెరగడంతో జిల్లాకే పరిమితమైన రోగులు తెలంగాణలోని సుమారు 10 జిల్లాలనుంచి రావడం మొదలుపెట్టారు. రోగుల డిమాండ్ దృష్ట్యా ఆరు విభాగాల నుంచి 32 విభాగాలకు ఓపీ సేవలను విస్తరించారు. ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఓపీని పరిమితం చేశారు. గడిచిన ఐదేళ్లుగా ఓపీ వైద్యం కోసం రోజు 1200 నుంచి 1500 వరకు రోగులు ఎయిమ్స్‌కు వస్తున్నారు. రోగుల తాకిడి వారి అవసరాల దృష్ట్యా సేవలను విస్తరించారు. ఈఎన్‌టీ, ఆర్థోఫెడిక్, పీడీయాట్రిక్, గైనకాలజీ, మరికొన్ని విభాగాలకు సంబంధించి మాత్రమే ఐపీ సేవలతోపాటు మైనర్ సర్జరీలు నిర్వహిస్తున్నారు. అన్ని విభాగాలకు సంబంధించి 24గంటలపాటు అత్యవసర సేవలు అందించే విధంగా ఎయిమ్స్‌ను త్వరగా అందుబాటులోకి తేవాలని ప్రజలు కోరుతున్నారు.

**ప్రాణాలకు భరోసా ఏదీ? : మంగ అశోక్, బీబీనగర్** అన్ని ఉన్నా అల్లుడి నోట్లో శని అన్న చందంగా మారింది స్థానిక ప్రజల పరిస్థితి. కళ్ల ముందే ఇంత పెద్ద ఆస్పత్రి ఉన్న ప్రాణాలకు మాత్రం భరోసా లేదు. పట్టణానికి చెందిన ఎంతో మంది గుండెపోటుకు గురై ఎయిమ్స్‌కు తరలిస్తే అత్యవసర సేవలు లేవని హైదరాబాద్‌కు వెళ్లాలని చెబుతున్నారు. అక్కడినుంచి హైదరాబాద్‌లోని ఆస్పత్రులకు వెళ్లేలోగా సమయానికి వైద్యం అందక ప్రాణాలు పోతున్నాయి. కేంద్ర ప్రభుత్వం ఎంత మాత్రం జాప్యం చేయకుండా వెంటనే అత్యవసర సేవల విభాగం అందుబాటులోకి తీసుకురావాలి.

**ఐపీ సేవలను వెంటనే ప్రారంభించాలి : గడ్డం బాలకృష్ణగౌడ్, పీఏసీఎస్ వైస్ చైర్మన్, బీబీనగర్**

దేశంలోనే పెద్ద ఆసుపత్రిగా చెప్పుకుంటున్న ఎయిమ్స్‌ను ఓపీ సేవలకు పరిమితం చేయడం సబబు కాదు. ప్రమాదాలు జరిగినప్పుడు, ఇంకేదైన ఆరోగ్య సమస్యలు సంభవించినప్పుడు అత్యవసర సేవలు అందించే విభాగం ఎయిమ్స్‌లో లేకపోవడంతో ఎంతో మంది ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. ప్రజల ప్రాణాలపై ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్న కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఐపీ సేవలు ప్రారంభించాలి.

# మరోసారి విదేశీ పర్యటనకు వెళుతున్న ప్రధాని మోదీ

భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జులై 23 నుంచి 26 వరకు బ్రిటన్, మాల్దీవుల్లో నాలుగు రోజుల అధికారిక పర్యటనకు వెళ్ళనున్నారు. ఈ పర్యటన ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడం, వాణిజ్యం, భద్రత మరియు ప్రాంతీయ సహకారాన్ని పెంపొందించడం లక్ష్యంగా కొనసాగనుంది.

**బ్రిటన్ పర్యటన (జులై 23-24)** బ్రిటన్ ప్రధానమంత్రి కీర్ స్టార్మర్ ఆహ్వానం మేరకు మోదీ జులై 23-24 తేదీల్లో యూకేను సందర్శిస్తారు. మోదీ యూకేలో పర్యటించడం ఇది నాలుగోసారి. ఈ సందర్భంలో భారత్-యూకే సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం (సీఎస్‌పీ) పురోగతిని సమీక్షించడంతో పాటు వాణిజ్యం, ఆర్థికం, సాంకేతికత, ఆవిష్కరణలు, రక్షణ, భద్రత, వాతావరణం, ఆరోగ్యం, విద్య మరియు ప్రజల మధ్య సంబంధాలపై చర్చలు జరుగనున్నాయి. అంతర్జాతీయ మరియు ప్రాంతీయ అంశాలపై కూడా ఇరు దేశాల నాయకులు చర్చించనున్నారు. ఈ సందర్భంలో భారత్-యూకే స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టీఏ)పై కూడా కీలక చర్చలు జరిగే అవకాశం ఉంది.

మాల్దీవుల పర్యటన (జులై 25-26) జులై 25-26 తేదీల్లో మాల్దీవుల అధ్యక్షుడు మొహమ్మద్ ముయిజ్జు ఆహ్వానం మేరకు మోదీ ఆ దేశాన్ని సందర్శిస్తారు. మోదీ మాల్దీవుల్లో పర్యటించడం ఇది మూడోసారి. అంతేకాదు, ముయిజ్జు అధ్యక్షుడిగా ఉన్న సమయంలో ఏ దేశాధినేత లేదా ఏ దేశ ప్రధాని మాల్దీవుల్లో పర్యటించడం ఇదే మొదటిసారి. ఈ పర్యటనలో మోదీ, మాల్దీవుల 60వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో 'గౌరవ అతిథి'గా పాల్గొననున్నారు. 2024 అక్టోబరులో ముయిజ్జు భారత్ పర్యటనలో ఆమోదించిన 'భారత్-మాల్దీవ్స్ సమగ్ర ఆర్థిక మరియు సముద్ర భద్రతా భాగస్వామ్యం' అమలు పురోగతిని ఇరు నాయకులు సమీక్షించనున్నారు. ఈ సందర్భన భారత్ 'నైబర్‌హుడ్ ఫస్ట్' (పొరుగు దేశానికి మొదటి ప్రాధాన్యత) విధానం మరియు 'విజన్ మహాసాగర్' కింద మాల్దీవులతో సంబంధాలను బలోపేతం చేయడానికి ఒక ముఖ్యమైన అడుగుగా భావిస్తున్నారు.

## ఏపీ లిక్కర్ స్కాం: మిథున్ రెడ్డికి ఆగస్టు 1 వరకు రిమాండ్

ఆంధ్రప్రదేశ్ మద్యం కుంభకోణం కేసులో వైసీపీ ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిని సిట్ అధికారులు నిన్న అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. ఈ కేసులో ఆయన ఏ4 నిందితుడిగా ఉన్నారు. దాదాపు 7 గంటల విచారణ అనంతరం శనివారం రాత్రి 8.30 గంటల సమయంలో విజయవాడలోని సిట్ కార్యాలయంలో మిథున్‌రెడ్డిని సిట్ అధికారులు అరెస్ట్ చేశారు. ఆదివారం ఆయనను విజయవాడ ఏసీబీ కోర్టులో హాజరుపరిచారు. కోర్టు మిథున్‌రెడ్డికి ఆగస్టు 1 వరకు రిమాండ్ విధించింది. కోర్టులో మిథున్ రెడ్డి తరఫున న్యాయవాది నాగార్జునరెడ్డి వాదనలు వినిపించగా, సిట్ తరఫున కోటేశ్వరరావు వాదనలు వినిపించారు. తాము కస్టడీకి కోరుతున్నందున మిథున్ రెడ్డిని గుంటూరు సబ్ జైలుకు రిమాండ్ కు పంపాలని సిట్ కోరగా, మిథున్ రెడ్డి ఓ ఎంపీ అని, ఆయనకు వై కేటగిరీ భద్రత ఉందని, ఆయనకు నెల్లూరు జిల్లా జైలులో ప్రత్యేక బ్యారక్ కేటాయించాలని న్యాయవాది నాగార్జునరెడ్డి కోరారు. పైగా మిథున్ రెడ్డి పార్లమెంటులో ప్యానెల్ స్పీకర్ గా చేశారని, ఆయన అరెస్ట్ పై లోక్ సభ స్పీకర్ కు సమాచారం ఇవ్వాల్సి ఉందని కోర్టుకు తెలిపారు. ఇరువర్గాల వాదనలు విన్న న్యాయస్థానం ఆగస్టు 1 వరకు రిమాండ్ విధించింది. మద్యం కుంభకోణం కేసులో మిథున్‌రెడ్డి ప్రధాన కుట్రదారుల్లో ఒకరని, లిక్కర్ పాలసీ రూపకల్పన, డొల్ల కంపెనీలకు ముడుపుల సరఫరా వంటి అంశాల్లో కీలక పాత్ర పోషించారని సిట్ ఆరోపిస్తోంది. ఈ కేసులో ఇప్పటివరకు 12 మందిని అరెస్ట్ చేసిన సిట్, మిథున్‌రెడ్డితో సహా మొత్తం 40 మంది ఆరోపణలు ఎదుర్కొంటున్నట్లు తెలిపింది. ఈ కుంభకోణం వల్ల రాష్ట్ర ఖజానాకు సుమారు 3,200 కోట్ల రూపాయల నష్టం వాటిల్లినట్లు అంచనా.

# రాష్ట్ర వ్యాప్తంగా హర్షం వ్యక్తం చేస్తున్న ఆర్యవైశ్యులు.



**పల్లె వెలుగు నంద్యాల.** నంద్యాల పట్టణంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు , వాసవి జాగృతి ఇంటర్నేషనల్ క్లబ్ ఉమ్మడి జిల్లాల చార్టర్ గవర్నర్ బింగుమళ్ల శ్యామ్ సుందర్ గుప్త ఆధ్వర్యంలో గౌరవాధ్యక్షులు కండె శ్యాంసుందర్ లాల్, భవనాశి మహేష్ లు పాల్గొని స్థానిక సంజీవ నగర్ కూడలి యందు గల పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడమైనది. ఈ సందర్భంగా అధ్యక్షుడు బింగుమళ్ల శ్యామ్ సుందర్ గుప్త మాట్లాడుతూ ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర ఏర్పాటు కోసం 58 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలు అర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములు గారి త్యాగానికి గుర్తింపుగా పొట్టి శ్రీరాములు 58 అడుగుల విగ్రహంతో పాటు స్మృతివనం ఏర్పాటుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమరావతిలో శాఖమూరు పార్కు లో సీఆర్డీఏ ద్వారా 6.8ఎకరాల స్థలం కేటాయించడం మైనదని అన్నారు. హామీ నెరవేర్చిన మన రాష్ట్ర ప్రియతమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, యువనాయకుడు మంత్రి టి.జి.భరత్ కు మరియు దీనికోసం అహర్నిశలు కృషి చేసిన య%శీ%గ్ డైనమిక్ లీడర్,ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్, అమరజీవి పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్ అధ్యక్షులు డూండీ రాకేష్ కి యావత్ రాష్ట్ర ఆర్యవైశ్యుల తరుపున కృతజ్ఞతలు,ధన్యవాదాలు తెలపడమైనది. కండె శ్యాంసుందర్ లాల్, భవనాశి మహేష్ మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం మా ఆర్యవైశ్యులకు ఎప్పుడూ అండగా ఉంటుందని, అందుకు ఉదాహరణ ఆర్యవైశ్యుల కుల దైవం శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి మాత ఆత్మార్పణ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వించాలని తీర్మానించడమని అన్నారు.



ఈ విషయంలో సహకరించిన ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కి,మంత్రి లోకేష్ కి, మంత్రివర్యులు ఎన్ ఎం డి.ఫరూక్ కి, శాసనసభ్యులు శ్రీరామ్ తాతయ్య కు ధన్యవాదాలు తెలపడమైనది. ఈ కార్యక్రమంలో జిల్లా సంఘం ఉపాధ్యక్షులు మల్లిపెద్ది నాగరాజు, జనార్ధన్, కశెట్టి చంద్ర,కోశాధికారి మామిళ్ల నాగరాజు, కార్యదర్శి శంకర్, నంద్యాల మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కూరుకు శ్రీనివాస దత్తాత్రేయ,తేజ, బద్రిశెట్టి రవి, బన్నూరు మోహన్,విష్ణు, క్లబ్ సభ్యులు మోహన్, సత్యం,మనోజ్, జయంత్ తదితరులు పాల్గొన్నారు.

# చదరంగం ఆటలో చక్కని చాతుర్యం ప్రదర్శించిన బాల అకాడమీ విద్యార్థులు.



**పల్లె వెలుగు నంద్యాల రూరల్.** నవనంది రోటరీ క్లబ్ నంద్యాల వారు బాలా అకాడమీ పాఠశాలలో చదరంగం పోటీలు నిర్వహించారు. విద్యార్థుల్లో పరిశీలనా శక్తిని, మేధస్సును, ఆత్మవిశ్వాసాన్ని, ఆలోచన, విచక్షణ సామర్థ్యాన్ని పెంచాలనే సదుద్దేశంతో నవనంది రోటరీ క్లబ్ సభ్యులు చెస్ బోర్డుకిట్లను అందించి, విద్యార్థులను ప్రోత్సహించి పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో 90 మందికి పైగా విద్యార్థులు చురుగ్గా పాల్గొని వారి సామర్థ్యాలను ప్రదర్శించారు. ఈ చెస్ పోటీలో కె. జీవన కృష్ణ(నాలుగవ తరగతి). కె జాన్ వెస్లీ (8వ తరగతి)విజేతలుగా నిలిచారు. కె.జీవన కృష్ణ నేషనల్ స్థాయి కి ఎన్నుకోబడ్డాడు.నవనంది రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ బి .బాలకృష్ణ , సెక్రటరీ కె. నవీన్ , ట్రెజర్ ఎన్. మధుసూదన్ , ఏం బాలసుబ్రమణ్యం , ఎం. ఉదయ్ శంకర్ , ఇన్నర్ వీల్ క్లబ్ ప్రెసిడెంట్ బి .స్రవంతి , సెక్రటరీ కె. కళ్యాణి , ట్రెజర్ ఎస్. లీల విజేతలకు ప్రోత్సాహక బహుమతులు సర్టిఫికెట్లు అందజేశారు. పోటీలో పాల్గొన్న విద్యార్థులందరికీ కూడా ప్రోత్సాహక బహుమతులు అందించారు. ఇంతటి చక్కటి ప్రోత్సాహాన్ని ,అవకాశాన్ని బాల అకాడమీ విద్యార్థులకు అందించినందుకు నవనంది రోటరీ క్లబ్ వారికి బాల అకాడమీ ప్రిన్సిపల్ మేడం ఎం.మాధవీ లత , కరస్పాండెంట్ సర్ ఎం.జీ.ఎఫ్ లయన్ రవీంద్రనాథ్ , రాజ్ కుమార్ సార్ , రజియా మేడం పాఠశాల తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు.



# నంద్యాల జిల్లా వ్యాప్తంగా 07 పోలీస్ స్టేషన్ ల పరిధిలలో నేడు కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్స్ నిర్వహణ.





**సరైన ధ్రువపత్రాలు లేని 62 మోటార్ సైకిల్లు, 04 ఆటోలు,13 క్వార్టర్ బాటిళ్ళ స్వాధీనం.**

**నేర నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ కొరకే కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్లు.**

**జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్ .**

**పల్లె వెలుగు నంద్యాల.** శాంతిభద్రతల పరిరక్షణ నేరం నియంత్రణలో భాగంగా కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్లు నిర్వహించాలని నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు నేటి తెల్లవారుజామున నంద్యాల, ఆళ్లగడ్డ,డోన్ ,ఆత్మకూరు, సబ్ డివిజన్ పోలీస్ అధికారుల సూచనలతో శిరివెళ్ల, ఆళ్లగడ్డ రూరల్, కొలిమిగుండ్ల, ఆత్మకూరు, వెలుగోడు, బ్రాహ్మణకోట్కూరు, ఎన్. రాచర్ల మొదలగు పోలీస్ స్టేషన్ ల పరిధిలలో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించడం జరిగింది.

**కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ వివరాలు.**

1.ఆళ్లగడ్డ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బాచేపల్లి గ్రామం నందు ఇన్స్పెక్టర్ మురళీధర్ రెడ్డి ఆధ్వర్యంలో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించగా సరైన ధ్రువపత్రాలు లేని 12 మోటార్ సైకిల్లు స్వాధీనం చేసుకోవడం జరిగింది.

2.శిరివెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని వనికందిన్నె గ్రామం నందు ఇన్స్పెక్టర్ దస్తగిరి బాబు ఆధ్వర్యంలో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించగా సరైన ధ్రువపత్రాలు లేని 11 మోటార్ సైకిల్లు స్వాధీనం చేసుకోవడం జరిగింది. 3.కొలిమిగుండ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో ఇన్స్పెక్టర్ రమేష్ బాబు ఆధ్వర్యంలో కోటపాడు గ్రామంలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు రికార్డులు లేని 09 బైక్‌లు స్వాధీనం చేసుకున్నారు. 4.డోన్ సబ్ డివిజన్ ఎన్. రాచర్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని లక్ష్మీతండా గ్రామంలో సబ్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో కార్డెన్ అండ్ సర్చ్ ఆపరేషన్ నిర్వహించడం జరిగింది. 5.ఆత్మకూరు టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కృష్ణాపురం గ్రామం నందు ఇన్స్పెక్టర్ రాము ఆధ్వర్యంలో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించగా సరైన ధ్రువపత్రాలు లేని 10 మోటార్ సైకిల్లు స్వాధీనం చేసుకోవడం జరిగింది. 6.ఆత్మకూరు రూరల్ సర్కిల్ వెలుగోడు పోలీస్ స్టేషన్ పరిధిలోని రేగడగూడూరు గ్రామం నందు ఇన్స్పెక్టర్ సురేష్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో మరియు వెలుగోడు పాములపాడు ఎస్ఐ ల సహకారంతో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించగా సరైన ధ్రువపత్రాలు లేని 12 మోటార్ సైకిల్లు,04 ఆటోలు,13 క్వాటర్ బాటిళ్లు స్వాధీనం చేసుకోవడం జరిగింది. 7.నందికొట్కూరు రూరల్ ఇన్స్పెక్టర్ సుబ్రహ్మణ్యం బ్రహ్మనకొట్కూరు సబ్ ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో కాలనీలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు రికార్డులు లేని 08 బైక్‌లు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా రౌడీ షీటర్లు, అనుమానితులు, నేర చరిత్ర గల వారి ఇల్లులను క్షుణ్ణంగా పోలీసులు తనిఖీ చేశారు. అనుమానితుల వేలిముద్రలను మొబైల్ సిస్టం చెక్ డివైస్ ద్వారా పరిశీలించడం జరిగింది.చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసుల హెచ్చరిక జారీ చేశారు. రౌడీ షీటర్లు, ట్రబుల్ మాంగర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు.అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అసాంఘిక కార్యకలాపాలకు సంబంధించి, అనుమానితుల గురించి, ప్రజలు డయల్ 112 ద్వారా పోలీస్ శాఖకు సమాచారం అందించాలని సూచించారు. “నేర నియంత్రణ కోసం కార్డెన్ సెర్చ్ ఆపరేషన్స్ నిరంతరం జరుగుతాయని తెలిపారు. ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. చట్టాన్ని ఉల్లంఘించేవారిపై కఠిన చర్యలు తీసుకుంటాం” అని పోలీస్ అధికారులు తెలిపారు.

# దుర్గంధ భరితం ఎస్సీ కాలనీ రోడ్లు



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూలై 20:** మండల పరిధిలో ఉన్న లింగాపురం గ్రామంలోని ఎస్సీ కాలనీలోని రోడ్లు మురుగు కాలువలను తలపిస్తూ దుర్గంధ భరితంగా మారిపోయాయి. చిన్న వర్షం వస్తే చాలు సిమెంటు రోడ్లపై రోజులతడి నీరు నిలవండి పోయి దోమలు వ్యాప్తి చెంది ఈ కాలనీవాసులు రోగాల బారిన పడుతున్నారు. మరో మరోవైపు రోడ్లపై నీరు నిలిచేందుకు స్థానికులే కారణం అవుతూ ఉన్నారు. సిమెంటు రోడ్డు ఇరు ప్రక్కల ఇంటి యజమానులు మట్టి వేసి ఎత్తు లేపడంతో సిమెంట్ రోడ్లు తక్కువ అయిపోయింది. మరి కొంతమంది సిమెంట్ రోడ్డు ఇరుపక్కల ముళ్ళకంపలను కూడా వేశారు. సిమెంటు రోడ్డుఇరుపక్కల డ్రైనేజీ నిర్మాణాన్ని చేపట్టకపోవడంతో రోడ్డుపై మురికి నీరు నిలబడి ప్రజలకు అసౌకర్యంగా మారుతూ ఉంది గత ప్రభుత్వ హయాంలో కొంతమంది నాయకుల వర్గ విభేదాలు కారణంగా సిమెంటు రోడ్డు నిర్మాణాలు కూడా అర్ధాంతరంగా నిలిచిపోయాయి. దీంతో ఇక్కడి ప్రజలు సమస్యలతో సహవాసం చేస్తూ ఉన్నారు. మరోవైపు లింగాపురంలో ప్రజలు తాగడానికి ఉపయోగపడే బోరింగ్ రిపేరు చేయమని మే నెలలో మండల అధికారులకు చెప్పినప్పటికీ పట్టించుకోలేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వీధిలైట్లు వెలగడం లేదని పంచాయతీ కార్యదర్శి మండల ఇన్చార్జి ఎంపీడీవో తెలిపినప్పటికీ సమస్య పరిష్కారం లేదని అంటున్నారు. అధికారులు ఇప్పటికైనా గ్రామ సమస్యలపై దృష్టి సారించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తూ ఉన్నారు.

# స్మార్ట్ మీటర్లు బిగిస్తే మరో బషీర్ బాగ్ ఉద్యమం.




**ప్రజలపై రూ.1500 కోట్ల భారాన్ని మోపిన జగన్.**

**వైసీపీ విధానాలనే అవలంబిస్తున్న కూటమి సర్కారు.**

**మీటర్లు బిగించడానికి వస్తే వాటిని పగలగొట్టండి.**

**ఆర్ ఎస్ పి కార్యదర్శి సుబ్బరాయుడు.**

**పల్లె వెలుగు నంద్యాల రూరల్.** విద్యుత్ స్మార్ట్మీటర్లు బిగించడాన్ని తక్షణమే ఆపకపోతే మరో ఉద్యమానికి ప్రజలు సన్నద్ధం కావాలని ఆర్ ఎస్పి రాష్ట్ర కార్యదర్శి కార్యదర్శి కె.సుబ్బరాయుడు పిలుపునిచ్చారు. నంద్యాల పట్టణంలో రెండవరోజు రాష్ట్ర రాజకీయ శిక్షణా తరగతులను ఉద్దేశించి రాష్ట్ర కార్యదర్శి మాట్లాడుతూ విద్యుత్ స్మార్ట్ మీటర్లు బిగింపును వ్యతిరేకిస్తూ , స్మార్ట్మీ టర్లు బిగింపు, ట్రూ అప్ చార్జీలు, ఇంధనపు సర్దుబాటు తదితర చార్జీలను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాకాదని విద్యుత సిబ్బంది స్మార్ట్ మీటర్లు బిగిం చడానికి వస్తే వాటిని వినియోగదారులు వాటిని పగలగొ ట్టాలన్నారు. జగన్ ప్రభుత్వంలో ఆదానీ నుంచి ముడుపులు తీసుకుని 25 సంవత్సరాల ఒప్పందంతో ప్రజలపై రూ.1500 కోట్ల భారాన్ని మోపారని ఆరోపించారు. నాడు ప్రతిపక్షంలో ఉన్న చంద్రబాబు స్మార్ట్ మీటర్లు బిగించడా నికి వస్తే పగులగొట్టాలని చెప్పి, అధికారంలోకి వచ్చిన తర్వాత బిగించాలంటూ ద్వంద్వ వైఖరి అవలంబించడాన్ని తప్పుబట్టారు. స్మార్ట్ మీటర్లు బిగించడాన్ని రద్దు చేస్తామంటూ ఎన్నికల సమయంలో వాగ్దానం చేసిన టీడీపీ, జనసేన నాయకత్వం ఇప్పుడు ఒప్పందాన్ని రద్దు చేయకుండా అదానీ సంస్థను అనుమతించడం ప్రజలను మోస గించడమేనన్నారు. మరోవైపు విద్యుత్ వినియోగదారు లపై భారాలు మోపుతున్నారని దుయ్యబట్టారు. స్మార్ట్మీ టర్లు బిగింపు, ట్రూ అప్ చార్జీలకు వ్యతిరేకంగా భవిష్యత్ ఉద్యమ ప్రణాళిక చేసుకొని పోరాటానికి సిద్ధంకావాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఆర్ ఎస్ పి నాయకులు సుబ్బరాయుడు, కళ్యాణ్, తిమ్మాక్క, శ్రీనివాసులు, అయ్యన్న, లక్ష్మీదేవి సునీత తదితరులు పాల్గొన్నారు.



# రేపు నగరపాలకలో 'ప్రజా ఫిర్యాదుల' స్వీకరణ




**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కమిషనర్ పి.విశ్వనాథ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10:30 గంటల నుండి కార్యక్రమం ప్రారంభం అవుతుందని, అన్ని విభాగాల అధికారులు అందుబాటులో ఉంటారన్నారు. నగర పరిధిలోని ప్రజలకు తమ కాలనీల్లో ఏవైనా స్థానిక సమస్యలుంటే, లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. సమస్యకు నిర్దేశిత గడువులోపు పరిష్కారం లభిస్తుందని, సమస్య పరిష్కార స్థితిని ఎప్పటికప్పుడు %ఞ్జూం://వీవవనిశీఖఎ.ఖజూ.స్త్రశీజ.ఱఅ% నందు చూడవచ్చని పేర్కొన్నారు. నగర ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ కోరారు.

## రేపటి నుంచి పార్లమెంటు వర్షాకాల సమావేశాలు

పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు జూలై 21 (సోమవారం) నుంచి ఆగస్టు 21 వరకు జరగనున్నాయి. ఈ సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం ఎనిమిది కొత్త బిల్లులను ప్రవేశపెట్టనుంది. మొత్తం 21 సెషన్లు జరగనుండగా, ఆగస్టు 12 నుంచి 18 వరకు రక్షాబంధన్ మరియు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విరామం ఉంటుంది. ఈ వర్షాకాల సమావేశాల్లో... ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న బిల్లుల్లో జాతీయ క్రీడా పాలన బిల్లు, భూ-సంపద స్థలాలు, భూపరిరక్షణ మరియు నిర్వహణ బిల్లు, గనులు మరియు ఖనిజాల (అభివృద్ధి మరియు నియంత్రణ) సవరణ బిల్లు, జాతీయ యాంటీ-డోపింగ్ (సవరణ) బిల్లు

# సుపరిపాలన లో తొలిఅడుగు 19 వ రోజు.





### ఇది ప్రజా ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమే ప్రభుత్వ లక్ష్యం . టీడీపీ రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్.

**పల్లె వెలుగు నంద్యాల.** నంద్యాల పట్టణములోని స్థానిక 19 వార్డ్ నందు 19 వార్డు టిడిపి ఇన్చార్జ్ షేక్ మొహమ్మద్ రఫీ (మున్నా) ఆధ్వర్యంలో సుపరిపాలన లో తొలిఅడుగు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీడీపీ రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ పాల్గొన్నారు. అనంతరం తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి 19 వ వార్డు పోన్నాపురం కాలనీలో ఇంటింటికి వెళ్లి స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని, కూటమి ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు మరియు సాధించిన ప్రగతి అమలు గూర్చి వివరించడం జరిగింది. ఈ సందర్భంగా టీడీపీ రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయకత్వంలోని కూటమిప్రభుత్వం ప్రతి పేదవారి ఇంటికి ప్రభుత్వ పథకాలు అందించాలనే సంకల్పంతో పనిచేస్తుందన్నారు. ఏడాది కూటమి పాలనలో అన్ని వర్గాలవారు ఎంతో ఆనందంగా ఉన్నారని ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, విద్యార్థులు, యువతకు నేరుగా సంక్షేమ ఫలాలు అందుతుండటంతో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి ప్రజలనుండి అనూహ్య స్పందన లభిస్తుందన్నారు. అనంతరం 19వ వార్డు మొత్తం పర్యటించి ప్రజల నుంచి సమస్యలు అడిగి తెలుసుకుని వెంటనే మై టిడిపి ఆప్ నందు నమోదు చేయడం జరిగింది. అలాగే అధికారులకు సమస్యలు పరిష్కరించాలని కోరడం జరిగింది . అలాగే అంబేద్కర్ భవనం , అంగన్వాడి సెంటర్ మరమ్మత్తులపై మంత్రి ఫరూక్ దృష్టికి తీసుకొని వెళ్తామని ఆ సమస్యను కూడా త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.

ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ జనార్దన్ గౌడ్ , మాజీ ఉపసర్పంచ్ వడ్డే జనార్ధన్ ,విద్యా కమిటీ చైర్మన్ షేక్ మహబూబ్ బాషా, బీసీ సెల్ సుబ్రహ్మణ్యం, వార్డు సెక్రటరీలు పుట్ట నాగరాజు , కాజా శంకర్, కెసిపి పుల్లయ్య, బూత్ కన్వీనర్లు అడ్వకేట్ హరి, దివాకర్, జగదీష్ ప్రసాద్ గౌడ్, షేక్ ముర్తుజా, సురేష్ చౌదరి, సుబ్బు , మ బాషా, మరియు 15 వ వార్డు టిడిపి సీనియర్ నాయకులు గోసుల నాగేశ్వరరావు, 38వ వార్డు ఇంచార్జ్ బుగ్గ రాముడు, 8 వార్డు ఇంచార్జ్ ఉప్పరి సురేష్ , గోవింద నాయుడు, దీపక్ రెడ్డి, అయ్యలూరు గ్రామం త్రిలింగ, కాంట్రాక్టర్ మండ్ల గుర్రప్ప , నాగేశ్వరరావు తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## కౌతాళం వద్ద ఎల్ఎల్సి కాల్వలో అదుపుతప్పికారు బోల్తా.

### నలుగురు సురక్షితం.....ఇద్దరు గల్లంతు.




**ఆదోని పల్లె వెలుగు జూలై 20** ఆదోని –కౌతాళం రహదారిలో లక్ష్మమ్మ నగర్ సమీపంలో ప్రవహిస్తున్న తుంగభద్ర దిగువ కాలువలో కర్ణాటక రాష్ట్రానికి చెందిన హుబ్బల్లి కాపురస్తుల కారు అదుపుతప్పి బోల్తా పడింది. ఇందులో ప్రయాణిస్తున్న వారిలో నలుగురిని అక్కడే ఉన్నవారు వెంటనే స్పందించి కాపాడగలిగారు. అయితే మరో ఇద్దరు ఆచూకీ దొరకాల్సి ఉంది. వారు నీటి ప్రవాహంలో కొట్టుకొని పోయి ఉంటారని అక్కడ ఉన్న వారు పేర్కొంటున్నారు. కౌతాళం పోలీసులు, కౌతాళం సింగల్ విండో అధ్యక్షులు వెంకటపతి రాజు సహాయక చర్యలు చేపడుతున్నారు. గల్లంతయిన వారికోసం వలలు వేసి వెతుకుతున్నారు. కాల్వలో నీటి ప్రవాహం ఉధృతంగా ఉండడంతో ఆచూకీ దొరకడం లేదని సమాచారం.



## స్మార్ట్ మీటర్ల ఏర్పాటుపై అపోహలొద్దు

**విశాఖపట్నంచీఫ్ బ్యూరో, జూలై 20 :పల్లె వెలుగు** విద్యుత్ స్మార్ట్ మీటర్ల బిగింపుపై ఎటువంటి అపోహలు అవసరం లేదని, వీటి వల్ల వినియోగదారులపై ఎలాంటి అదనపు ఛార్జీల భారం ఉండదని ఏపీఈపీడీసీఎల్ సీఎండి పృథ్వీతేజ్ ఇమ్మడి స్పష్టం చేశారు. ఈ మేరకు స్మార్ట్ మీటర్ల బిగింపు ప్రక్రియకు సంబంధించిన పూర్తి వివరాలను వెల్లడిస్తూ ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. విద్యుత్ వినియోగదారుల సేవలలో పారదర్శకతను మరింత పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం ఆర్ డి ఎస్ ఎస్ పథకంలో భాగంగా అన్ని రాష్ట్రాలలో స్మార్ట్ మీటర్ల ఏర్పాటును ప్రారంభించిందని అందుకు అనుగుణంగా ప్రస్తుత మీటర్ల స్థానంలో స్మార్ట్ మీటర్లతో మార్చాలనే ప్రతిపాదనకు 2021 ఫిబ్రవరి లో ఏపీఈఆర్సీ ఆమోదం తెలిపిందని పేర్కొన్నారు. ఏపీఈఆర్సీ రెగ్యులేషన్ 2021 ప్రకారం ప్రభుత్వ, వాణిజ్య కేటగిరీల వినియోగదారులకు వీటిని బిగిస్తున్నామని చెప్పారు. వీటితోపాటు ఎక్కువ విద్యుత్ వినియోగం కలిగిన (హై వేల్యూ) గృహ వినియోగదారులకు కూడా అమర్చుతున్నామని తెలిపారు. స్మార్ట్ మీటర్లను అమర్చే ముందు వాటి ప్రత్యేకతలు, ప్రయోజనాలపై విద్యుత్ సిబ్బంది వినియోగదారులకు అవగాహన కల్పిస్తున్నారని పేర్కొన్నారు. **ఎలాంటి అదనపు ఛార్జీల ఉండవు** స్మార్ట్ మీటర్ ఏర్పాటు సమయంలో వినియోగదారులు వాటి ఖరీదుకానీ, ఛార్జీలు కానీ, మామూళ్లు కానీ చెల్లించవలసిన అవసరం లేదని సీఎండి తెలిపారు. అంతేకాకుండా విద్యుత్ బిల్లుతో పాటు నెలవారీగా ఎటువంటి ఇన్స్టాల్ మెంట్లు వసూలు చేయమని స్పష్టం చేశారు. స్మార్ట్ మీటర్ల ఏర్పాటు వల్ల వినియోగదారులపై విపరీత భారాలు పడతాయనే ఆందోళన అవసరం లేదన్నారు. స్మార్ట్ మీటర్లు పాత మీటర్ల కంటే ఎక్కువ విద్యుత్ వినియోగాన్ని నమోదు చేయవని, వీటి కారణంగా బిల్లులు పెరిగే ప్రసక్తే లేదని ఉద్ఘాటించారు.

**మరింత పారదర్శకత పెరుగుతుంది...** పాత మీటర్లతో పోలిస్తే స్మార్ట్ మీటర్ల ద్వారా మరింత పారదర్శకత పెరుగుతుందని సీఎండి పేర్కొన్నారు. వినియోగదారులకు ప్రస్తుత విద్యుత్ వినియోగాన్ని పర్యవేక్షించడానికి, వినియోగాన్ని సరిపోల్చుకోవడానికి స్మార్ట్ మీటర్లు సహకరిస్తాయన్నారు. స్మార్ట్ మీటర్ కన్స్యూమర్ యాప్ ద్వారా 24%ఇ%7 కనెక్ట్ అయి ఉంటాయని, ఫలితంగా వినియోగదారులు తమ వినియోగాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకోవచ్చని చెప్పారు. పైగా అధిక వినియోగాన్ని నియంత్రిం చుకొంటూ విద్యుత్ బిల్లులను తగ్గించుకొనేందుకు సహకరిస్తాయని అన్నారు. పవర్ ట్రిప్ అయిన సమయంలో త్వరితగతిన గుర్తించి తద్వారా విద్యుత్ సరఫరాను వేగంగా పునరుద్ధరించేందుకు వీలు కలుగుతుందన్నారు. విద్యుత్ వినియోగాన్ని మెరుగ్గా ప్లాన్ చేయడంలో వినియోగదారులకు సహాయపడటానికి సంబంధించిన వివిధ రకాల స్మార్ట్ వినియోగ అలెర్టను ఎప్పటికప్పుడు అందిస్తామన్నారు. ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి (ఏపీఈఆర్సీ) వారు నిర్ణయించిన టారీఫ్ ప్రకారమే విద్యుత్ బిల్లులు వసూలు చేస్తామని పేర్కొన్నారు. బిల్లు వివరాలను నేరుగా వినియోగదారుని మొబైల్ కు చేరవేస్తామని చెప్పారు.

## ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులు

### రూ.1.42 కోట్ల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి శంకుస్థాపన



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కల్లూరు అర్బన్ పరిధిలో ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులను చేపడుతున్నామని పాణ్యం నియోజకవర్గ ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి అన్నారు. శనివారం 19, 20, 21వ వార్డుల్లో రూ.1.42 కోట్ల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపనలు చేశారు. ఎన్క్యాప్ నిధులతో 19వ వార్డులో రూ.10 లక్షలతో మారుతి నగర్ పార్కు అభివృద్ధికి, 20వ వార్డులో రూ.35 లక్షలతో దామోదరం సంజీవయ్య కూడలి నుండి కేంద్రీయ విశ్వవిద్యాలయం వరకు ఇరువైపులా బండ్పై రహదారి నిర్మాణం, 21వ వార్డులో రూ.15 లక్షలతో కిసాన్ నగర్ పార్కులో పచ్చదనం పెంపు పనులకు, సాధారణ నిధులతో 21వ వార్డులో రూ.49.90 లక్షలతో నంద్యాల రోడ్డు నుండి దిన్నేదేవరపాడు రోడ్డు వరకు బిటి రోడ్డు నిర్మాణానికి, 20, 21వ వార్డుల్లో శ్రీలక్ష్మి నగర్ నందు రూ.32 లక్షలతో సిసి డ్రైన్ నిర్మాణానికి ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి శంకుస్థాపనలు చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ రెడ్డి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, డిఈఈలు నరేష్, గిరిరాజ్, ఏఈ జనార్ధన్, ఖాసిం వలి, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యానవనాల అభివృద్ధికి ప్రతిపాదనలు రూపొందించండి

### నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ ఆదేశం




**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** నగర పరిధిలో ఉన్న ఉద్యానవనాల అభివృద్ధికి ప్రతిపాదనలను రూపొందించాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ అధికారులను ఆదేశించారు. శనివారం ఎల్ఐసి ఎంప్లాయిస్ కాలనీ, మున్సిపల్ ఎంప్లాయిస్ కాలనీ, వీనస్ కాలనీ, ప్రేమ్ నగర్ ప్రాంతాల పార్కులను కమిషనర్ అధికారులతో కలిసి పరిశీలించారు. ప్రాధాన్యత క్రమంలో పార్కుల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని, ప్రతి పార్కులో కనీస సౌకర్యాలు ఉండేలా చూడాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. ప్రతి పార్కులో పచ్చదనం పెంపొందించాలని సూచించారు. కార్యక్రమంలో హార్టికల్చర్ ఏడి విజయలక్ష్మి, డిఈఈ గంగాధర్, ట్రైనీ ఏఈ మనోజ్, తదితరులు పాల్గొన్నారు.

## పచ్చి రొట్టె పైర్ల ద్వారా ఎరువు ఆదా

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూలై 20:** జీవన ఎరువులు పచ్చిరొట్ట పైల ద్వారా 35% ఎరువులను ఆదా చేయవచ్చునని బండి ఆత్మకూరు మండలం వ్యవసాయ అధికారి పవన్ కుమార్ తెలిపారు. జీవన ఎరువుల ద్వారా మట్టికి జీవం నేలసారం పెంపు, నేల నిర్మాణం పటిష్టం, ఆరోగ్యకరమైన నేల, నీళ్లలో పోషకాల వృధా తగ్గింపు, సాగు ఖర్చులు తగ్గిస్తాయని ఏఓ తెలిపారు. జీవన ఎరువులైన రైజోబియం, అజటో బాక్టర్, అజోస్పైరిలం, బ్లూ గ్రీన్ ఆల్గే అజోల్ల, మైకోరైజా, వాతావరణ నత్రజనిని మట్టిలో నిలిపి మొక్కకు ఉపయోగపడుతుందని అన్నారు. ఫాస్పరస్ కరిగించు ఎరువులు మరియు పొటాష్ కలిగించే ఎరువులు నేలలోని పోషకాలను కరిగించి పంటకు అందిస్తాయని అన్నారు. జీవన ఎరువుల కాలపరిమితి 6-12 నెలలు, గడువు మించని ఎరువులు వాడాలని అన్నారు. రసాయనిక ఎరువులు కీటక నాశకాలతో కలిపి వేయకూడదు. నేలలో తగినంత తేమ వున్నప్పుడు వాడటం మంచిదని ఆయన తెలిపారు. మరింత సమాచారం కొరకు సంబంధిత రైతు సేవా కేంద్రం సిబ్బందిని సంప్రదించాలని ఏవో రైతులకు సూచించారు.

## రెడ్లపై కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు



**నంద్యాల . జూలై 20 . (పల్లె వెలుగు ):**కూటమి ప్రభుత్వంలో రెడ్డి సామాజిక వర్గాన్ని లక్ష్యంగా చేసుకుని, పరుష పద జాలంతో దూషిస్తూ, కక్ష సాధింపు చర్యలకు పాల్ప డుతున్నారని రెడ్డి కమ్యూనిటీ సొసైటీ నంద్యాల అసెంబ్లీ అధ్యక్షుడు ఇడమకంటి జయ భారత్ రెడ్డి అన్నారు. శనివారం స్థానిక రెడ్డి కమ్యూనిటీ సొసైటీ కార్యాలయం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో జయభారత్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏడాదిపాలనలో ఎలాంటి సం క్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేయకపోగా రాష్ట్రం లో ఉన్నటువంటి రెడ్డి సామాజిక వర్గాన్ని లక్ష్యంగా చేసుకుని వారి మనోభావాలు దెబ్బతినేలా నాయ కులు దూషణలు చేస్తున్నారన్నారు. నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్.. విచక్షణ కోల్పోయి, మహిళ అని చూడకుండా సభ్యసమాజం సిగ్గుతో తలదించు కునేలా మాజీ మంత్రి రోజుపై అసభ్యకర వ్యాఖ్యలు చేయడం తగదన్నారు.

## పి ఎమ్ ఆర్ కళాశాలలో భారత్ వికాస్ పరిషత్ సర్వసభ్య సమావేశం.



**పల్లె వెలుగు నంద్యాల.** నంద్యాల పట్టణంలోని స్థానిక పీఎంఆర్ కళాశాల నందు భారత్ వికాస్ పరిషత్ సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి భారత వికాస రత్నం బాలచంద్రుడు పి ఎం ఆర్ కళాశాల కరస్పాండెంట్అధ్యక్షతన పి ఎం ఆర్ కళాశాలలో భారత్ వికాస్ పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగినది. ఈ కార్యక్రమంలో భారత వికాస పరిషత్ నంద్యాల బ్రాంచ్ అధ్యక్షునిగా ఖండే ఆనంద్ గురూజీ ని , వంకదార గోపాలకృష్ణ ని ఉపాధ్యక్షులుగా ఎంపిక చేయడం జరిగింది. ఈ సందర్భంగా భారత వికాస రత్నం బాలచంద్రుడు మాట్లాడుతూ ఖండే ఆనంద్ గురూజీ గత 20 సంవత్సరముల నుండి ఉచితంగా యోగానే కాకుండా సభ్యుల సహకారం తో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టిన అనుభవం కలదు, భారత్ వికాస్ పరిషత్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తూ సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు.అలాగే నూతన సభ్యత్వ నమోదుకు ఒక్కొక్కరు 1000/- ప్రకారం చెల్లించి 30 మంది వెంటనే సభ్యత్వం తీసుకోవడం హర్షించదగ్గ విషయం అన్నారు. రెండు మూడు రోజుల్లో పూర్తి స్థాయిలో కమిటీ ఏర్పాటు చేసి త్వరలో ప్రమాణ స్వీకారం కార్యక్రమం ఉంటుందని బాలచంద్రుడు తెలిపారు.మాజీ అధ్యక్షులు రామచంద్రా రెడ్డి భారత్ వికాస్ రత్న బాలచంద్రుడు కలసి సభ్యత్వ నమోదు పుస్తకాలను భారత్ వికాస్ పరిషత్ “పరిచయం “ కరపత్రాలను ఖండే ఆనంద్ గురూజీ కి అందజేసి 500 మంది పైన సభ్యత్వాలను నమోదు చేసి సంస్థ అభివృద్ధి కి పాటుపడాలని కోరుకుంటూ అభినందిచారు . పలువురు భారత వికాస్ పరిషత్ సభ్యులు అధ్యక్ష ,ఉపాధ్యక్షుల వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఖండే ఆనంద గురూజీ అధ్యక్షతన భారత వికాస్ పరిషత్ తిరిగి పూర్వ వైభవాన్ని సంతరించుకుంటుందని మాజీ రాష్ట్ర ఉప కార్యదర్శి శ్రీ ఎం.వి.వి మోహన్ రావు ఖండే ఆనంద గురూజీ ని అభినందించారు. ఆనంద గురూజీ భారత వికాస పరిషత్ రత్న బాలచంద్రుడు దార్శనికతను అభినందించారు. ఈ కార్యక్రమంలో రామ్మోహన్, బాలకృష్ణ , భారత్ వికాస్ పరిషత్ మాజీ అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి ,సంఘమిత్ర అధ్యక్షులు శ్రీనివాసులు శక్రుమ్ హరిబాబు, సుబ్బారావు, రామాంజనేయులు, విశ్రాంత తహశీల్దార్ జనార్దన్, లాయర్ వెంకటేశ్వర్లు ,పాలూరు రాజా , డాక్టర్ నేట్ల మహేశ్వర రెడ్డి,అపర్ణ, ధనుంజయ బుద్ధుడు ,తిమ్మయ్య,రామచంద్రయ్య ,శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



## హైదరాబాదులో కొప్పుల ప్రసాద్ కు సన్మానం..

### కవి సమ్మేళనంలో కొప్పుల ప్రసాద్ కు సన్మానం..



**నంద్యాల . జూలై 20 . (పల్లె వెలుగు ):**ఆదివారం నాడు మహర్షి వాల్మీకి సాంస్కృతిక సేవా సంస్థ వారు సిటీ కల్చర్ సెంటర్, ఆర్టీసీ క్రాస్ రోడ్ హైదరాబాదులో నందు నిర్వహించిన కవి సమ్మేళనంలో నంద్యాలకు చెందిన రచయిత కొప్పుల ప్రసాద్ వాల్మీకి సేవా సంస్థ ఆహ్వాన మేరకు కవి సమ్మేళనంలో పాల్గొనడం జరిగింది. కవి సమ్మేళనం అనంతరం కొప్పుల ప్రసాదు ను ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు డా!! వి.డి రాజగోపాల్ ముఖ్యఅతిథిగా పద్మశ్రీ కొలకలూరి ఇనాక్, ఆత్మీయ అతిథి రిటైర్డ్ ఫారెస్ట్ ఆఫీసర్ ఏ. ఎల్ కృష్ణారెడ్డి, సినీ గేయ రచయిత సాధనాల వెంకటస్వామి నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రచయిత కొప్పుల ప్రసాద్ ను న్యూక్లియస్ కళాశాలల యాజమాన్యం మురళీధర్ రెడ్డి, వాసుదేవ రెడ్డి , తెలుగు పండిట్ అన్నెం శ్రీనివాస రెడ్డి కవి నరేంద్ర, కళారాధన కార్యదర్శి డాక్టర్ రవి కృష్ణ, అంతర్జాతీయ శాస్త్రవేత్త రవీంద్రనాథ్ ప్రముఖ లాయర్ రామచంద్రరావు కవులు కళాకారులు అభినందనలు తెలిపారు.

# ప్రతిగడపకు సంక్షేమ పథకాలు





## 41వ వార్డు హనుమాన్ నగర్ లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం.

**ఆదోని పల్లె వెలుగు జూలై 20** ఆదోని పట్టణంలో 41వ వార్డు హనుమన్ నగర్ లో "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమంలో భాగంగా ఈరోజు మాజీ శాసనసభ్యులు, ఆదోని టిడిపి ఇన్చార్జి మీనాక్షి నాయుడు,ఏపీ సీడ్ కార్పొరేషన్ చైర్మన్ మరియు నియోజవర్గ పరిశీలకుడు ధర్మవరం సుబ్బారెడ్డి పాల్గొన్నారు, స్థానిక ప్రజలను కలిసి కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన సంవత్సర కాలంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను ప్రజలకు వివరించడం జరిగింది. మరియు ఆదోని టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు, ఏపీ కురువ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప పాల్గొన్నారు,ఈ సందర్భంగా ఉమాపతి నాయుడు మాట్లాడుతు కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రానున్న రోజుల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నారని తెలిపారు.దేశంలో ఏ రాష్ట్రంలో కూడా లేనివిధంగా పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తూ ఉన్నామని, ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం అందించామని తెలిపారు. తల్లికి వందనం పేరుతో ఇంటిలో ఎంతమంది చదువుకునే పిల్లలు ఉన్నా అంతమందికి కూడా ఒక్కొక్కరికి 13 వేల తల్లుల ఖాతాలకు జమ చేశారు. 2000 రూపాయలు స్కూళ్ల యందు మెరుగైన సదుపాయాలు కల్పించేందుకు వినియోగిస్తున్నారని చెప్పారు.రైతుల్ని ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వ సహకారంతో అన్నదాత సుఖీభవ పథకం కింద ఆర్థిక సహాయం అందించడం జరుగుతుంది. త్వరలోనే మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని కూడా అమలు జరగనున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు



రంగస్వామి నాయుడు, శ్రీకాంత్ రెడ్డి, గుడిసె కృష్ణమ్మ ఉమ్మిసలి, రామస్వామి, శంకర్, రంగన్న, తిమ్మప్ప, లక్ష్మీనారాయణ, అంజి, అంజనప్ప, రంగన్న,నరసింహులు,మాదేవప్ప, బ్రహ్మ, యువరాజ్, హుసేని, నాగరాజ్, వెంకన్న, లోకనాథ్ రెడ్డి, హరి, ప్రభు స్వామి, నాగార్జున, వీరేష్, మహానంది, శివ, మా భాష, రసూల్, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి వెంకటేష్ చౌదరి పాల్గొనడం జరిగింది.

# అభివృద్ధిని చూసి ఓర్వలేక విమర్శలా





## అభివృద్ధికి మారుపేరే చంద్రబాబు నాయుడు అభివృద్ధిని చూసి ఓర్వలేక విమర్శలు చేస్తున్న వైసీపీ నాయకులు.

## పెద్ద హరివాణం వైసిపి నాయకులు పై టిడిపి నాయకులు ఫైర్.

**ఆదోని పల్లె వెలుగు జూలై 20** ఆదోని మండల పరిధిలోని పెద్ద హరివాణం గ్రామంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకే ప్రతిపక్ష పార్టీ నాయకులు విమర్శలు చేస్తున్నారని, అభివృద్ధికి మారుపేరే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని, విమర్శలు చేసే ముందు స్థాయిని బట్టి విమర్శలు చేయాలని పెద్ద హరివాణం టిడిపి నాయకులు కొండయ్య, గర్జప్ప, మరియప్ప, హుస్సేనే, నర్సిరెడ్డి, మాన్వి అశోక్ లు అన్నారు. ఆదివారం పెద్ద హరివనం గ్రామంలో తెలుగుదేశం పార్టీ కూటమి నాయకులు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు 5 సంవత్సరాలలో చేయని అభివృద్ధి, ఒక సంవత్సర వ్యవధి కాలంలోనే చేయడం జరిగిందని గుర్తు చేశారు. దానిని చూసి ఓర్వలేక ప్రతిపక్ష పార్టీ నాయకులు బురదల్లే ప్రయత్నం చేస్తున్నారని గుర్తు చేశారు.ఆదోని సిరుగుప్ప జాతీయ రహదారిపై ప్రతిపక్ష పార్టీకి చెందిన కొంతమంది నాయకులు రోడ్డుకు బంకులు వేసి రోడ్డుపై నీరు బయటకు పోకుండా ఎర్ర మట్టిని అడ్డంగా వేయడంతోనే రోడ్డుపై నీరు నిలిచి ఉందని గుర్తు చేశారు. ఎర్ర మట్టి తొలగిస్తే వర్షపు నీరు రోడ్లకు ఇరువైపులకు వెళ్ళుతాయని తెలియజేశారు. ప్రతిపక్షం పార్టీకి చెందిన నాయకులు తప్పులు చేస్తూ అధికార పార్టీపై బురద జల్లడం ఎంతవరకు సమంజసం అని,5 సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు ఇలాంటివి గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు. గ్రామపంచాయతీలో 5 సంవత్సరాలలో చేయని అభివృద్ధి పనులు ఒక సంవత్సరంలోపు కోటి రూపాయలు మంజూరు కావడం జరిగిందని గుర్తు చేశారు. గ్రామానికి చెందిన ప్రతిపక్ష పార్టీ నాయకులు స్థాయికి మించి మాట్లాడడం మంచిది కాదన్నారు, ముఖ్యమంత్రిని విమర్శించే స్థాయి మీకు లేదన్నారు.టిడిపి, జనసేన, బిజెపి కూటమి సహకారంతో గ్రామంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేసి చూపిస్తామని తెలియజేశారు. గ్రామంలో జరుగుతున్న అభివృద్ధికి సహకరించాలి తప్ప ఇలా బురద చల్లే ప్రయత్నం చేయడం మంచిది కాదన్నారు. గతంలో టిడిపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి పనులే గ్రామంలో దర్శనమిస్తున్నాయన్నారు.

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు గ్రామంలో ఎక్కడ అభివృద్ధి చేశారో, నిరూపించగలరా అంటూ సవాల్ విసిరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహకారంతోనే గ్రామాలు అన్ని విధాలుగా అభివృద్ధి చెందడం జరుగుతుందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ఉచిత గ్యాస్ సిలిండర్, తల్లికి వందనం పెన్షన్లు పెంపు వంటి కార్యక్రమాలు అమలు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈనెల ఆఖరిలోపు అన్నదాత సుఖీభవ, ఆగస్టు 15వ తేదీ మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం వంటి పథకాలను అమలు చేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. పెద్ద హరివనం టిడిపి కార్యకర్తలు రంగస్వామి,మరియప్ప,గాది లింగ,హుసేని,శ్యామ్ సునీల్,నర్సారెడ్డి,బీరప్ప,వీరేష్,కాలింగ,బీరప్ప, సేకప్ప,గురిలింగ,మాన్వి అశోక్,గాదిలింగ,ఈరన్న, రంగస్వామి, హనుమంతు,బసప్ప, పెద్ద రంగస్వామి, ముత్తు తదితరులు పాల్గొన్నారు.

# మాట తప్పిన నాయకులను నిలదీయండి



## వైయస్ఆర్‌సీపీ కోడుమూరు నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ ఆదిమూలపు సతీష్ గూడూరు టౌన్ మరియు మండలంలో వైయస్ఆర్‌సీపీ విస్తృత స్థాయి సమావేశం

**గూడూరు పల్లె వెలుగు జులై 20** బాబు ష్యూరిటీ%-%మోసం గ్యారంటీ కార్యక్రమంపై దిశానిర్దేశం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, మాట తప్పిన నాయకులు మీ వద్దకు వస్తే నిలదీయాలనివైయస్ఆర్‌సీపీ కోడుమూరు నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ ఆదిమూలపు సతీష్ పిలుపునిచ్చారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా నమ్మించి మోసం చేయడం బాబు నైజమని, ఇచ్చిన మాటకు కట్టుబడి 100 శాతం హామీలు అమలు చేయడం మాజీ సీఎం వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి నైజమని అన్నారు. గూడూరు పట్టణంలోని బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా మండల విస్తృత స్థాయి సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదిమూలపు సతీష్ మాట్లాడుతూ.మాజీ కుడా చైర్మన్ కోడుమూరు నియోజవర్గ సమయం సమన్వయకర్త కోట్ల హర్షవర్ధన్ రెడ్డి నాయకత్వంలో ప్రజలకు సేవ చేయడానికి రాజకీయంలోకి వచ్చానని ఆయన అన్నారు. మాజీ సీఎం వైయస్ జగన్ అర్హులందరికీ అన్నీ పథకాలు అందిస్తే...ఈవీఎంల ద్వారా సీఎం అయి చంద్రబాబు వైఎస్సార్‌సీపీ వాళ్లకు మేలు చేస్తే పాముకు పాలు పోసినట్లే అని చెబుతున్నారంటే ఆయన ఎంత దుర్మార్గపు ముఖ్యమంత్రో ప్రజలు ఆలోచించాలన్నారు. వైయస్ఆర్ , వైయస్ జగన్‌లను చూస్తే ఆరోగ్య శ్రీ, డ్యాంలు, అమ్మఒడి, నాడు%-%నేడు, కార్పొరేట్ విద్య, సంక్షేమ పథకాలు, అభివృద్ధి చిహ్నాలు గుర్తుకు వస్తాయని, చంద్రబాబును చూస్తే వెన్నుపోటు, నయవంచన, ప్రజలకు హామీలిచ్చి మోసం చేసిన మోసగాడుగా గుర్తుకు వస్తారన్నారు. రాష్ట్రంలో స్కీంలు ఒక్కటీ అమలు కావడం లేదుకానీ స్కాంలు మాత్రం భారీగా జరుగుతున్నాయన్నారు. నియోజకవర్గంలో మద్యం, ఇసుక, గ్రావెల్, రేషన్ మాఫియాలు రాజ్యమేలుతున్నాయని మండిపడ్డారు.క్యూఆర్ కోడ్‌ను ప్రతి ఇంటికి చేర్చి చంద్రబాబు ఇచ్చిన హామీలు%-% చేసిన మోసాలు ప్రజల్లోకి తీసుకెళ్లి ఎండగట్టాలని పిలుపునిచ్చారు. అనంతరం కోడుమూరు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇంచార్జి డాక్టర్ ఆదిమూలపు సతీష్ మండల కన్వీనర్ రామాంజనేయులు, టౌన్ కన్వీనర్ ఆబేలు నాయకులు గజమాలతో ఆయనను సత్కరించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జె వెంకటేశ్వర్లు, కర్నూలు జిల్లా వైఎస్ఆర్సిపి పార్టీ ఉప అధ్యక్షులు ఎల్ వెంకటేశ్వర్లు, కౌన్సిలర్, కోడుమూరు నియోజవర్గం బీసీ సెల్ అధ్యక్షులు కుమార్ , కౌన్సిలర్లు దస్తగిరి, విజయుడు,గూడూరు మండల కన్వీనర్ రామాంజ నేయులు, టౌన్ కన్వీనర్ ఆబేలు , అనుబంధాల విభాగల జిల్లా కార్యదర్శి నరసింహ రెడ్డి , కోడుమూరు మహిళా విభాగం అధ్యక్షురాలు జ్యోతి, వెంకటేశ్వర్ రెడ్డి, విక్రమ్ రెడ్డి, మునగల సర్పంచ్ గోపాలు, టౌన్ ఉపాధ్యక్షులు గంగాధర్,ఎంపీటీసీ ఏసేపు, మహేశ్వర్ రెడ్డి, మాధవస్వామి, రామచంద్రుడు,భాస్కర్ రెడ్డి, రఘురాంరెడ్డి, దౌలత్, సురేష్, నాగరాజు, అంజి, ప్రతాప్, రమేష్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# విద్యుత్ లైన్మ్యాన్ పై దాడి.. ఇద్దరిపై కేసు నమోదు.



**మహానంది, పల్లె వెలుగు** మహానంది మండలం గోపవరం గ్రామంలో విద్యుత్ లైన్మెన్ పై దాడి చేయడంతో ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు మహానంది ఎస్ఐ ఎన్. రామ్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఆయన తెలిపిన వివరాల మేరకు.. గోపవరం గ్రామంలో శనివారం రాత్రి విద్యుత్ శాఖ లైన్మెన్ వేణుగోపాల్ కొత్తపేట వీధిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడడంతో ట్రాన్స్ఫార్మర్ వద్ద మరమ్మతులు చేస్తున్నారన్నారు. ఆ సమయంలో అదే గ్రామానికి చెందిన బాల నడిపి మద్దిలేటి అతని కుమారుడు మధు కృష్ణ ఇద్దరు కలసి లైన్మెన్ వేణుగోపాల్ అడ్డుకొని కరెంటు తీస్తావా అని దుర్భాషలాడి దాడి చేశారని ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు. లైన్మెన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు.

# నేడు ప్రజా సమస్య పరిష్కార వేదిక



**సి బెళగల్ పల్లెవెలుగు జూలై 20** సి.బెళగల్ మండలంలోని స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో ప్రజా సమస్య పరిష్కార వేదిక నిర్వహించబడునని తాసిల్దార్ వెంకటలక్ష్మి తెలిపారు ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు పి జి ఆర్ ఎస్ కు అధికారులు తప్పక హాజరు కావాలని తెలిపారు

# హ్యూమన్ రిలీఫ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకుల పంపిణీ



**పొద్దుటూరు జూలై 20 పల్లె వెలుగు** హ్యూమన్ రిలీఫ్ ఫౌండేషన్ అధ్యక్షుడు అమీన్ బాషా ఆదివారం స్థానిక సుందరాచార్యుల వీధిలో పేదవారికి నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్లా తనకు ఇచ్చిన దాంట్లో పేదలకు పంచడం విధిగా భావించి ఈరోజు నిత్యావసర సరుకుల పంపిణీ చేపట్టినట్టు తెలిపారు. భవిష్యత్తులో ఇంకా మరెన్నో సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. మనిషి పుట్టినప్పటి నుంచి చచ్చేవరకు డబ్బు అవసరం అని అయితే దాని కోసం చెడు మార్గంలో నడవడం మంచిది కాదని హితవు పలికారు. సన్మార్గంలో సంపాదించిన డబ్బు పదిమందికి పంచడంలో ఎంతో ఆనందం కలుగుతుంది అన్నారు. 30 మంది కులమతాలకతీతంగా నిరుపేదలకు నెలసరి సరిపడా సరకులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు యాకూబ్, షఫీ, సోహేల్, షేక్షావలి, ఇనాయతుల్లా తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సుపరిపాలన



**రాజుపాలెం జూలై 20 పల్లె వెలుగు** రాజుపాలెం మండలం గ్రామం తెలుగుదేశం పార్టీ ప్రతిష్టత్మకంగా చేపట్టిన సు పరిపాలనలో తొలి అడుగులో కార్యక్రమం లో భాగంగా నియోజక వర్గ ఎమ్మెల్యే నంద్యాల వరద రాజుల రెడ్డి గారు మరియు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య దర్శి నంద్యాల కొండా రెడ్డి గారు ఆదేశాల మేరకు రాజుపాలెం మండలం రాజుపాలెం గ్రామంలో బూత్ నెంబర్ 15 లో ఇంటింటికి వెళ్లి వారి సమస్యలు తెలుసుకొని మై టిడిపి యాప్ ద్వారా ప్రభుత్వానికి తెలుపడం అయినది ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ బూతురు వెంకట్ కృష్ణా రెడ్డి బూత్ ఇంచార్జ్ లు బూతురు రమేష్ రెడ్డి సానా శ్రీనివాసులు రెడ్డి మరియు సానా రమణ రెడ్డి నంద్యాల రమణ రెడ్డి జంగా గోవింద రెడ్డి సింగం పిల్ల గురివి రెడ్డి తదితరులు పాల్గొన్నారు



# శ్రీ కామేశ్వరి అమ్మవారికి పుట్టింటి పట్టుచీరే సారే సమర్పణ.







**మహానంది, పల్లె వెలుగు** మహానంది పుణ్యక్షేత్రంలో వెలసిన శ్రీ కామేశ్వరీ అమ్మవారికి పుట్టింటి పట్టుచీరే సారే సమర్పించారు. ఆదివారం ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన బాలాజీ సేవా సమితి సభ్యులు పుట్టింటి పట్టుచీరే సారేను ఉత్సావంగా తీసుకోచ్చారు.క్షేత్రంలోని గరుడ నందీశ్వరాలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి భజనలు, కోలాటం, నృత్యాలతో అంగరంగ వైభవంగా తీసుకువచ్చారు. క్షేత్ర ముఖమండపం వద్ద ఆలయ ఈవో ఎన్. శ్రీనివాసరెడ్డి, వేద పండితులు రవిశంకర అవధాని బృందం, అర్చకులు రాజమాణిక్య శర్మలు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమాన్ని పండితులు వేద మంత్రోచ్చారణ మధ్య అమ్మవారికి సమర్పణ చేశారు. అలాగే మహానందీశ్వర స్వామివార్లకు పట్టు వస్త్రాలను సమర్పించారు. బాలాజీ సేవా సమితి వ్యవస్థాపకులు వేమిరెడ్డి ధనుంజయ రెడ్డి, అధ్యక్షులు శ్రీకాంత్, శివ లీల, పరమేశ్వరి తదితరుల ఆధ్వర్యంలో 100 మందికి పైగా సేవకులు పుట్టింటి పట్టు చీరే సారెలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకులు అంబటి శశిధర్ రెడ్డి, ఆలయ సిబ్బంది,

## మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ని ఏక వచనం తో మాట్లాడటం మానుకొని అభివృద్ది చేసి చూపండి అని ఎమ్మెల్యే జయ నాగేశ్వర్ రెడ్డి కి హితువు పలికిన వైయస్ఆర్పి ఇన్చార్జి బుట్టా రేణుక,,,,,




**ఎమ్మిగనూరు పల్లె వెలుగు జూలై 20** ఎమ్మిగనూరు పట్టణంలోని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ బుట్టా రేణుక మాట్లాడుతూ ఎంపీగా,ఎమ్మెల్యేగా,ముఖ్యమంత్రిగా, చేసిన మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి గారిని ఏకవచనంతో మాట్లాడేటప్పుడు మనస్థాయి ఏమో తెలుసుకోవాలని ఎమ్మెల్యే జయ నాగేశ్వర్ రెడ్డి ని ప్రశ్నించారు. ఒక ఉన్నత స్థాయి వ్యక్తిపై ఆరోపణలు మానుకొని అభివృద్ధి చేసి చూపించాలని,ఎమ్మిగనూరు నియోజకవర్గంలో గత వైయస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంలో నీటి స్టోరేజ్ కొరకు గోనెగండ్ల గాజులదిన్నె ప్రాజెక్ట్ ను ఒక మీటర్ ఎత్తు పెంచి, సాగు తాగునీరుకి ఉపయోగపడేలా అభివృద్ధి దిశగా మా ప్రభుత్వం తీసుకొచ్చింది ,గత టిడిపి ప్రభుత్వంలో ఏపీఐఏసి స్కీం జీవో వచ్చిన కూడా మా ప్రభుత్వంలో తాగునీటి కోసం ఇంటింటి కొలాయి స్కీమును పూర్తి అయ్యే దిశగా తీసుకొచ్చాం అలాంటి పనులు మీరు పూర్తిచేయాలి అన్నారు




## ప్రజల దృష్టిని మరల్చేందుకే మిథున్ రెడ్డి అక్రమ అరెస్ట్

**సిద్దవటం పల్లె వెలుగు జూలై 20** ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ప్రజల దృష్టిని మరల్చేందుకే మిథున్ రెడ్డి ని అక్రమంగా అరెస్ట్ చేశారని సిద్దవటం మండల వైసీపీ కన్వినర్ నీలకంఠా రెడ్డి, ఉప మండలాధ్యక్షుడు శ్రీనివాసులు రెడ్డి ఆరోపించారు. మండలంలోని బండి కనుమ వద్ద ఆదివారం నిర్వహించిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాజకీయాల్లో నూతన వరవడిని సృష్టించి ఒక బలమైన మహాశక్తిగా ఎదిగిన జగన్మోహన్ రెడ్డి ని ఢీకొట్టే దమ్ము లేని దద్దమ్మలు తండ్రీ, కొడుకులు కలిసి ఒక దత్తపుత్రుడిని అడ్డుపెట్టుకొని కేంద్రంలో బీజేపీతో పొత్తుకు కాళ్లు పట్టుకొన్నారన్నారు. సూపర్ సిక్స్ ఇంకా అలివిగాని దొంగ హామీలు అంటూ మేనిఫెస్టోలో పెట్టి దొంగ కూటమి కట్టి ప్రభుత్వంలోకి వచ్చాక కడాన హామీలు గురించి అడిగితే చంద్రబాబు అండ్ కో నాలుక మందం అంటున్నారన్నారు. ఎప్పుడో వారు చదుకున్న సమయంలో పెద్దిరెడ్డి రామచంద్ర రెడ్డి కి చంద్రబాబు నాయుడు కు మధ్య జరిగిన చిన్న గలాటలో పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి చంద్రబాబు నాయుడు ని బాగా కొట్టాడని కోపంతో 2014-19 లోనూ ఇలాగే వేధించారన్నారు. ఇప్పుడు కూడా ఎటువంటి ఆధారాలు లేని ఒక మద్యం కేసులో ఎటువంటి సంబంధం లేని ఎంతో మృధుస్వభావి అయిన పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిపై కేసులు పెట్టి వేధిస్తున్న తీరును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. రానున్న రోజుల్లో మీ తీరు మార్చుకోకపోతే ఇంకా మీ అసమర్థతను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లి మిమ్మల్ని దోషులుగా నిలబెడతామన్నారు. ఇవాళ మీ ప్రభుత్వం ఉంది కదా అని ఇలా ఇష్టానుసారంగా అడ్డమైన అక్రమ కేసులు పెడుతూ ముందుకు వెళితే వైసీపీ కార్యకర్తలు దేనికైనా సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. ఇలాగే కొనసాగితే తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇలా ప్రెస్ మీట్ పెట్టడానికి కూడా మీ దగ్గర ఉన్న మంత్రుల దగ్గర నుంచి కింది స్థాయి కార్యకర్త వరకు ఎవరు మీకు దొరకరన్నారు. ఇప్పటికే మీ రెడ్ బుక్ పాలన చూసి మీ కార్యకర్తలు మీ పార్టీ ఎమ్మెల్యే లు కూడా వైఎస్ఆర్సీపీ గురించి మాట్లాడాలంటే మీరు ఈ రోజు చేస్తున్న అరాచకాల గురించి భయపడిపోయే పరిస్థితు లు ఉన్నాయని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ టీయూసీ రాజంపేట నియోజకవర్గం అధ్యక్షులు బత్తల భక్తుడు, అయ్యవారు రెడ్డి వైసీపీ నాయకులు పాల్గొన్నారు.



## సుపరిపాలన కార్యక్రమం ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలు తెలిపారు



**ప్రొద్దుటూరు జూలై 20 పల్లె వెలుగు** నంద్యాల వరదరాజుల రెడ్డి ఎమ్మెల్యే, నంద్యాల కొండారెడ్డి గారి ఆదేశాల మేరకు సుపరిపాలన కార్యక్రమం లో భాగంగా ఇంటి ఇంటి కి వెళ్లి ప్రభుత్వ పథకాలు అమలు చేస్తున్న తీరు ప్రజలకు తెలియ చేసి ప్రజల సమస్యలను ప్రభుత్వానికి మన టీడీపీ యాప్ ద్వారా ప్రభుత్వానికి తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు ధని రెడ్డి శ్రీధర్ రెడ్డి ,యువ నాయకుడు ధని రెడ్డి పృథ్వీ రెడ్డి ,యువ నాయకుడు గంగుల చంద్రకాంత్ రెడ్డి ,భూత్ ఇంచార్జ్ గంగుల రాజేష్ రెడ్డి పాల్గొన్నారు. ఈరోజు పేజీ నెంబర్ 19 నుంచి పేజి నెంబర్ 23 వరకు పూర్తి చేయడం జరిగింది

## సెక్యూరిటీ గార్డ్స్ సమస్యను పరిష్కరించినందుకు మంత్రి ఫరూక్ కి కృతజ్ఞతలు తెలిపిన సెక్యూరిటీ గార్డ్స్.




**పల్లె వెలుగు నంద్యాల.** నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో సెక్యూరిటీ గార్డ్స్ గా పని చేస్తున్న వారి సమస్యను పరిష్కరించినందుకు ఆంధ్రప్రదేశ్ మంత్రి ఎన్ఎండి ఫరూక్ కి వారి కార్యాలయం (రాజ్ టాకీస్) నందు ప్రభుత్వ ఆసుపత్రి సెక్యూరిటీ గార్డ్స్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ ఎవరి మధ్య భేదాభిప్రాయం లేకుండా అందరూ సక్రమంగా పనిచేసుకోవాలని ఏదైనా సమస్య ఉంటే నా దృష్టికి తీసుకొని రావాలని తెలియజేయడం జరిగింది



## శ్రీ కామేశ్వరి దేవి వ్రతకల్పం పుస్తక ఆవిష్కరణ..



**మహానంది, పల్లె వెలుగు** మహానంది పుణ్యక్షేత్రంలో వెలసిన శ్రీ కామేశ్వరి అమ్మవారి వ్రత కల్పం, పూజా విధానం పుస్తక ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఆలయ అధికారులు నిర్వహించారు. ఆదివారం హైదరాబాద్ వాస్తవ్యులు వారణాసి రామ్మోహన్ రావు, విజయలక్ష్మి దంపతులతో పాటు తమ కుమార్తెలు తంగిరాల హరికృష్ణ కామేశ్వరీ కమలమాధవి ప్రెక్కి శ్రీనివాససుధాకర్, మీనాక్షి సుబ్బలక్ష్మి రాధా, అమ్మవారి పేరు మీద రాసిన పుస్తకాన్ని ఆలయ ఈవో ఎన్. శ్రీనివాస రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. మహానందిలోని కామేశ్వరీ దేవి మా ఇంటి ఇలవేల్పు అని,170 సంవత్సరాలుగా అమ్మవారిని కొలుస్తున్నామన్నారు. అమ్మవారి పాదాల వద్ద ఉంచి పుస్తకాన్ని ఆవిష్కరించి భక్తులకు పంచామన్నారు. కామేశ్వరి వ్రత విధానం పుస్తక రూపంలో అరుదుగా మాత్రమే ఉన్నదని, ఎక్కడో ఒకటి రెండు తప్ప ఎక్కడ లేదన్నారు. కామేశ్వరీ అమ్మవారి పూజావిధానం తెలపాలనే సంకల్పంతో ఈ పుస్తకం ముద్రించామని పేర్కొన్నారు. ఆలయ ఈవో ఎన్. శ్రీనివాస రెడ్డి, వేద పండితుల రవిశంకర అవధాని, అర్చక బృందం రచయితలను అభినందించారు. వీరు మహానంది దేవస్థానానికి గత 20 సంవత్సరాలుగా దసరా పండుగలకు కార్తీక మాసంలో జరిగే వేడుకలకు దాతలుగా వ్యవహరిస్తున్నారని ఈవో తెలిపారు.

## పల్నాడు టీడీపీ నేత శేషగిరిరావు మృతిపై సీఎం చంద్రబాబు విచారం

**అమరావతి, చీఫ్ బ్యూరో జూలై 20 పల్లె వెలుగు** మాచర్ల నియోజకవర్గం, పాల్వాయిగేట్ గ్రామానికి చెందిన టీడీపీ నేత నంబూరి శేషగిరిరావు గుండెపోటుతో మృతి చెందడంపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. నాడు ప్రతిపక్షంలో వైసీపీ అరాచకాలపై తిరుగుబాటు చేసి వీరోచితంగా పోరాడిన ఒక యోధుడిని కోల్పోవడం ఎంతో బాధకరం అని అన్నారు. పసుపుజెండా చేతబట్టి రౌడీ, ఫ్యాక్షన్ రాజకీయ నాయకులపై శేషగిరిరావు చేసిన తిరుగుబాటు ప్రతి కార్యకర్త, నాయకుడికి ఎప్పటికీ స్ఫూర్తిగా నిలుస్తుందని అన్నారు. శేషగిరిరావు లేకపోయినా మాచర్ల నియోజకవర్గంలో ఆయన చేసిన పోరాటం పార్టీ ఎప్పటికీ గుర్తు పెట్టుకుంటుందని అన్నారు.

# మెగా హెల్త్ క్యాంప్ రక్తదాన శిబిరం



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు జూలై 20** ఎమ్మిగనూరు మండలం బనవాసి గ్రామంలోని పిఎం జవహర్ నవోదయ విద్యాలయంలో, %జీచీఎ% కర్నూల్ ఆలుమ్ని %డ% వెల్ఫేర్ ట్రస్ట్ మరియు బచ్చు జనకిరామ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమంలో రక్తదాన శిబిరం మరియు %నూఎ% వ్యాక్సిన్ డ్రైవ్ నిర్వహించబడింది. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి రామకృష్ణ టీడీపీ నాయకుడు, మంత్రాలయం, ప్రవీణ్ కుమార్ , సివిల్ జడ్జ్, కడప, ఇన్కమ్ టాక్స్ ఆఫీసర్, నాగరాజు , డీఈ, రోడ్లు భవనాలు శాఖ (%=ఐదీ%), కే. మల్లయ్య , ఎమ్మిగనూరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్, ప్రిన్సిపాల్ ఈ. పద్మావతి , ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, స్థానిక ప్రజాప్రతినిధులు, మరియు ప్రెస్ మిత్రులు పాల్గొన్నారు. క్యాంప్ ముఖ్యాంశాలు: 200 మంది బాలికలకు %నూఎ% వ్యాక్సిన్ ఇవ్వడం జరిగింది. 100 మంది పైగా రక్తదానం చేశారు. ఈ







కార్యక్రమం అనంతరం, డీఎంఎఫ్టీ (%ఐవీఖీ%) నిధుల ద్వారా రూ. 30 లక్షల విలువైన అంతర్గత రోడ్ల మరమ్మతుల పనులను ప్రారంభించానుఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజారోగ్యం పట్ల మనం తీసుకోవాల్సిన బాధ్యతలో భాగంగా, యువత మరియు విద్యార్థుల్లో ఆరోగ్యంపై అవగాహన కలిగించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయి. అలాగే, ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన %జీచీఎ% ఆలుమ్నీ ట్రస్ట్ సబ్యులకు, బచ్చు జనకిరామ్ ఫౌండేషన్, డాక్టర్ రవీంద్రబాబు , డాక్టర్ సాయివాణి కి నా హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

# కార్పొరేట్ సంస్థలను తిరస్కరిస్తున్న దేశాల్లో అభివృద్ధి జరుగుతుంది





## పెట్టుబడిదారులను నమ్ముకున్న దేశాల్లో ఆర్థిక సంక్షోబాలే ప్రభుత్వ సంస్థలను కాపాడుకోవాలి నారాయణ,సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** అంతర్జాతీయంగా, జాతీయంగా ప్రస్తుతం కార్పొరేట్ సంస్థలను తిరస్కరిస్తున్న దేశాల్లో అభివృద్ధి జరుగుతుంది. పెట్టుబడిదారులను నమ్ముకున్న దేశాల్లో ఆర్థిక సంక్షోబాలే,కావున ప్రభుత్వ సంస్థలను కాపాడుకోవాలి అని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నారాయణ అన్నారు.ఆదివారం నగరంలోని కార్మిక, కర్షక భవన్ లో సిపిఎం పార్టీ సభ్యులకు శిక్షణా తరగతులు ఆది,సోమవారాలు రెండు రోజుల పాటు శిక్షణ తరగతులు ఏర్పాటు చేశారు.మొదటి రోజుగా నరసింహులు అధ్యకతన జరిగిన శిక్షణ తరగతులను రాష్ట్ర కమిటీ నాయకురాలు పి.నిర్మల హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా నాయకులు నారాయణ రాజకీయ తీర్మానంపై సభ్యలకు భోదిచారు. అనంతరం పార్టీ సభ్యులు అంతర్జాతీయ, జాతీయ పరిణామాలపై అవగాహనా పెంచుకువాల్సిన అవసరం ఉందన్నారు. కరోనా తరువాత అంతర్జాతీయంగా అనేక దేశాలు ఆర్థిక సంక్షోభంలో కురుకుపోయాయి.అత్యధిక దేశాల్లో తయారుచేసిన వస్తువుల మార్కెటింగ్ పూర్తిగా తగ్గిపోయింది అని అన్నారు.ఏ దేశమైన సృష్టించబడిన వస్తువుల ఎగుమతులు,దిగుమతుల వల్లే ఆర్థికంగా బలోపేతం అవుతుందని చెప్పారు. అయితే ప్రస్తుతం మార్కెట్ వ్యవస్థ కార్పొరేట్ చేతుల్లో బందీ అయిందని చెప్పారు పెట్టుబడుల్లో ప్రభుత్వ వ్యవస్థలు బలోపేతం కావాలి.కరోనాలో ఏ ఒక్కరు కూడా ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయించలేదు.కాని ప్రభుత్వ ఆసుపత్రులు ప్రజలకు చికిత్స అందించిన పరిస్థితులు చూశాం.కోవిడ్ పుట్టిన దేశం చైనాలో అతి స్వల్పంగా ప్రాణాలు కోల్పోయారు.ఇతర దేశాల్లో అధికంగా జరిగాయి.ఇందుకు కారణం చైనాలో ప్రభుత్వ వ్యవస్థలు బలంగా ఉండడమే కారణం అని పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో ప్రజలు అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.అదేవిదంగా ప్రభుత్వ వ్యవస్థలు బలంగా ఉన్న రాష్ట్రాల్లో అభివృద్ధి జరుగుతుంది.పెట్టుబడి దారులు,కార్పోరేట్ వ్యవస్థలపై ఆధారపడిన రాష్ట్రాలు అప్పుల ఊబిలో ఇరుక్కుపోతున్నాయి. ప్రజలపై అప్పుల భారం మోపుతున్నాయిదీంతో ఆ రాష్ట్రాలు అభివృద్ధి కుంటుపడుతుంది అని తెలియచేశారు.అంతేకాదు ప్రకృతి వనరులపై తమ ఆధిపత్యం కోసం ఇతర దేశాలపై యుద్దాలు ప్రకటిస్తున్నారు.ఈ నేపథ్యంలో ప్రజల ఆలోచనను తప్పుదారి పట్టిస్తున్నారు.ఈ యుద్దాలపై ఐక్యరాజ్య సమితి ఎందుకు కట్టడి చేయలేకపోయిందని ప్రశ్నించారు. యుద్దాల వల్ల దేశానికి,ప్రజలకు ఎన్నటికీ అభివృద్ధి చెందదు.మరోవైపు ప్రపంచ దేశాలలో ట్రంప్ అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజలు రోడ్లపైకి వచ్చి నిరసనలు తెలిపిన పరిస్థితులు ఏర్పడ్డాయి.ఇలాంటి పరిస్థితుల్లో దేశ ప్రధాని మోడీ అమెరికా చేతుల్లో బందీగా మారాడు.దేశంలోని ప్రభుత్వ వ్యవస్థలను కార్పొరేట్ చేతుల్లో పెట్టేందుకు మోడీ ప్రభుత్వం కుట్రలు చేస్తోంది. 11సంవత్సరాలనుండి మోడీ ప్రభుత్వంలో దేశంలో ఎలాంటి అభివృద్ధి చెందలేదు.ప్రభుత్వాన్ని ప్రజలు వ్యతిరేకించకుండా మతోన్మాదంను పెంచి పోషిస్తున్నట్లు తెలిపారు.దేశంలో జరుగుతున్న ఇలాంటి పరిణామాలను తెలుసుకువాలని ఆయన సూచించారు. మధ్యాహ్నం తరగతులు మతతత్వం పట్ల జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అంజిబాబు బోధించారు.దేశంలో ధనవంతులు మరింత ధనవంతులుగా మారుతున్నారు.పేద వారు మరింత పేదలుగా మారుతున్నారు.140కోట్ల జనాభాలో ఒక్క శాతం మంది పెట్టుబడి దారులు మాత్రమే దేశ సంపదను పోగేసుకుంటున్నారు.కావున బిజెపి రాజకీయాలు ప్రజల్లోకి తీసుకెళ్లి చైతన్యం తీసుకురావాలని,భవిష్యత్ లో బిజెపిని ఓడించేలా కృషి చేయాలనీ పార్టీ సభ్యులకు ఆయన పిలుపునిచ్చారు.


# కార్పొరేట్ సంస్థలను తిరస్కరిస్తున్న దేశాల్లో అభివృద్ధి జరుగుతుంది

## పెట్టుబడిదారులను నమ్ముకున్న దేశాల్లో ఆర్థిక సంక్షోబాలే ప్రభుత్వ సంస్థలను కాపాడుకోవాలి నారాయణ,సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** అంతర్జాతీయంగా, జాతీయంగా ప్రస్తుతం కార్పొరేట్ సంస్థలను తిరస్కరిస్తున్న దేశాల్లో అభివృద్ధి జరుగుతుంది. పెట్టుబడిదారులను నమ్ముకున్న దేశాల్లో ఆర్థిక సంక్షోబాలే,కావున ప్రభుత్వ సంస్థలను కాపాడుకోవాలి అని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నారాయణ అన్నారు.ఆదివారం నగరంలోని కార్మిక, కర్షక భవన్ లో సిపిఎం పార్టీ సభ్యులకు శిక్షణా తరగతులు ఆది,సోమవారాలు రెండు రోజుల పాటు శిక్షణ తరగతులు ఏర్పాటు చేశారు.మొదటి రోజుగా నరసింహులు అధ్యకతన జరిగిన శిక్షణ తరగతులను రాష్ట్ర కమిటీ నాయకురాలు పి.నిర్మల హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా నాయకులు నారాయణ రాజకీయ తీర్మానంపై సభ్యలకు భోదిచారు. అనంతరం పార్టీ సభ్యులు అంతర్జాతీయ, జాతీయ పరిణామాలపై అవగాహనా పెంచుకువాల్సిన అవసరం ఉందన్నారు. కరోనా తరువాత అంతర్జాతీయంగా అనేక దేశాలు ఆర్థిక సంక్షోభంలో కురుకుపోయాయి.అత్యధిక దేశాల్లో తయారుచేసిన వస్తువుల మార్కెటింగ్ పూర్తిగా తగ్గిపోయింది అని అన్నారు.ఏ దేశమైన సృష్టించబడిన వస్తువుల ఎగుమతులు,దిగుమతుల వల్లే ఆర్థికంగా బలోపేతం అవుతుందని చెప్పారు. అయితే ప్రస్తుతం మార్కెట్ వ్యవస్థ కార్పొరేట్ చేతుల్లో బందీ అయిందని చెప్పారు పెట్టుబడుల్లో ప్రభుత్వ వ్యవస్థలు బలోపేతం కావాలి.కరోనాలో ఏ ఒక్కరు కూడా ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయించలేదు.కాని ప్రభుత్వ ఆసుపత్రులు ప్రజలకు చికిత్స అందించిన పరిస్థితులు చూశాం.కోవిడ్ పుట్టిన దేశం చైనాలో అతి స్వల్పంగా ప్రాణాలు కోల్పోయారు.ఇతర దేశాల్లో అధికంగా జరిగాయి.ఇందుకు కారణం చైనాలో ప్రభుత్వ వ్యవస్థలు బలంగా ఉండడమే కారణం అని పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో ప్రజలు అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.అదేవిదంగా ప్రభుత్వ వ్యవస్థలు బలంగా ఉన్న రాష్ట్రాల్లో అభివృద్ధి జరుగుతుంది.పెట్టుబడి దారులు,కార్పోరేట్ వ్యవస్థలపై ఆధారపడిన రాష్ట్రాలు అప్పుల ఊబిలో ఇరుక్కుపోతున్నాయి. ప్రజలపై అప్పుల భారం మోపుతున్నాయిదీంతో ఆ రాష్ట్రాలు అభివృద్ధి కుంటుపడుతుంది అని తెలియచేశారు.అంతేకాదు ప్రకృతి వనరులపై తమ ఆధిపత్యం కోసం ఇతర దేశాలపై యుద్దాలు ప్రకటిస్తున్నారు.ఈ నేపథ్యంలో ప్రజల ఆలోచనను తప్పుదారి పట్టిస్తున్నారు.ఈ యుద్దాలపై ఐక్యరాజ్య సమితి ఎందుకు కట్టడి చేయలేకపోయిందని ప్రశ్నించారు. యుద్దాల వల్ల దేశానికి,ప్రజలకు ఎన్నటికీ అభివృద్ధి చెందదు.మరోవైపు ప్రపంచ దేశాలలో ట్రంప్ అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజలు రోడ్లపైకి వచ్చి నిరసనలు తెలిపిన పరిస్థితులు ఏర్పడ్డాయి.ఇలాంటి పరిస్థితుల్లో దేశ ప్రధాని మోడీ అమెరికా చేతుల్లో బందీగా మారాడు.దేశంలోని ప్రభుత్వ వ్యవస్థలను కార్పొరేట్ చేతుల్లో పెట్టేందుకు మోడీ ప్రభుత్వం కుట్రలు చేస్తోంది. 11సంవత్సరాలనుండి మోడీ ప్రభుత్వంలో దేశంలో ఎలాంటి అభివృద్ధి చెందలేదు.ప్రభుత్వాన్ని ప్రజలు వ్యతిరేకించకుండా మతోన్మాదంను పెంచి పోషిస్తున్నట్లు తెలిపారు.దేశంలో జరుగుతున్న ఇలాంటి పరిణామాలను తెలుసుకువాలని ఆయన సూచించారు. మధ్యాహ్నం తరగతులు మతతత్వం పట్ల జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అంజిబాబు బోధించారు.దేశంలో ధనవంతులు మరింత ధనవంతులుగా మారుతున్నారు.పేద వారు మరింత పేదలుగా మారుతున్నారు.140కోట్ల జనాభాలో ఒక్క శాతం మంది పెట్టుబడి దారులు మాత్రమే దేశ సంపదను పోగేసుకుంటున్నారు.కావున బిజెపి రాజకీయాలు ప్రజల్లోకి తీసుకెళ్లి చైతన్యం తీసుకురావాలని,భవిష్యత్ లో బిజెపిని ఓడించేలా కృషి చేయాలనీ పార్టీ సభ్యులకు ఆయన పిలుపునిచ్చారు.




# బాబు షూరిటీ మోసం గ్యారంటీ బాబు మేనిఫెస్టో రీ కాలింగ్




## ఎమ్మిగనూరు మండల విస్తృత సాయి సమావేశం,,,,,

**ఎమ్మిగనూరు పల్లె వెలుగు జూలై 20** మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఎమ్మిగనూరు నియోజవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బుట్టా రేణుక సారథ్యం లో రాష్ట్ర కర్నూల్ జిల్లా పార్లమెంట్ సెక్రటరీ ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి ఎమ్మిగనూరు మండలం కన్వీనర్ బి.ఆర్ బసిరెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలో కుర్ని ఫంక్షన్ హాల్ లో ఎమ్మిగనూరు మండల విస్తృత సాయి సమావేశం బాబు షూరిటీ మోసం గ్యారంటీ బాబు మేనిఫెస్టో రీ కాలింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ బుట్టా రేణుక మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేసే పరిపాలనకు గతంలో వైసీపీ పరిపాలనలో జగన్మోహన్ రెడ్డి చేసిన పరిపాలనకు తేడా ప్రజలకు వివరించాలని, ఎన్నికల ముందు అధికారం కోసం చంద్రబాబు సూపర్ సిక్స్ అని అనేక హామీలు ఇచ్చి ఒక్క హామీ తో డక్కవుట్ చంద్రబాబు అయ్యాడని,మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేసిన సంక్షేమ పథకాలు మాదిరిగా చంద్రబాబు చేస్తాడేమో అని ఆయనను నమ్మి ఓట్లేసిన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఎన్నికల ముందు చంద్రబాబు ఇంటింటికి బాండు పేపర్ లలో త్రికరణ శుద్ధితో సంతకం చేసి ప్రతి మహిళకు హామీ ఇచ్చాడు, కానీ ఈరోజు ఏ ఒక్క పథకం కూడా అమలు చేయడం లేదు అని సంక్షేమ పథకాల గురించి అడిగితే అక్రమంగా కేసులు పెడుతున్నారని, తొలి నుంచి చంద్రబాబు చెప్పింది చెయ్యడని అయితే ప్రజలను మాయమాటలతో మోసం చేయడంలో మోసకారి చంద్రబాబు దిట్ట అని ఈ విషయాలన్నీ ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించాలన్నారు.బాబు ష్యూరిటీ-మోసం గ్యారెంటీ కార్యక్రమం ఉద్దేశం ఇదేనని చెప్పారు.ప్రజలకు ఇచ్చిన బ్రోచర్లోని క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేస్తే చంద్రబాబు మోసాలు తేటతెల్లమవుతాయని చెప్పారు.ప్రస్తుతం కూటమి ప్రభుత్వాన్ని నిలదీసే విధంగా ప్రజలకు ప్రతి కార్యకర్త అవగాహన కల్పించి వైసీపీ కార్యకర్తలు ప్రతి ఒక్కరు గడపగడపకు తిరిగి వైసిపి బలోపేతం చేసి రానన్న ఎన్నికల్లో వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన బాధ్యత మనదేనన్నారు.రీ కాల్ చంద్రబాబు మేనిఫెస్టో గురించి క్లుప్తంగా వివరించి ప్రతి గడపకు చంద్రబాబు నాయుడు చేసిన మోసాలను వివరించాలని ప్రతి గ్రామాలలో ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడానికి కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రాష్ట్ర కర్నూల్ పార్లమెంటు సెక్రటరీ ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి ,మండల అధ్యక్షుడు బి.ఆర్ బసిరెడ్డి , రాష్ట్ర యువజన విభాగము ఉపాధ్యక్షులు బుట్టా ప్రతుల్ మాట్లాడుతూ బూటకపు హామీలతో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు వాటిని నెరవేర్చకుండా మోసగించాడని, తమకు చేసిందేమీ లేదని ప్రజలు బాహాటంగానే మండిపడుతున్నారన్నారు.ఎప్పుడు అధికారంలో ఉన్నా రైతులను విస్మరించడం చంద్రబాబు నైజమన్నారు.తల్లికి వందనం పథకంలో చదువుకునే ప్రతి విద్యార్థికి ఇస్తామని చెప్పి షరతులు పెట్టి ఎగ్గొట్టి విద్యార్థుల తల్లులను మోసం చేశారని ఆరోపించారు. త్వరలో గ్రామ కమిటీలు ఏర్పాటు చేస్తామని,గ్రామంలో ప్రతి ఇంటికీ వెళ్లి బాబు మోసాలను వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో యువనాయకులు ఎర్రకోట రాజీవ్ రెడ్డి, సోగునూర్ బీమిరెడ్డి,ఎంపీపీ కేశన్న,జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ లక్ష్మన్న,వైస్ ఎంపీపీ పోలయ్య,మండల ఉపాధ్యక్షులు కడివేళ్ల రంగస్వామి,మల్కాపురం పెద్దయ్య,గుడికల్ భాస్కర్,ఆయా గ్రామ నాయకులు సర్పంచులు,ఎంపిటిసిలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం.

## అర్జీల పరిష్కారం సమాచారం కోసం కాల్ సెంటర్ నంబర్ 1100 కు ఫోన్ చేసి కనుక్కోవచ్చు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా...



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** జూలై 21 వ తేదీ సోమవారం ఉదయం 10 గంటలకు కర్నూలు కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.. జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో, డివిజన్ స్థాయిలో కూడ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం జరుగుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

**అర్జీల పరిష్కారం సమాచారం కోసం 1100 కు ఫోన్ చేయవచ్చు** అర్జీదారులు తమ దరఖాస్తు పరిష్కారం కాకున్నా, పరిష్కారం ఏ దశలో ఉందో సమాచారం తెలుసుకోవడం కోసం కాల్ సెంటర్ నంబర్ 1100 కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.. అలాగే అర్జీదారులు (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ లో వారి అర్జీలు నమోదు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు.

## ప్రజలను కూటమి ప్రభుత్వం మోసం చేసింది.... మాజీ ఎమ్మెల్యే గంగుల బ్రీజేంద్రారెడ్డి.



**రుద్రవరం. పల్లె వెలుగు :** ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కూటమి ప్రభుత్వము మోసం చేస్తుందని మాజీ ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రారెడ్డి ఆదివారం మండల కేంద్రంలోని శ్రీ వాసవి ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో నిర్వహించిన బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గంధం వీర రాఘవరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తుంది ఈ ప్రభుత్వమని ధ్వజమెత్తారు. దీనిని గడపగడపకు వెళ్లి విచారించాలనే ఉద్దేశంతో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి బాబు షూరిటీ మోసం గ్యారెంటీ అనే ఈ కార్యక్రమాన్ని చేపట్టారని ఆయన తెలిపారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే గంగుల బీజేంద్రారెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వము ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలు అమలులో దక్ అవుట్ అయ్యారని అన్నారు. కూటమి ప్రభుత్వము అధికారంలోకి వచ్చి 14 నెలలు కావస్తున్న సుపరిపాలన లేదు రాష్ట్రం అల్లకల్లోలంగా మారిందన్నారు. గత ప్రభుత్వంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే సంక్షేమ పథకాలు చెప్పినవి కాక అదనంగా పథకాలు అమలు చేసి ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మహిళలకు, నిరుద్యోగులకు, రైతులకు, యువతకు అన్ని వర్గాల ప్రజలకు మోసం చేస్తున్నారన్నారు. కనుకనే ప్రతి వైసిపి నాయకులు ఈనెల 21 నుండి ఆగస్టు 4వ తారీఖు వరకు గడపగడపకు వెళ్లి విచారించాలనే ఉద్దేశంతో బాబు షూరిటీ మోసం గ్యారంటీ అనే ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేసి ప్రజలకు కనువిప్పు కలిగించి రాబోయే ఎన్నికలలో మన నాయకుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రిగా చేసుకునే బాధ్యత మన అందరి మీద ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి వైఎస్ఆర్ సిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## ధన్నవాడలో ఇటీవల మరణించిన ఇరు కుటుంబాలను పరామర్శించిన టిడిపి ఇన్చార్జి భూపేష్

### పల్లెవాణి న్లిధన్నవాడలో ఇటీవల మరణించిన ఇరు కుటుంబాలను పరామర్శించిన టిడిపి ఇన్చార్జి భూపేష్



**మైలవరం జులై 20 పల్లె వెలుగు** మైలవరం మండల పరిధిలోని ధన్నవాడ గ్రామానికి చెందిన పెద్ద పాపిరెడ్డి మరియు రమణయ్య ఇటీవల మరణించారు. ఆదివారం ఉదయం జమ్మలమడుగు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి భూపేష్ సుబ్బరామిరెడ్డి. వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. వారి కుటుంబాలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. చదిపిరాళ్ల భూపేష్ సుబ్బారామిరెడ్డి వెంట వద్దిరాల సింగనపల్లె నీలకంఠారెడ్డి, లాయర్ వెంపలాకు సూర్య పెద్దిరాజు యాదవ్,కైప శివప్రసాద్ రెడ్డి ( సుధీ ) వెంపలాకు బాలరాజు యాదవ్, ధన్నవాడ కొండయ్య, మాజీ డీలర్ గొల్లపల్లె నరసింహులు, మైల లచ్చన్న, శట్కారి ( మిషన్ ) ఓబులేసు ,శట్కారి హరి అల్లంరాజు గంగాధర్, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు మైలవరం మండల పరిధిలోని ధన్నవాడ గ్రామానికి చెందిన పెద్ద పాపిరెడ్డి మరియు రమణయ్య ఇటీవల మరణించారు. ఆదివారం ఉదయం జమ్మలమడుగు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి భూపేష్ సుబ్బరామిరెడ్డి. వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. వారి కుటుంబాలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. చదిపిరాళ్ల భూపేష్ సుబ్బారామిరెడ్డి వెంట వద్దిరాల సింగనపల్లె నీలకంఠారెడ్డి, లాయర్ వెంపలాకు సూర్య పెద్దిరాజు యాదవ్,కైప శివప్రసాద్ రెడ్డి ( సుధీ ) వెంపలాకు బాలరాజు యాదవ్, ధన్నవాడ కొండయ్య, మాజీ డీలర్ గొల్లపల్లె నరసింహులు, మైల లచ్చన్న, శట్కారి ( మిషన్ ) ఓబులేసు ,శట్కారి హరి అల్లం రాజు గంగాధర్, నాయకులు,కార్యకర్తలు, అభిమానులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మిర్చి ధర.. ఇక అంతేనా.???



**కొనుగోళ్లకు డిమాండ్ లేక మార్కెట్లో తగ్గుతున్న ధర..**
**వద్దిరాలలో వి.పుల్లయ్యకు 3, మూడు లక్షల నష్టం అని ఆవేదన వ్యక్తం చేసిన మిర్చి రైతు**
**పెట్టిన పెట్టుబడులు రాక ఆందోళనలో కడప జిల్లా రైతులు**
**కూలీలు, పురుగు మందులు, ఏసీ గోడౌన్ ల ఖర్చులు కూడా అప్పు చేసి వడ్డీలు కూడా కట్టలేని పరిస్థితి అంటున్న పుల్లయ్య మిర్చి రైతు**
**కోల్డు స్టోరేజీల్లో నిల్వచేసి గిట్టుబాటు కోసం నిరీక్షణ..**
**ఈ ఏడాది మిర్చి సాగుపై తీవ్ర ప్రభావం, ఆసక్తి చూపని రైతులు...**

**జమ్మలమడుగు జూలై 20 పల్లె వెలుగు** కొనుగోళ్లకు డిమాండ్ లేక మార్కెట్లో తేజా రకం ఎండు మిర్చి ధర రోజురోజుకూ పడిపోతోంది. కనీస మద్దతు, గిట్టుబాటు ధర లభించక ప్రస్తుత సీజన్లో ఆవేదనతో ఉన్న మిర్చి రైతును ధరలు కుంగదీస్తున్నాయి. ఎంతో కష్టించి ఆరుగాలం సాగుచేసిన పంటకు మార్కెట్లో రేటు మరింత పడిపోతుండడం కలచివేస్తోంది. గత సంవత్సరం రూ. 22వేల వరకు పలికిన క్వింటా ఎండుమిర్చి రేటు రూ. 14 వేలకు పడిపోవడం ఆందోళన కల్గిస్తోంది. పడిపోతున్న ధరల కారణంగా భవిష్యత్ ఆగమ్యగోచరంగా ఉండడంతో రైతులు ఈ ఏడాది మిర్చి పంట సాగుపై నిరాసక్తతను వ్యక్తం చేస్తూ మొక్క జొన్న,పత్తిసాగు వైపు మొగ్గు చూపారు. దీంతో ఈ ఏడాది మిర్చి పంట దిగుబడి పూర్తిగా తగ్గిపోనుంది. కోల్డు స్టోరేజీల్లో నిల్వలు చేసిన రైతులు గిట్టుబాటు ధర వస్తుందా.. లేదా అనే ఆవేదనతో నిరీక్షిస్తుండడం గమనార్హం... జాతీయంగా, అంతర్జా తీయంగా ఎండు మిర్చి పంటకు డిమాండ్ లేకపోవడం, చైనా లాంటి ఇతర దేశాల నుండి ఆర్డర్లు రాకపో వడంతో మార్కెట్ లో మంచి రేట్లు ఖరారు కాక మిర్చి రైతులు తల్లడిల్లు తున్నారు. గత సంవత్సరం మిర్చి సీజన్లో రూ. 22వేల వరకు రేటు క్వింటాకు పలికిన ఎండు మిర్చికి ఈ ఏడాది రూ. 14 వేలు మించని పరిస్థితులు తెలిసినవే. మన రైతులు పండించే తేజరకం ఎండు మిర్చికి పురుగు మందులు ఎక్కువగా వాడుతున్నట్లుగా ల్యాబ్ లలో నిర్ధారణ అవుతుండడంతో ఈ ఏడాది ఇతర దేశాల నుండి మిర్చికి డిమాండ్ రాక రేట్లు పడిపోయాయి. దీనికి తోడు చైనాలో మరో రెండేళ్ల వరకు సరిపడే రీతిలో నిల్వలు ఉన్నట్లు వ్యాపార వర్గాలు చెబుతుండడం మంచి ధర పలకక పోవడానికి మరో కారణంగా ఉంది. ఆరుగాలం ఎంతో కష్టించి పెట్టుబడులు పెట్టి పండించిన మిర్చికి రేటు రాకపోవడం, కనీసం మార్కెట్లో కొనే దిక్కులేకపోవడంతో రైతులు తీవ్ర ఆవేదన చెందుతున్నారు. మిర్చి రేటు సాధారణ రకం రూ. 8,500లకు క్వింటా, ఏసీ కోల్డు స్టోరేజ్ రేటు రూ. 14 వేలుగా మాత్రమే ఖరారవుతుండడంతో రైతులు పెట్టుబడులు వచ్చే పరిస్థితి లేక ఇబ్బంది పడుతున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో రైతులు మిర్చి పంట పేరు చెబితేనే అమ్మ బాబోయ్ ఆ సాగు వద్దనే పరిస్థితికి రావడం గమనార్హం. ఈ ఏడాది మిర్చి సాగుపై ఆసక్తి చూపని రైతులు.. :మార్కెట్లో మిర్చి పంటకు మంచి రేటు రాకపోవడం, కొనుగోళ్లకు డిమాండ్ లేకపోవడంతో రైతులు మిర్చి సాగుపై నిట్టూర్పుతున్నారు. ఈ ఏడాది మిర్చి ధర పూర్తిగా పడిపోయి పెట్టుబడులు కూడా రాని పరిస్థితుల నేపథ్యంలో ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో మిర్చి పంట సాగుపై రైతులు నిరాసక్తత వ్యక్తం చేస్తున్నారు. దీంతో మిర్చి పంట సాగు గణనీయంగా పడిపోనుంది. మిర్చికి భవిష్యత్లో కూడా ఇదే పరిస్థితి ఉంటుందనే అంచనాలతో ఇప్పటికే పత్తి సాగువైపు కడప



జిల్లాలో రైతులు దృష్టి పెట్టడంతో మొక్కజొన్న ,పత్తి సాగు పెరిగింది. మరికొందరు రైతులు సజ్జ, కొర్ర, మినుము,వాణిజ్య పంటలవైపు కూడా దృష్టి పెట్టడం, ఈ పంటలు వేసేందుకు ఆసక్తి చూపుతుండడంతో మిర్చి సాగు గణనీయంగా తగ్గిపోనుంది.

**కోల్డు స్టోరేజీల్లో మిర్చి నిల్వలు పెట్టి నిరీక్షణ..!!** ఎండు మిర్చి పంటకు అన్ సీజన్లో అయినా మంచి రేటు వస్తుందనే ఆశతో కడప జిల్లాలో ఉన్న కోల్డు స్టోరేజీల్లో రైతులు మిర్చి నిల్వలు పెట్టారు. వ్యవసాయ మార్కెట్లో ఏసీ మిర్చి రేటు రూ. 14వేలు ఖరారు కాగా, సాధారణ రకం (నాన్ ఏసీ) రేటు రూ. 8,500లు క్వింటాగా మాత్రమే ఖరారైంది. కొందరు రైతులు మాత్రమే అమ్మేందుకు ఆసక్తి చూపారు. కోల్డు స్టోరేజ్ రేట్లు, ఇతర కూలీ ఖర్చుల నేపథ్యంలో భవిష్యత్ లో అయినా గిట్టుబాటు ధర వస్తుందా.. లేక ఉన్న ధర తగ్గుతుందా అనే ఆందోళన కూ డా రైతుల్లో ఉంది. కోల్డ్ స్టోరేజీల్లో 90శాతం మిర్చి నిల్వలు ఉన్నట్లు అధికారులు చెబుతుండగా, రానున్న రోజుల్లో ఎండు మిర్చి రేటు ఖరారును బట్టి కొనుగోళ్లు జరుగుతాయని అధి కారులు భావిస్తున్నారు. అత్యంత సాధారణ స్థాయి రేట్లతో కొనుగోళ్లు జరుగుతున్న నేపథ్యంలో రైతులు భవిష్యత్లో సాగుపై నిరాసక్తతను వ్యక్తం చేస్తుండడం గమనార్హం.

## ఎమ్మిగనూరులో భాష్యం స్కూల్ గుర్తింపును రద్దు చేయాలి,

### న్యాయవాది అడ్డాకుల తిమ్మప్ప



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు జూలై 20** విద్యా హక్కు చట్టం %=ఞ% కింద ఎంపిక ఐన విద్యార్థులకు స్కూల్ తెరిచి రెండు నెలల గడిచినా పుస్తకాలు ఇవ్వకుండా వేధిస్తున్న భాష్యం స్కూల్ ప్రిన్సిపాల్, హెడ్మాస్టర్ ల పై క్రిమినల్ కేసులు నమోదు చేసి స్కూల్ గుర్తింపును వెంటనే రద్దు చేయాలని న్యాయవాది, సామాజిక ఉద్యమ కార్యకర్త అడ్డాకుల తిమ్మప్ప నేడొక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా హక్కు చట్టం ప్రకారం ఉచిత విద్యకు ఎన్నికైన విద్యార్థులను చేర్చుకోవడం లో భాష్యం స్కూల్ ప్రిన్సిపాల్, హెడ్మాస్టర్ పూర్తిగా వైఫల్యం చెందారని,చేరిన విద్యార్థులను ముందుగానే స్కూల్ వారు నిర్ణయించిన ఫీజులు మరియు అదనపు కార్యక్రమాల నిర్వహణ ఫీజులు చెల్లిస్తేనే స్కూల్ లో చేర్పించుకొని చదువు చెప్పుతామని,లేకపోతే చెప్పము అని అంటూ విద్యార్థులను వివక్ష కు గురిచేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను మానసికంగా వేధిస్తున్న భాష్యం స్కూల్ ప్రిన్సిపాల్ పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ స్కూల్ గుర్తింపు రద్దు కు విద్యార్థి సంఘాల ను కలుపుకొని ఉద్యమం చేస్తామని హెచ్చరించారు.

## నవోదయలో ప్రవేశాలకు ఈ నెల 29 వరకు ఛాన్స్

### రితిన్స్ అకాడమీ డైరెక్టర్ ప్రకాష్




**పల్లెవెలుగు/జహీరాబాద్:** జవహర్ నవోదయలో 6వ తరగతిలో ప్రవేశాలకు ఈ నెల 29 లోగా ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని రితిన్స్ అకాడమీ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ మరియు మోటివేషన్ స్పీకర్ ప్రకాష్ తెలిపారు. 01-05-2014 నుంచి 31-07-2016 మధ్య జన్మించి ఉండి ప్రస్తుతం 5వ తరగతి చదువుతున్నా విద్యార్థులు అర్హులు.ఆసక్తి గలవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదే విధంగా మన రితిన్స్ అకాడమీ కోచింగ్ సెంటర్ జహీరాబాద్ లో నవోదయ కోచింగ్ కూడా ఇస్తాము అని కూడా డైరెక్టర్ ప్రకాష్ తెలియచేశారు. జహీరాబాద్ పట్టణ మరియు పరిసర ప్రాంతాల వారు ఈ మంచి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## అంత్యక్రియలకు పాల్గొన్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి



**నాగల్ గిద్ద మండలం జులై /20/ పల్లె వెలుగు** నారాయణఖేడ్ నియోజకవర్గం నాగల్ గిద్ద మండలం ముక్టపూర్ గ్రామ మాజీ సర్పంచ్ సంజీవ్ పటేల్ చిన్న కుమారుడు అనారోగ్యం తో మృతి చెందిన విషయం తెలుసుకొని వారి స్వగ్రామం ముక్టపూర్ గ్రామంలో అంత్యక్రియలకు హాజరై పూలమాల వేసి నివాళులు తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు పరామర్శించి దైర్యం గా ఉండాలని తెలియజేసిన లిగౌరవ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మరియు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి వారితోపాటు పండరి రెడ్డి మాజీ ఎంపిటిసి. అంజిరెడ్డి పిఎసిఎస్ వైస్ చైర్మన్. దేవా రెడ్డి. విట్టల్ రావ్ పటేల్ మాజీ సర్పంచ్లు. సంజీవ్ పటేల్. రామ్ రెడ్డి. మాణిక్ రావు పాటిల్. ఆకాష్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు.. రాజు. పవన్ రాథోడ్. వెంకట్ రెడ్డి పిఎసిఎస్ మాజీ డైరెక్టర్. గంగారెడ్డి. సాయిలు. పుండ్లిక్ . శ్రీకాంత్ ఎస్సీ సెల్ అధ్యక్షులు. తదితరులు పాల్గొన్నారు



# బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించిన వారిపైనా, పొగాకు ఉత్పత్తుల విక్రయాలపై ప్రత్యేక డ్రైవ్


**- విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్.,**
**జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఆదేశాలతో జిల్లా వ్యాప్తంగా ఓపెన్ డ్రింకింగుపై ప్రత్యేక డ్రైవ్స్ చేపట్టిన పోలీసు అధికారులు**
**ఒక్క రోజునే జిల్లా వ్యాప్తంగా 255 కేసులు, 53 సి ఓ టి పి ఏ కేసులు నమోదు చేసామన్న జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపీఎస్ పట్టుబడిన మందుబాబులకు జిల్లా ఎస్పీ ఆదేశాలతో కౌన్సిలింగు నిర్వహిస్తున్న పోలీసు అధికారులు**

**విజయనగరంచీఫ్ బ్యూరో జూలై 20 పల్లె వెలుగు** విజయనగరం జిల్లాలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి, ప్రజాశాంతికి భంగం కలిగించినా, విద్యాసంస్థలకు 100మీటర్ల పరిధిలో సిగరెట్స్, ఇతర పొగాకు ఉత్పత్తులు విక్రయించినా కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, జూలై 20న హెచ్చరించారు. బహిరంగ ప్రదేశాల్లో మందుబాబులపై చట్ట ప్రకారం చర్యలు చేపట్టేందుకుగాను, విద్యాసంస్థలకు సమీపంలో పొగాకు ఉత్పత్తులు విక్రయించిన వ్యాపారులపై జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక డ్రైవ్ చేపట్టినట్లుగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి, న్యూసెన్సు చేస్తూ, ప్రజలకు ఇబ్బందులకు గురి చేస్తున్న వారిపై దాడులు చేయాలని, వారిపై కేసులు నమోదు చేయాలని, పట్టుబడిన మైనర్లుకు, మందుబాబులకు కౌన్సిలింగు నిర్వహించాలని అధికారులకు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో జిల్లా వ్యాప్తంగా సంబంధిత పోలీసు అధికారులు విస్తృతంగా దాడులు నిర్వహించారు. ఇందులో భాగంగా లే-అవుట్లు, గ్రామ శివారు ప్రాంతాల్లోను, నగర శివారు ప్రాంతాల్లోను, బహిరంగంగా మద్యం సేవించిన వారిపై పోలీసు అధికారులు, సిబ్బంది డ్రోన్స్ తో దాడులు నిర్వహించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ ప్రజలకు ఇబ్బందులకు గురి చేస్తూ, ప్రజాశాంతికి భంగం కలిగిస్తున్న మందుబాబులపై కేసులు నమోదు చేశామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. అదే విధంగా విద్యాసంస్థలకు 100మీటర్ల పరిధిలో పొగాకు ఉత్పత్తుల విక్రయాలు చేసే కిరాణా, పాన్ షాపు వ్యాపారులపై కూడా దాడులు చేపట్టామన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వ్యాపారులపై %జూూూా% చట్టం ప్రకారం కేసులు నమోదు చేసి, వారిపై జరిమానాలు విధించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించిన వారిపై జూలై 19న ఒక్కరోజునే 255 కేసులు నమోదు చేశారు. అదే విధంగా విద్యా సంస్థలకు సమీపంలో పొగాకు ఉత్పత్తులు విక్రయించిన వారిపై 53 కేసులు నమోదు చేసి, జరిమానగా వారిపై రూ. 8,500/-



విధించాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. మద్యం సేవించి, పట్టుబడిన మందుబాబులకు బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించవద్దని, ప్రజాశాంతికి భంగం కలిగించవద్దని, విద్యాసంస్థలకు సమీపంలో పొగాకు ఉత్పత్తులను విక్రయించవద్దని సంబంధిత పోలీసు అధికారులు కౌన్సిలింగు నిర్వహించారని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.

## మిథున్ రెడ్డి అరెస్ట్ కక్షపూరితమే: హాలుకూరు కాంతరాజు



**అమరాపురం పల్లె వెలుగు న్యూస్ జులై 20:** కూటమి ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి కి వస్తున్న ప్రజాదరణ ఓర్వలేక, రాజకీయంగా ఎదుర్కోలేక,అత్యంత సన్నిహితులుగా మెలుగుతున్న కీలక నాయకులను కక్షపూరితంగా, ఏదో ఒక విధంగా ఇబ్బందులు పాలు చేయాలని, రోజుకొక నాటకం ఆడుతూ రోజుకొక నిందలు వేస్తూ వేధిస్తున్నారు. అందులో భాగంగానే అత్యంత ఆప్తులు సోదరుడి సమానులైన రాజంపేట పార్లమెంటు సభ్యులు శ్రీ మిథున్ రెడ్డి ని లిక్కర్ స్కాం లో ఆధారాలు లేకున్నప్పటికీ అరెస్టు చేయడం తీవ్రంగా ఖండిస్తున్నట్లు రాష్ట్ర బీసీ సెల్ విభాగం ఉపాధ్యక్షుడు హాలుకూరు కాంతరాజు తెలిపారు. అలానే న్యాయం గెలిచి మిథున్ రెడ్డి అతి కొద్ది రోజుల్లోనే బయటికి వస్తారని జోస్యం చెప్పారు. మీరు ఎన్ని విధాలుగా మా నాయకులను ఇబ్బంది పెట్టాలని చూస్తున్న మా నాయకుడి పై ప్రజల్లో విశ్వాసం ఉందని, కచ్చితంగా న్యాయం గెలుస్తుందన్నారు. మా పార్టీ కార్యకర్తలు ఎవరు అధైర్య పడకుండా, ఘర్షణలకు తావివ్వకుండా సంయమనం పాటించాలన్నారు. కచ్చితంగా రాబోవు రోజుల్లో ఈ కూటమి ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెబుతాం, అందరం సమిష్టిగా కృషి చేసి పార్టీ ని సంస్థాగతంగా బలం చేసుకొని పార్టీని గెలుపు వైపు నడిపిద్దాం అన్నారు. మళ్లీ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి చేసుకోవటానికి కృషి చేద్దాం అంటూ ఆయన పిలుపునిచ్చారు.

# కొత్త సాహిత్య వారధి విదేశీ సిరీస్

ఈ 'విదేశీ సిరీస్' ఆలోచన ఎలా కలిగింది, దీని ఉద్దేశం ఏమిటి? సమకాలీన ప్రపంచ సాహిత్యం తెలుగులోకి రావడం ఆగిపోయి దశాబ్దాలు గడుస్తోంది. ఈ లోటును తీరుస్తూ ఆ సాహిత్యాన్ని సామాన్య పాఠకులకు చేరువ చేసే ఉద్దేశ్యంతో ఈ సిరీస్‌ను ప్రారంభించాము. కొందరికే అందుబాటులో ఉండే ప్రపంచ సమకాలీన సాహిత్యాన్ని మారుమూల తెలుగు పాఠకులకు చేరవేయడం దీని లక్ష్యం. ఇందులో పుస్తకాల్ని, రచయితల్ని ఏ ప్రాతిపదిక మీద ఎంపిక చేసుకున్నారు? ఒకే జాన్రా కాకుండా వేర్వేరు థీమ్స్, జాన్రాల నుండి తీసుకున్నాం. రచయితలూ, అనువాదకులూ అందరూ ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా పేరు ప్రఖ్యాతలున్నవారే. ముఖ్యంగా ఈ జాబితాలో బుకర్, బుకర్ ఇంటర్నేషనల్ బహుమతి పొందిన పుస్తకాలు, నోబెల్ బహుమతి పొందిన రచయితలూ ఉండేలా చూసుకున్నాం. వీటిలో బుకర్ బహుమతి పొందిన ఇంగ్లిష్ నవల 'ప్రాఫెట్ సాంగ్' (2023)బీ మూడు బుకర్ ఇంటర్నేషనల్ బహుమతులు పొందిన నవలలు: కొరియన్ నవల 'ది వెజిటేరియన్' (2016), డచ్ నవల 'డిస్‌కంఫర్ట్ ఆఫ్ ది ఈవెనింగ్' (2020), జర్మన్ నవల 'కైరోస్' (2024)బీ అలాగే, ముగ్గురు నోబెల్ రచయితల పుస్తకాలు: నార్వేజియన్ రచయిత యాన్ ఫోసే నవల 'షైనింగ్' (2023), టర్కిష్ రచయిత ఒరాన్ పాముఖ్ నవల 'మై నేమ్ ఈజ్ రెడ్' (1998), కొరియన్ రచయిత హాన్ కాంగ్ నవలలు 'ది వెజిటేరియన్' (2016), 'వీ డు నాట్ పార్ట్' (2025) ఉన్నాయి. వీటిలో రెండు పుస్తకాలు మినహాయిస్తే మిగతావన్నీ గడచిన ఇరవై ఏళ్ళలో వచ్చినవే. ప్రచురణకర్తలతో ఒప్పందాలు సులభం గానే జరిగాయా? ఆయా ప్రచురణకర్తలు ఇలాంటి ఒప్పందాల విషయంలో ఏ అంశాలపై దృష్టి పెడతారు, ఇందులో ఆయా రచయితల పాత్ర ఎంతవరకు? హక్కులు అనేది కాస్త క్లిష్టమైన వ్యవహారమే. ఒక పుస్తకం మనం తీసుకోవాలి అని అనుకున్న తరువాత దాన్ని డీల్ చేసే సంస్థ ఏది అనేది వెతుక్కోవడం కూడా పెద్ద విషయమే. ఎక్కువగా విదేశీ రచయితలకు లిటరరీ ఏజెంట్స్ ఉంటారు. కొందరిని లిటరరీ ఏజెన్సీలు రిప్రజెంట్ చేస్తాయి. ఆ ఫలానా ఏజెన్సీలో తనను రిప్రజెంట్ చేసే ఏజెంట్ ఒకరు ఉంటారు. ఇవన్నీ కనుక్కుని వాళ్ళ ఈమెయిల్ ఐడీ తీసుకున్నాక వారికి రాసిన మెయిల్‌కి స్పందిస్తారని లేదు. వాళ్ళు చాలామందిని చూసుంటారు గనుక ఎక్కువ మంది మొదటి మెయిల్‌కే స్పందించరు. దానికి తోడు, మనం వేసే పుస్తకాల సంఖ్యా, మనం ఆఫర్ చేసే డబ్బులూ వాళ్ళకి పెద్ద విషయంలా అనిపించదు. రిపీటెడ్‌గా రాస్తే తప్ప ఈ ప్రపోజల్స్ వర్కవుట్ అవ్వవు. ఇందులో ఒకటీ రెండు ఈమెయిల్స్‌కే ఒప్పుకున్న వాళ్ళున్నారు, పదుల సంఖ్యలో ఈమెయిల్స్ రాస్తే తప్ప స్పందించనివాళ్ళూ ఉన్నారు.

# పద్మశాలీయుల చరిత్ర



పద్మం అంటే తామర పువ్వు లేదా కమలం అని అర్థం. శాలి అనగా వస్త్రం. తుళు భాషలో సాలీ అంటే సాలెపురుగు. పద్మశాలి అనే పదానికి విజ్ఞానం అని కూడా అర్థం ఉంది. పురాణాల ప్రకారం, పద్మశాలీయుల మూలపురుషుడు మృకండ మహర్షి. మృకండ మహర్షి కుమారుడు భక్త మార్కండేయుడు. భక్త మార్కండేయుని కుమారుడే భావనాఋషి స్వామి. ఈ భక్తమార్కండేయుని చరిత్ర మహాభారతం, భాగవత పురాణం, మార్కండేయ పురాణాలలో వివరించారు. పద్మశాలీయుల కులదైవం 'భక్త మార్కండేయుడు' మృత్యువును జయించిన పరమ శివభక్తుడు. శివభక్తుల గురించి తల్చుకోగానే మార్కండేయుడి పేరు వెంటనే స్ఫురిస్తుంది. పిల్లల్లో భగవంతుడి పట్ల విశ్వాసాన్ని, అనుకున్నది సాధించడంలో చూపాల్సిన పట్టుదలని పెంచేందుకు మార్కండేయుడి కథను ఆదర్శంగా చెబుతారు. 'మార్కండేయ పురాణం' ప్రకారం నేటి ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని ఉత్తరకాశీ జిల్లాలో యమునా నదీ జన్మస్థానమైన 'యమునోత్రి' వద్ద మృకండ మహర్షి, మరుద్వతి దంపతులకు భక్తమార్కండేయుడు జన్మించాడు. ఉత్తర కాశీ జిల్లాలోని యమునోత్రి ఆలయానికి వెళ్లే మార్గంలో 'మార్కండేయ తీర్థం' అనే పవిత్ర స్థలం ఉంది.

## మృకండ మహర్షికి సంతానం లేకపోవడంతో,

పరమశివుని ప్రార్థించగా, శివుడు ప్రత్యక్షమై, నిండునూరేళ్ళు జీవించే మూరు?డైన పిల్లవాడు కావాలో, 16 సంవత్సరాలు మాత్రమే జీవించే సకల విద్యాసంపన్నుడు, గుణవంతుడైన బాలుడు కావాలో కోరుకోమన్నాడు. మృకండ మహర్షి దంపతులు గుణవంతుడైన 16 ఏళ్ళు జీవించే పిల్లవాడే కావాలని కోరుకున్నారు. దీనితో వారికి మార్కండేయుడు జన్మించాడు. చిన్నవయస్సులోనే కుమారుడు దూరమవుతాడనే వేదన మృకండ మహర్షి దంపతులకు మార్కండేయుడు పుట్టినప్పటినుండే మొదలైంది. మార్కండేయుడ్నున సముపార్జన కొరకు అరణ్యాలకు వెళ్ళి 16వ ఏట వరకు దీక్షలో ఉన్నాడు. ఆయుష్షు చివరి గడియల్లో యమధర్మరాజు వచ్చి యమపాశాన్ని మార్కండేయుని మీదకు వదలడంతో భయంతో మార్కండేయుడు శివలింగాన్ని ఆలింగనం చేసుకున్నాడు. పరమశివుడు ప్రత్యక్షమై యముని మీద ఆగ్రహించాడు. మార్కండేయుడికి శివుడు ఓ వరం ఇస్తాడు. "ఎంతకాలం గడిచినా నీకు 16 సంవత్సరాల వయసే ఉంటుంది. సృష్టిలో నువ్వు 'చిరంజీవి' గా వెలుగొందుతావు" అని అభయమిచ్చాడు. ఈ ఘట్టం తమిళనాడులోని తిరుక్కడయూర్ అనే ప్రాంతంలో జరిగిందని ఓ నమ్మకం. కార్తీక మాసంలో ఈ ఆలయంలో విశేషమైన పూజలు జరుగుతాయి. మార్కండేయుడు అప్పటి నుంచి చిరంజీవిగా ఉండటమే కాకుండా, అష్టాదశ పురాణాలలో ఒకటైన %-%మార్కండేయ పురాణం'ని కూడా రాశాడు. హిందూ మతంలోని 18 పురాణాలలో ఇది ఒకటి.

%ళ4:15 ్రావీ, 7/15/2025ది% కర్నూలు బ్యూరో పల్లెవెలుగు: మార్కండేయుడి భార్య అగ్నిదేవుని పుత్రిక దూమ్రావతి. ఆ దంపతుల కుమారుడు భావనాఋషి. భావనాఋషి సూర్యభగవానుడి కుమార్తెలైన ప్రసన్నవతి, భద్రావతిలను వివాహం చేసుకున్నాడు. వారికి 101 మంది కుమారులు. ఆ కుమారులు పద్మం నారతో వస్త్రాలను తయారు చేసే వృత్తిని ఎన్నుకొని పద్మశాలీయుల 101 గోత్రాలకు, గోత్ర పురుషులయ్యారు. పద్మశాలీ కులానికి చెందిన పరబ్రహ్మమూర్తి తన కులస్థులను 101 గోత్రాలతో, 8 శాఖలుగా విడదీసి 4 మఠాలు స్థాపించి, వాటికి గురువులను నియమించాడు. ఎటుచూచినా పద్మశాలీయులు ఋషి వంశానికి చెందిన వారు. దైవాంశసంభూతులు. వస్త్ర ఉత్పత్తిని పవిత్రమైన చేతివృత్తిగా చేపట్టి మానవునికి అవసరమైన వస్త్రాలు నేసి, మానవ నాగరికతకు, సంస్కృతికి బాటలు వేసిన వస్త్ర నిర్మాతలు పద్మశాలీయులు. ఊహాశక్తి, అంచనాశక్తి, క్రియాశక్తి, సాంకేతిక శక్తి, కళాత్మకశక్తి, జ్ఞాపక శక్తి, ఓర్పు, నేర్పు, కూర్పువంటి సద్గుణ సంపన్నులు పద్మశాలీయులు. పద్మశాలీయులు భృగువంశ బ్రాహ్మణులు. వేద శాఖలో వీరు ఋగ్వేద బ్రాహ్మణులు. పద్మశాలీయుల్లో తొలి నుంచి శాఖాహారులుగా ఉన్నవారు ఉన్నారు. వీరి ఆచార వ్యవహారాల్లో ఆర్య, ద్రవిడ సంస్కృతులు కనిపిస్తాయి. పద్మశాలీయులకు ఉపనయన సంస్కారం, జంధ్య ధారణ ఉంది. మన వ్యవస్థలో ఈ జంధ్య ధారణ సాంప్రదాయం పద్మశాలీయులు, బ్రాహ్మణులు, వైశ్యులు, విశ్వబ్రాహ్మణులు, నాయీ

**కర్నూలు బ్యూరో పల్లెవెలుగు: బ్రాహ్మణులు అయిదు కులాలకు మాత్రమే ఉంటుంది.** ఆధునికంగా పరిశీలిస్తే, పద్మశాలి అనేది భారతదేశంలో ఒక సామాజిక వర్గం. అత్యంత నైపుణ్యంతో చేనేత వస్త్రాలను తయారు చేసే ఓ గొప్ప వృత్తి వారిది. పురాణాలు కాకుండా, మన దేశంలో పురాతన, ఆధునిక సామాజిక కుల వ్యవస్థలను పరిశీలించినా వృత్తులవారీగా కులాలు ఏర్పడ్డాయి. బ్రాహ్మణులు దైవ కార్యాలతోపాటు విద్యా సంపన్నులుగా ఉండేవారు. విశ్వబ్రాహ్మణులు విగ్రహాలు, ఆభరణాలు, వడ్రంగం .. వంటి పనులు చేయడంలో ఎంతో నైపుణ్యత కలిగి ఉంటారు. వారిది కూడా చాలా సునిశితమైన పని. నాయీ బ్రాహ్మణులు మంగలి వృత్తితోపాటు దైవ కార్యాలలో, శు భకార్యాలలో మంగళ వాయిద్యాలు వాయిస్తుంటారు. వైశ్యులు వ్యాపారమే వృత్తిగా జీవిస్తుంటారు. ఏ వృత్తి ప్రత్యేకత దానిదే. పద్మశాలీయుల చేనేత వృత్తి మహోన్నతమైనది. దేవతల వస్త్రాలతోసహా మానవ జాతి మొత్తానికి అంగ వస్తాలను తయారుచేసే వృత్తి. ప్రపంచ వ్యాప్తంగా చేనేత వృత్తిదారులందరికీ ఈ ఖ్యాతి దక్కుతుంది. ఇది వాస్తవం. అంగా(దేహం)నికి ఆచ్ఛాదన(వస్త్రం)తయారు చేయడం ఒక విశిష్టత అయితే, అత్యంత సన్నని దారాలను పోగుపోగుగా చేతితో నేసి అగ్గిపెట్టెలో అమర్చగల ఆరు గజాల చీరని తయారు చేయడం, ఉంగరంలో దూర్చగల ఏడు మూరల చీరని తయారుచేయడం, దారాలను నేయడంతోపాటు రంగుల దారాలను కావలసిన రీతిలో

## అమర్చి రామాయణ దృశ్యకావ్యాన్ని కూడా ఒక చీరలో రూపొందించగల నైపుణ్యం మరో విశిష్టత.

పద్మశాలి కులానికి చెందిన వారు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, గుజరాత్, ఉత్తరాఖండ్ రాష్ట్రాలతోపాటు ఉత్తరకాశీ జిల్లాలో కూడా ఎక్కువగా ఉన్నారు. మత పరంగా వీరిలో శైవులు, వైష్ణవులు ఉన్నారు. వృత్తులను అనుసరించి కైకాల, కర్ణభక్తులు, సేనాపతులు, తొగట సాలీలుగా విడిపోయారు. గతంలో కేవలం చేనేత వృత్తిలో జీవనం సాగించిన పద్మశాలీయులు ప్రస్తుతం అనేక వృత్తులపై జీవనం గడుపుతున్నారు. భారత రాజ్యాంగం వీరిని ఆర్థికంగా వెనుకబడిన తరగతులుగా పరగణించి ఓబీసీగా వర్గీకరించింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో పద్మశాలీయులు వెనుకబడిన తరగతులు బీసీ-బి విభాగంలో ఉన్నారు. పద్మశాలీయుల్లో రాజకీయ అనుభవం కలిగిన తలపండిన పెద్దలు ఏ ఇద్దరోముగ్గరో తప్ప పెద్దగా చెప్పుకోదగిన సమర్థవంతమైన నాయకులు లేకపోవటం దురదృష్టకరం. ఆ ఉన్నవారు కూడా యువతకు చేయూతనివ్వడంలేదు. వారిని ప్రోత్సహించడంలేదు. మనలో శక్తి సామర్థ్యాలకు, నైపుణ్యానికి కొదవలేదు, కానీ వాటిని సంఘటిత శక్తిగా మలచలేకపోతున్నాం. అదే పెద్దలోపం. నాయకత్వమనేది ఒక్క రోజులో వచ్చేది కాదు. అలాగే, ఒక వ్యక్తి రాజకీయ నాయకుడిగా గుర్తింపు పొందడానికి కొంత కాలంపాటు జనంతో అన్నివిధాలా మమేకమవ్వాలి. అప్పుడే నాయకుడిగా ఎదుగుతాడు. మన యువత విద్య, సాంకేతిక రంగాల్లో దూసుకువెళు తున్నారు. దేశవిదేశాల్లో మంచి పేరు అన్ని కులాల వారు, మతాల వారు సఖ్యతగా ఉంటారు. మనకి సహకరిస్తుంటారు. దీనిని మనం అన్ని అంశాలలో అంటే రాజకీయంగా, విద్య, వ్యాపార పరంగా... ఉపయోగించుకోవాలి. ఎన్నికల్లో మనం గెలిచే అవకాశం ఉన్న ప్రాంతాలలో కూడా రాజకీయ పార్టీలు మనకు టిక్కెట్లు ఇవ్వడంలేదు. రాజకీయంగా ఆయా పార్టీలకు ఉండే అనుమానాలు వాటికి ఉంటాయి. మనం ఐక్యతతో కలిసికట్టుగా ఉండి, మన బలాన్ని నిరూపించుకోవాలి. ఆ పార్టీలే పిలిచి మరీ టిక్కెట్ ఇస్తాయి. ఆ స్థాయిలో మనం ఐక్యతను చాటుకోవాలి. చేనేత వృత్తికి గతంలో గొప్ప గౌరవం దక్కేది. ఈ వృత్తిపై ఆధారపడిన పద్మశాలీయులకు ఎంతో గౌరవం ఉండేది. ప్రస్తుతం మరమగ్గాలు, మిల్లులు రావడంతో, చేనేత వస్త్రాలు వాటితో పోటీ పడటం అసాధ్యం అయింది. దీంతో, చాలా మంది ఉపాధి కోల్పోయారు. వేరే పనులు చేయలేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకున్నారు. అయినప్పటికీ, చేనేత వస్త్రాలకు ఉన్న విలువ తగ్గలేదు. ఇప్పటికీ ప్రపంచ వ్యాప్తంగా చేనేత వస్త్రాలకు ప్రత్యేక గుర్తింపు ఉంది. ఆరోగ్య రీత్యా చేనేత వస్త్రాలు ఉత్తమమైనవిగా తేల్చారు. అందువల్ల చాలా మంది చేనేత వస్త్రాలపట్ల మక్కువ చూపుతున్నారు. అయితే, మిల్లు వస్త్రంతో పోల్చితే, చేనేత వస్త్రాల ధర ఎక్కువ. దాంతో, సంపన్న వర్గాలు మాత్రమే చేనేత వస్త్రాలను కొనుగోలు చేస్తున్నారు.

## పద్మశాలి కులంలో అత్యంత ప్రతిభావంతులు

నిపుణులకు కొదవలేదు. ఇప్పటికీ చేనేతలో అనేక అద్భుతాలు సృష్టిస్తున్నారు. మనిషి జీవించినంత కాలం చేనేతకు విలువ ఉంటుంది. చేనేతకు డోకాలేదు. ఎక్కడైతే చేనేత రంగం బలహీనపడిందో అక్కడ, ఆయా ప్రాంతాలలో అనువైన ఇతర లాభసాటి రంగాలవైపు మనవారు మళ్లాలి. ఆయా రంగాల్లో కూడా దూసుకుపోవాలి. విప్లవం అంటే ఇదే. మన వృత్తి, జీవన శైలిలో విప్లవాత్మక మార్పులు రావాలి. చేనేత రంగం దెబ్బతిన్న తర్వాత మంగళగిరిలో చేనేత కార్మికులు, వారి పిల్లలు ఇతర రంగాలలో స్థిరపడ్డారు. కొందరు ఉన్నత చదువులు చదివితే, ఎక్కువ మంది గోల్డ్ వర్కర్లుగా స్థిరపడ్డారు. ఆర్థికంగా కాస్త పుంజుకున్నారు. ఒక్క మంగళగిరిలోనే పది వేల మంది పద్మశాలీయులు గోల్డ్ వర్కర్లుగా స్థిరపడ్డారు. పద్మశాలి సంఘం తరఫున ఏడాదికి ఒకటి, రెండు సార్లు యువతకు రాజకీయ, వ్యాపార, ఇతర రంగాల్లో ప్రముఖుల చేత శిక్షణా తరగతులు నిర్వహించాలి. ఒక్కోసారి ఒక్కో ప్రాంతంలో ఈ శిక్షణా తరగతులు ఏర్పాటు చేయాలి. వివిధ రంగాలలో నిష్ణాతులైన వారిచేత ప్రసంగాలు ఇప్పించాలి. ముఖ్యంగా చదువు, రాజకీయం, వ్యాపారం... వంటి అంశాలలో ఎలా ఎదగాలో నేర్పాలి. వాస్తవ ప్రపంచంలో తలెత్తే ప్రశ్నలకు సమాధానాలు చెప్పాలి. వారిలో కొత్త ఆలోచనలు రేకెత్తించాలి. ఉత్సాహం నింపాలి.





పద్మశాలి నాగేంద్రుడు
పల్లె వెలుగు కర్నూలు
బ్యూరో
9490974408

# ఆళ్లగడ్డ రోటరీ క్లబ్ నూతన అధ్యక్ష కార్యదర్శులుగా పల్లె సత్యనారాయణ బైసాని రవి ప్రకాష్

## ఈనెల 27వ తేదీన రోటరీ క్లబ్బు అధ్యక్ష కార్యదర్శులుగా ప్రమాణ స్వీకారం

ఆళ్లగడ్డ ప్రతినిధి జులై 20 పల్లె వెలుగు ఆళ్లగడ్డ రోటరీ క్లబ్ నూతన అధ్యక్ష కార్యదర్శ ఆధ్వర్యంలో సమావేశం కాబోయే నూతన రోటరీ క్లబ్ అధ్యక్ష కార్యదర్శు లతో సాధారణ సమావేశం జరిగింది. ఆదివారం నాడు పట్టణంలోని రోటరీ క్లబ్ సమావేశ భవనంలో ఆళ్లగడ్డ రోటరీ క్లబ్ కాబోయే నూతనఅధ్యక్షుడు పల్లె సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి బైసాని రవి ప్రకాష్ సమావేశం నిర్వహించారు. ముందుగా ప్రార్థనాగీతంతో సమావేశం మొదలైంది. అనంతరం రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షులు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు రోటరీ క్లబ్ గవర్నర్ దేవి శెట్టి హరీష్ బాబు, కాబోయే నూతన అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి బైసాని రవి ప్రకాష్ ను అభినందిస్తూ సభ్యులందరికీ పరిచయం చేశారు. అనంతరం దేశవ్యాప్తంగా రోటరీ క్లబ్ చేస్తున్నా సేవలు గురించి వివరించారు అలాగే ఆళ్లగడ్డ రోటరీ క్లబ్ సేవా కార్యక్రమాల గురించి తెలిపారు. నూతన రోటి క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు ఈనెల 27వ తేదీన ప్రమాణస్వీకారం ఉంటుందని ఈ కార్యక్రమానికి రోటరీ గవర్నర్ పెద్దలు హాజరవుతారని దేవి శెట్టి హరీష్ బాబు తెలిపారు అనంతరం రోటరీ క్లబ్ సీనియర్లు మాజీ రోటరీ క్లబ్ అధ్యక్షులు, విశ్రాంతి ప్రిన్సిపాల్ శంకర్ రెడ్డి కాబోయే అధ్యక్ష కార్యదర్శులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ రోటరీ క్లబ్ ప్రహరీ గోడ కొంత శిథిలావస్థలో చేరిందని వెంటనే మరమ్మతులు చేయాలని కోరారు కాబోయేనూతన అధ్యక్ష కార్యదర్శులు పల్లె సత్యనారాయణ, బైసాని రవి రోటరీ క్లబ్ కు సంబంధించిన సేవా కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. అలాగే సీనియర్లు ప్రధానోపాధ్యాయులు రామచంద్రారెడ్డి, కాబోయే అధ్యక్ష కార్యదర్శులకు శుభాకాంక్షలు తెలిపారు. రోటరీ క్లబ్ సేవా కార్యక్రమాల గురించి తెలిపారు. రోటరీ మాజీ అధ్యక్షులు ప్రముఖ పారిశ్రామికవేత్త టీఎంసీ వేణుగోపాల్, కాబోయే నూతనరోటరీ క్లబ్బు అధ్యక్ష కార్యదర్శులకు అభినందనలు తెలిపారు. రోటరీ క్లబ్ విశిష్టతను గురించి తెలిపారు. మాజీ అధ్యక్షులు శబరీష్ సత్యం అధ్యక్ష కార్యదర్శులకు శుభాకాంక్షలు తెలిపారు. రోటరీ క్లబ్ సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ కాబోయే నూతన అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ రోటరీ క్లబ్ సేవ కార్యక్రమాలలో గతంలో చేసిన క్లబ్ అధ్యక్షులు అందరి మార్గంలోనే తాము కూడా పైనిస్తామని రోటరీ క్లబ్ సభ్యుల సూచనలు సలహాలను తీసుకొని ఆళ్లగడ్డ రోటరీ క్లబ్బును ముందుకు తీసుకెళ్తామని, అలాగే రోటరీ భవనం ప్రహరీ గోడ కొంత శిథిలావస్థలో ఉందని సభ్యుల సూచనల ప్రకారము వెంటనే మరమ్మతులు చేయిస్తామని వారు హామీఇచ్చిన. వెంటనే స్పందించి ప్రహరి గోడకు సంబంధించిన



కాంట్రాక్టర్ వెంటనే రప్పించి ప్రహరి గోడ మరమ్మతులు చేయాలని తెలిపారు. రోటరీ క్లబ్ సీనియర్లు బ్యాంకు బాలిరెడ్డి విశ్రాంతిబ్యాంకు మేనేజర్ సుబ్బారెడ్డి, పేరూరు విజయ్ కుమార్, సీనియర్ న్యాయవాది సుబ్బారెడ్డి, రత్నరాజు, మా టీవీ ప్రసాద్, కాబోయే అధ్యక్ష కార్యదర్శులను అభినందించారు, అలాగే ఈనెల 27వ తేదీన ఆళ్లగడ్డ రోటరీ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు ప్రమాణ స్వీకారం ఉంటుందని రోటరీ క్లబ్ సభ్యులందరూ తప్పక హాజరుకావాలని వారు కోరారు ఈ సందర్భంగా రోటరీసభ్యులందరూ నూతన అధ్యక్ష కార్యదర్శులను ప్రత్యేకంగా అభినందించారు.

# మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోండి

**నేడు (సోమవారం) కలెక్టరేట్ లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీ ఆర్ఎస్ ) నిర్వహణ**

**సోమవారం ఉదయం 10.00 గంటల నుండి మ.1.30 గంటల వరకు పిజిఆర్ఎస్**

**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**

**భీమవరం:చీఫ్ బ్యూరో జూలై 20, పల్లె వెలుగు** ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఇప్పటికే ప్రారంభించిన మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పిలుపునిచ్చారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీర్స్) ను ఈ సోమవారం కలెక్టరేట్ లో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి లి%వీవవనిశీఖిఎ. ఖజూ.స్త్రశీజ.అఅ% వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చును. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీర్స్)" అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు డివిజన్, మండల, మున్సిపల్ స్థాయిలో కూడా నిర్వహిస్తామన్నారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని డివిజన్, మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో కూడా సమర్పించుకోవచ్చునన్నారు ప్రజలు ఈ విషయాన్ని గుర్తించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు



# దివ్యాంగులకు అండగా కూటమి ప్రభుత్వం





**రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**

**దివ్యాంగులకు ఉపకరణాలు పంపిణీ చేసిన మంత్రి**

**అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఇల్లు స్థలాలు మంజూరు**

**ప్రజల అవసరాలు తీర్చడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది**

**ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ శత శాతం అమలు చేసాం**

**టెక్కలి చీఫ్ బ్యూరో జులై 20 పల్లె వెలుగు** దివ్యాంగుల సంక్షేమాన్ని కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటున్నట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. ఆదివారం టెక్కలి ఎంపీడీవో కార్యాలయంలో దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దివ్యాంగుల జీవితాలను సులభతరం చేయడానికి ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తోందని చెప్పారు. బ్యాటరీ మూడు చక్రాల వాహనాలు, వినికిడి యంత్రాలు, కృత్రిమ కాళ్లు వంటి ఉపకరణాల కోసం సుమారు రూ.3.50 కోట్ల నిధులను ఎయిర్పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సి ఎస్ ఆర్) కింద కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు మంజూరు చేయడం హర్షణీయమని ఆయన అభినందించారు. టెక్కలి డివిజన్‌లోని ఆల్ ఇన్ కో సంస్థ తయారు చేసిన రూ.73 లక్షల విలువైన 352 ఉపకరణాలను దివ్యాంగులకు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఏ రాష్ట్రంలో లేనివిధంగా దివ్యాంగుల పింఛన్‌ను రూ.500 నుంచి రూ.6000కు పెంచిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని పేర్కొన్నారు. కిడ్నీ, లివర్ వంటి దీర్ఘకాలిక వ్యాధులతో మంచాన పడిన వారికి రూ.15,000 పింఛన్ అందజేస్తున్నామని గుర్తు చేశారు. జిల్లాలో దివ్యాంగుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతూ మోటార్ వాహనాలను అందించిన ఘనత కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుకే దక్కుతుందని మంత్రి తెలిపారు. అర్హులైన ప్రతి దివ్యాంగుడికి అవసరమైన ఉపకరణాలను అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ఇంకా అర్హులు మిగిలి ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. నకిలీ వికలాంగ ధ్రువపత్రాలు సృష్టించి పింఛన్లు పొందడం వల్ల నిజంగా అంగవైకల్యం కలిగిన వారికి అన్యాయం జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. సదరన్ ద్వారా పంపిణీ చేసిన వికలాంగ ధ్రువపత్రాలను సమీక్షించి, అర్హులైన వారి జాబితాను సచివాలయాల్లో ప్రదర్శించనున్నట్లు తెలిపారు. కార్యక్రమం అనంతరం దివ్యాంగులకు వినికిడి యంత్రాలు, మూడు చక్రాల వాహనాలను మంత్రి చేతుల మీదుగా పంపిణీ చేశారు.

**ఇళ్ల స్థలాల పంపిణీకి లేఅవుట్లు సిద్ధం చేయండి**

**అధికారులను ఆదేశించిన మంత్రి** అంజనాపురంలో స్థల పరిశీలన చేసిన మంత్రి పేదలకు ఇళ్ల స్థలాల పంపిణీకి అనువైన స్థలాన్ని గుర్తించి గృహ నిర్మాణాల లేఅవుట్లను సిద్ధం చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు రెవెన్యూ అధికారులను ఆదేశించారు. శ్రీనివాస్ నగర్ లోని అంచనా వ్యయం రూ.27 లక్షలతో నిర్మించనున్న సిమెంట్ రోడ్లు, కాలువలకు, ఎన్ హెచ్ 16 నుండి అంజనాపురం మీదుగా సవర గోపాలపురం వరకు రూ. 1.98 లక్షలతో నిర్మించనున్న రహదారులకు ఆదివారం శంకుస్థాపన చేశారు. అనంతరం టెక్కలి మండలం అంజనాపురంలో పేదలకు ఇళ్ల స్థలాల పంపిణీకి అవసరమైన భూమిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్క పేదలకు ఇల్లు నిర్మించాలన్నదే ప్రభుత్వ ఆశయమని అన్నారు . అంజనా పురంలో అందుబాటులో ఉన్న స్థలాన్ని పేదలకు మూడు సెంట్లు చొప్పున ఇళ్లస్థలాలు పంపిణీకి అనుగుణంగా లేఅవుట్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా టెక్కలి చేరి వీధి సమీపంలో నాలుగు ఎకరాలు సేకరించి లేఅవుట్లు నిర్మాణం ద్వారా అర్హులైన పేదలకు మాత్రమే ఇండ్ల స్థలాలు పంపిణీకి చర్యలు చేపట్టాలని ఆర్డిఓ ఎం కృష్ణమూర్తినీ ఆదేశించారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించలేదు గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా గ్రామాల్లో ఐదేళ్లపాటు కనీసం మౌలిక వసతులు కల్పించలేదని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు గారు పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం టెక్కలి మండలం ఆంజనేయ పురంలో గ్రామంలో సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో చేసిన అభివృద్ధి సంక్షేమం వివరించారు. గతంలో తాను మంత్రి గా ఉన్నప్పుడు రహదారులు మంజూరు చేశానని ప్రభుత్వం మారడంతోఐదేళ్లపాటు వాటిని పూర్తి చేయకుండా వదిలేసారని ఆరోపించారు.రైతుల ప్రయోజనం కోసం లిఫ్ట్ ఇరిగేషన్ మంజూరు చేసిన వాటిని కూడా ఐదేళ్లపాటు పట్టించుకోలేదని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. గ్రామాల్లో పర్యటించి సమస్యలు గుర్తించివాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని వెల్లడించారు. వారికున్నటువంటి ఒక ఛానల్, పత్రికలో అసత్యలు రాస్తున్నారని మండిపడ్డారు. ఈ నెలలోనే వితంతు పింఛన్లు అందిస్తామని వెల్లడించారు.కార్యక్రమంలో తెదేపా ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ, ఇంచార్జ్ జిల్లా దివ్యాంగుల సంక్షేమ సహాయ సంచాలకులు ఎల్.వి. ఎన్.శ్రీధర్ రాజా, ఆర్డీవో ఎం.కృష్ణ మూర్తి, డబ్ల్యూ ఎస్ ఇంజనీరింగ్ అధికారి ఎస్.రామ కృష్ణ, ఎంపిడిఓ ఫణీంద్ర కుమార్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, తదితరులు, పాల్గొన్నారు.





# త్వరలో నిరుద్యోగ ఎస్సీ,ఎస్టీ యువతకు అంబేద్కర్ స్టడీ సర్కిల్స్ ద్వారా పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ

**మంత్రి డా.డోలా బాల వీరాంజనేయస్వామి**

**అమరావతిచీఫ్ బ్యూరో, జూలై 20:పల్లె వెలుగు** డా.బి.ఆర్.అంబేద్కర్ స్టడీ సర్కిల్ కేంద్రాల ద్వారా పోటీ పరీక్షల కోసం నిరుద్యోగ ఎస్సీ,ఎస్టీ యువతకు ఉచిత శిక్షణ కార్యక్రమం త్వరలో ప్రారంభిస్తామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా బాల వీరాంజనేయస్వామి ఆదివారం నాడు విడుదల చేసిన ఓ పత్రిక ప్రకటనలో తెలిపారు. ఇందుకు సంబంధించి ఆ శాఖ ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేశామని మంత్రి తెలిపారు. రాష్ట్రంలోని విజయవాడ, విశాఖపట్నం,తిరుపతి కేంద్రాలుగా బ్యాంక్ పివో , స్టాఫ్ సెలక్షన్ కమిషన్ (ఎస్ఎస్సి), రైల్వే రిక్రూట్మెంట్ ( ఆర్ఆర్బి ) పోటీ పరీక్షలకు శిక్షణ ఇస్తామన్నారు. ఈ శిక్షణ కోసం అభ్యర్థుల నుంచి త్వరలో దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ ఎస్సి,ఎస్టీ యువత వినియోగించుకోవాలని మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి సూచించారు.

# ఆలమూరు మార్కెట్ కమిటీ చైర్మన్, సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారు....



**కొత్తపేటచీఫ్ బ్యూరో జూలై 20పల్లె వెలుగు** అతిరథ, మహారథుల సమక్షంలో ఆదివారం జరిగిన ఆలమూరు మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పాల్గొన్నారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ముఖ్య అతిథిగా పాల్గొన్న ఈ కార్యక్రమంలో ఆలమూరు మార్కెట్ కమిటీ చైర్మన్ గా కొత్తపల్లి వెంకటలక్ష్మి, వైస్ చైర్మన్ గా కేతా రాంబాబు, సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వారికి అభినందనలు తెలిపారు. అందరికీ అందుబాటులో ఉంటూ తగిన సేవలు అందించాలని సూచించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డి సుబ్రహ్మణ్యం, కొత్తపేట జనసేన ఇంచార్జ్ బండారు శ్రీనివాస్,జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు రెడ్డి అనంత కుమారి,బి జె పి నియోజకవర్గ ఇంచార్జి అయినవిల్లి సత్తిబాబు గౌడ్,మాజీ డిసిఎంఎస్ చైర్మన్ కేవీ సత్యనారాయణ రెడ్డి, తెలుగుదేశం రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి ఆకుల రామకృష్ణ, రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ కేతా శ్రీనివాస్, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ మిద్దె ఆదినారాయణ, క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ చిలువూరి సతీష్ రాజు,సెంట్రల్ డెల్టా ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ కరుటూరి నరసింహారావు, కొత్తపేట రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వంటిపల్లి పాపారావు, తెలుగుదేశం మండల అధ్యక్షుడు ఈదల సత్తిబాబు, ఆలమూరు జనసేన మండల అధ్యక్షుడు సూరపురెడ్డి సత్య తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.





# సినిమా తరహాలో నకిలీ సీబీఐ దాడులు... బంధువుకే టోకరా!

**ఢిల్లీ చీఫ్ బ్యూరో జులై 20 పల్లె వెలుగు** ఢిల్లీలో ఘటన

సీబీఐ అధికారులుగా నటించి బంధువు ఇంట్లోంచి రూ.3 లక్షల నగదు, ఆభరణాల దోపిడీ నిందితుల్లో ఒకరు 22 ఏళ్ల యువతి ఢిల్లీలోని వజీరాబాద్‌లో నకిలీ సీబీఐ అధికారులుగా నటించి బంధువు ఇంట్లోంచి రూ. 3 లక్షల నగదు, ఆభరణాలను దోచుకున్న ఓ మహిళా ట్యూటర్‌తో పాటు ఆమె ఇద్దరు సహచరులను ఢిల్లీ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ ఘటన జులై 10న సాయంత్రం 7:30 గంటల సమయంలో జరిగింది. అరెస్ట్ అయిన వారిలో 22 ఏళ్ల యువతి (కరవాల్ నగర్ నివాసి), కేశవ్ ప్రసాద్ (28), వివేక్ సింగ్ (20) ఉన్నారు. వీరు ఇస్రత్ జమీల్ అనే బంధువు ఇంటిని లక్ష్యంగా చేసుకొని, "ఓఖ్లా బ్రాంచ్ నుంచి వచ్చిన సీబీఐ అధికారులం" అని చెప్పి ఇంట్లో సోదాలు చేశారు.

ఇస్రత్ జమీల్ సీజర్ మెమో కోరగా, నిందితులు ఆమె కుమార్తె నోట్‌బుక్‌లో నకిలీ పేర్లతో సంతకాలు చేసి, ఆభరణాలు, నగదు తీసుకుని పరారయ్యారు. ఇస్రత్‌కు అనుమానం రావడంతో పోలీసులను సంప్రదించగా, వారు వచ్చేలోపు నిందితులు పరారయ్యారు. వజీరాబాద్ పోలీసులు మోసం, దొంగతనం, హాని కలిగించేందుకు సన్నాహాలు చేసినట్లు భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) కింద కేసు నమోదు చేశారు. జులై 18న మహిళ, కేశవ్ ప్రసాద్‌లను మస్సూరీలో, వివేక్ సింగ్‌ను హరిద్వార్ లో అరెస్ట్ చేశారు.పోలీసుల వివరణ ప్రకారం, నిందితులు ఇంట్లోని అల్మరా లాక్‌ను బద్దలు కొట్టి, బంగారు, వెండి ఆభరణాలతో పాటు రూ. 3 లక్షల నగదును తీసుకున్నారు.

దర్యాప్తులో భాగంగా రూ. 1.75 లక్షల నగదు, 29 బంగారు/వెండి ఆభరణాలు, నేరంలో ఉపయోగించిన మోటార్‌సైకిల్, నిందితులు ధరించిన బట్టలను స్వాధీనం చేసుకున్నారు.

ఈ ఘటన సినిమాల్లో చూపించే దొంగతనాలను తలపించిందని, నిందితులు బాలీవుడ్ చిత్రం 'రైడ్' నుంచి స్ఫూర్తి పొంది ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు

# చిన్న పిల్లలతో ప్రయాణిస్తూ ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘిస్తే రెట్టింపు జరిమానా!

**కొత్త ట్రాఫిక్ నిబంధన తీసుకువచ్చిన కేంద్రం**

**18 ఏళ్ల కంటే తక్కువ వయసున్న పిల్లలతో ప్రయాణిస్తూ ఉల్లంఘనలకు పాల్పడితే డబుల్ ఫైన్**

**రోడ్డు భద్రతను మెరుగుపరిచే లక్ష్యంతో కేంద్రం చర్యలు**

రోడ్డు భద్రతను మెరుగుపరిచే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం కొత్త ట్రాఫిక్ నిబంధనను తీసుకువచ్చింది.. 18 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలు వాహనంలో ఉన్నప్పుడు ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘిస్తే, రెట్టింపు జరిమానా విధించనున్నారు. ఈ నిబంధన జులై 20 నుంచి అమల్లోకి వచ్చింది. ఈ కొత్త రూల్ ప్రకారం, పిల్లల భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ, డ్రైవర్లు మరింత జాగ్రత్తగా వాహనాలు నడపాలని అధికారులు సూచిస్తున్నారు. సీట్ బెల్ట్ ధరించకపోవడం, స్పీడ్ లిమిట్ దాటడం, లేదా ట్రాఫిక్ సిగ్నల్స్ ఉల్లంఘించడం వంటి నియమ ఉల్లంఘనలకు సాధారణ జరిమానాతో పాటు అదనంగా రెట్టింపు జరిమానా విధించబడుతుంది. ఉదాహరణకు, సాధారణంగా రూ.1000 జరిమానా ఉండే ఉల్లంఘనకు, పిల్లలు వాహనంలో ఉంటే రూ.2000 జరిమానా చెల్లించాల్సి ఉంటుంది.ఈ చర్య ద్వారా రోడ్డు ప్రమాదాలను తగ్గించడం, ముఖ్యంగా పిల్లల భద్రతను కాపాడడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు రవాణా శాఖ అధికారులు తెలిపారు. డ్రైవర్లు ఈ నిబంధనను గమనించి, ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని అధికారులు కోరారు.



# కామేశ్వరీ అమ్మవారికి ఆషాఢమాసపు పుట్టింటి పట్టుచీర





**మహానంది జూలై 20 పల్లె వెలుగు** ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన శ్రీ బాలాజీ సేవా ట్రస్ట్ వారు శ్రీ కామేశ్వరీ అమ్మవారికి ఆషాఢమాసపు పుట్టింటి పట్టుచీర కార్యక్రమాన్ని వందలాది మంది భక్తులతో కోలాహలంగా నిర్వహించారు. ముందుగా గరుడనంది వద్ద ప్రారంభమైన ఈ శోభాయాత్రను మహానంది దేవస్థానం ఈవో ఎన్. శ్రీనివాసరెడ్డి గారు జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం కోలాటాలు, భజనలు నృత్యాలతో నాలుగు మాడవీధుల్లో యాత్రను నిర్వహించి అమ్మవారికి స్వామి వారికి పట్టువస్త్రాలు అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ట్రస్ట్ వ్యవస్థాపకులు వేమిరెడ్డి ధనుంజయ రెడ్డి, అధ్యక్షుడు శ్రీకాంత్, ఆర్గనైజర్ శివమ్మ, లీలా పరమేశ్వరి దేవి, అమరావతి, శ్యామల సుశీలమ్మ, బుల్లెట్ రాముడు మొదలగువారు పర్యవేక్షణలో నిర్వహించారు.



## మహిళా సంఘాలకు వేం చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఫర్నిచర్ అందజేస్తాం. మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి



**కేసముద్రం, జులై 20( పల్లె వెలుగు ):** కేసముద్రం మండలం కల్వల గ్రామంలో ఆదివారం అన్నారం, కల్వల గ్రామాలకు చెందిన డ్వాక్రా మహిళలకు వేం చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఫర్నిచర్ ను అందజేశారు. కల్వల గ్రామంలోని పాత గ్రామ పంచాయతీ భవనంలో నిర్వహించిన కార్యక్రమంలో కేసముద్రం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి మాట్లాడుతూ భవిష్యత్తులో మహిళలకు కావలసిన వసతులు, సదుపాయాలను కూడా వేం ట్రస్ట్ ద్వారా అందిస్తామని తెలిపారు.



# జారిపోయిన బతుకమ్మను సామాజిక మాధ్యమాల్లో పదే పదే చూపిస్తూ విమర్శించడం సిగ్గు చేటు.

## ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ రేగా కళ్యాణి

**ములుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు ) జూలై 20 :** పూల బతుకమ్మకు, కూరగాయల బతుకమ్మకు తేడా తెలియని మూర్ఖులు కొందరు బి.ఆర్.ఎస్.పార్టీ నాయకులని ఎద్దేవ చేసిన ములుగు మార్కెట్ కమిటి చైర్మన్ రేగ కళ్యాణి మాట్లాడుతూ....ఇందిరా మహిళా శక్తి సంబరాల సందర్భంగా మహిళా సంఘాల మహిళలు కూరగాయలతో అప్పటికప్పుడు బతుకమ్మను పేర్చారు...కూరగాయల బతుకమ్మను ఎత్తుకోగానే పెద్ద ఎత్తున జనం సీతక్క దగ్గరికి రావడంతో చిన్నపాటి తోపులాట జరిగి కూరగాయల బతుకమ్మ జారిపోవడం జరిగింది. జారిపోయిన బతుకమ్మను లక్ష్యంగా చేసుకుని సీతక్క ని సామాజిక మాధ్యమాల్లో పదే పదే చూపిస్తూ విమర్శించడం రాజకీయ నాయకుల లక్షణం కాదని ఏక కళ్యాణి ఉన్నారు సీతక్క తెలంగాణ బిడ్డ, ఆదివాసీ బిడ్డగా అన్యాయాలను ప్రశ్నించిన ప్రజా గొంతుక...సీతక్క తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన దగ్గరి నుండి బతుకమ్మ ఆడలేదు, తన చిన్నప్పటి నుండి బతుకమ్మ ఆడింది... తెలంగాణ ప్రాంతంలో ఎప్పటినుండో బతుకమ్మ సంప్రదాయం ఉంది.. తెలంగాణ గడ్డ మీద పుట్టిన ప్రతి ఆడబిడ్డ బతుకమ్మ పండుగ చేసుకుంటది... అంతేకాని కల్వకుంట్ల కవితక్క జాగృతి ఏర్పాటు చేసిన దగ్గరి నుండి బతుకమ్మ ఆడినట్టు చెప్పడం నిజంగా మన తెలంగాణ ఆడబిడ్డలను అవమానించినట్టే... అయిన ప్రజా క్షేత్రంలో ప్రతిపక్ష నాయకులు తమ పాత్ర పోషించకుండా, విమర్శల మీదనే వారు ధ్యాస పెట్టడం దారుణం...లి ప్రజా గొంతుకగా ఉండాల్సిన ప్రతిపక్షం, అధికార పార్టీ నేతలను విమర్శించడమే లక్ష్యంగా చేసుకోవడం నీచాతి, నీచం. పూల బతుకమ్మకు కూరగాయల బతుకమ్మకు తేడా తెలియని కొందరు ప్రతిపక్ష నేతలు విమర్శించడం సరైన పద్ధతి కాదు. పూల బతుకమ్మకు మరియు కూరగాయల బతుకమ్మకు తేడాలు అయిన తెలుసుకోండి... ప్రజా క్షేత్రంలో ప్రజా సమస్యలపై కొట్లాడితే విలువలు ఉంటాయి. అంతే కానీ ప్రతి చిన్న విషయాన్ని విమర్శించడం అవమానకరం. లిక్కర్ స్కాంలో జైలుకు వెళ్లొచ్చిన నేతల కన్నా సీతక్క గురించి మాట్లాడేటప్పుడు ఆమె చరిత్ర వెనుకకు తిరిగేసి చూసి మాట్లాడండి. మీలాగా తల్లి తండ్రి వేసిన రాజకీయ బిక్ష కాదు అని గుర్తు చేసుకోండి అధికార పార్టీలో ఐదు సంవత్సరాలు అత్యున్నత హోదాలో ఉండి కనీసం ములుగు నియోజకవర్గ అభివృద్ధికి బాటలు వేయకుండా పదవి మత్తులో మునిగి తేలిన వారు కూడా సీతక్క గురించి మాట్లాడడం హాస్యాస్పదం.. సీతక్క నాయకత్వంలో ములుగు అభివృద్ధి లో ముందంజలో ఉండడం ఓర్చుకోలేకనే ప్రతిపక్ష బి ఆర్ ఎస్ నాయకులు అనవసరమైన మాటలు మాట్లాడడం సరికాదని అన్నారు



ములుగు ప్రజలకు తెలుసు. ఇకనైనా సీతక్క లాంటి మహోన్నత నేతను విమర్శించడం మానుకొని, ప్రతిపక్ష నేతగా ఏం చేయాలో ఆ పనుల్లో నిమగ్నమై ఉండాలి అని హితవు పలికారు. ప్రతిదాన్ని భూతద్దంలో చూసే నీచపు మనస్తత్వాన్ని మార్చుకోండి. బి ఆర్ ఎస్ నాయకులకు సూచించారు

# ఉమ్మడి వరంగల్ జిల్లాల మార్కెట్ కమిటి చైర్మన్ల ఫోరం ఎన్నిక

## ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ల ఫోరం జిల్లా ఉపాధ్యక్షురాలిగా ఎన్నికైన ములుగు మార్కెట్ కమిటి చైర్మన్ రేగ కళ్యాణి. ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ల ఫోరం జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన చందుపట్ల రాజిరెడ్డి ...

**ములుగు జిల్లా బ్యూరో( పల్లె వెలుగు ) జూలై 20** ఆదివారం నర్సంపేట మార్కెట్ యార్డు యందు జరిగిన ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ల సదస్సు నిర్వహించగా అట్టి కార్యక్రమానికి ములుగు జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ రేగ కళ్యాణి పాల్గొన్నారు. అనంతరం ఉమ్మడి జిల్లా మార్కెట్ కమిటి చైర్మన్లు అందరూ కలిసి ఒక ఫోరంని సిద్ధం చేసుకోవాలని ఎన్నిక నిర్వహించగా అందులో ఏకగ్రీవంగా పరకాల మార్కెట్ కమిటి చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటి ఫోరం అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. అలాగే ములుగు మార్కెట్ కమిటి చైర్మన్ రేగ కళ్యాణి ఉపాధ్యక్షురాలిగా ఎన్నికయ్యారు. ఉమ్మడి వరంగల్ జిల్లా మార్కెట్ కమిటి చైర్మన్ల ఫోరం కమిటి...

1. చందుపట్ల రాజిరెడ్డి - అధ్యక్షులు
2. రేగ కళ్యాణి - ఉపాధ్యక్షులు
3. రావుల హరీష్ రెడ్డి - ఉపాధ్యక్షులు
4. ఇస్లావత్ సుధాకర్ - ఉపాధ్యక్షులు
5. గంట సంజీవ రెడ్డి - గౌరవ అధ్యక్షులు
6. బనుక శివరాజ్ - ప్రధాన కార్యదర్శి
7. నల్ల ఆండాలు - కార్యదర్శి

ఈ సందర్భముగా ఉమ్మడి వరంగల్ జిల్లా మార్కెట్ కమిటి చైర్మన్ల ఫోరం ఉపాధ్యక్షురాలు రేగ కళ్యాణి మాట్లాడుతూ తనను ఫోరం జిల్లా ఉపాధ్యక్షురాలిగా నియమించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తూ, వరంగల్ జిల్లాలోని అన్ని మార్కెట్ యార్డుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, అలాగే అభివృద్ధి కొరకు ప్రతి ఒకరి సహాయ సహకారాలు మరియు సూచనలు




తీసుకుంటూ మార్కెట్ కమిటీల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపుతానని అన్నారు.

ఈ కార్యక్రమంలో నర్సంపేట చైర్మన్ పాలాయి శ్రీనివాస్ , కేసముద్రం మార్కెట్ చైర్మన్ గంట సంజీవ రెడ్డి , జనగామ చైర్మన్ బానుక శివరాజ్ , చిట్యాల చైర్మన్ గుమ్మడి శ్రీదేవి , ఆత్మకూరు చైర్మన్ బీరం సునంద - సుధాకర్ రెడ్డి , స్టేషన్ ఘనపూర్ చైర్మన్ జూలకుంట్ల లావణ్య , మహబూబాబాద్ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్ నాయక్ , నెక్కొండ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి , కొడకండ్ల చైర్మన్ నల్ల ఆండాలు , పాలకుర్తి చైర్మన్ నల్లనాగుల శ్వేత , తొర్రూరు చైర్మన్ హనుమాండ్ల తిరుపతి రెడ్డి భూపాలపల్లి చైర్మన్ గుంటోజు కృష్ణయ్య , వర్ధన్నపేట చైర్మన్ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## హిందువులు నిధుల కోసం యాచించాల్సిన దుస్థితి ఎందుకు?: బండి సంజయ్

హిందువులు పన్నులు, విద్యుత్ బిల్లులు సకాలంలో చెల్లిస్తూ, ప్రభుత్వ ఖజానాకు ఆదాయాన్ని అందిస్తున్నప్పటికీ, ఆలయాలు మరియు బోనాలు వంటి పండుగల కోసం నిధుల కోసం ప్రతి సంవత్సరం యాచించాల్సిన దుస్థితి ఎందుకని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తే, హిందూ పండుగలు మరియు ఆలయాల కోసం ప్రత్యేక నిధులను కేటాయించి, హిందువులు గర్వించేలా ఉత్సవాలు నిర్వహిస్తామని ఆయన హామీ ఇచ్చారు. హిందూ ఉత్సవాలకు ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు లేకుండా చూస్తామని బండి సంజయ్ స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని ఓల్డ్ సిటీలో భాగ్యలక్ష్మి ఆలయం వద్ద జరిగిన ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ, బండి సంజయ్, గతంలో భయోత్పాతం మరియు జిహాదీ గ్యాంగ్‌ల కారణంగా ఓల్డ్ సిటీ నుంచి వలస వెళ్లిన హిందువులు ఇప్పుడు భయం లేకుండా తిరిగి రావాలని పిలుపునిచ్చారు. "ఓల్డ్ సిటీ అందరిదీ, అందరికీ రక్షణ కల్పించడం ప్రభుత్వ బాధ్యత" అని ఆయన అన్నారు. భాగ్యలక్ష్మి ఆలయం హిందూ పునరుజ్జీవనానికి చిహ్నంగా నిలిచిందని, ఇప్పుడు ఆ ప్రాంతంలో సానుకూల మార్పు కనిపిస్తోందని ఆయన పేర్కొన్నారు.

## కల్తీ మద్యంతో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడి... ఇప్పుడు కక్షసాధింపు అంటారా?: మంత్రి అనగాని

మద్యం కుంభకోణంలో భారీ దోపిడీకి పాల్పడ్డారంటూ మంత్రి అనగాని సత్యప్రసాద్ తీవ్ర విమర్శలు చేశారు. కల్తీ మద్యంతో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడి, ఇప్పుడు అరెస్ట్ చేస్తే కక్ష సాధింపు చర్యలంటారా? అని మండిపడ్డారు. డిజిటల్ చెల్లింపులు లేకుండా వేల కోట్ల రూపాయలను దోచుకున్న వారిని సిట్ అధికారులు విచారణ చేస్తూ నిందితులను ఒక్కొక్కరినీ అరెస్టు చేస్తున్నారని ఆయన తెలిపారు. ఈ కుంభకోణంలో ప్రజలకు, విచారణ అధికారులకు సమాధానం చెప్పకుండా... కక్షసాధింపు అనడం సరికాదని మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా మంత్రి అనగాని వైసీపీ అధినేత జగన్‌పైనా విమర్శలు గుప్పించారు. అధికారంలో ఉన్నప్పుడు హత్యలు, దాడులు, అక్రమ కేసులతో అరాచక పాలన సాగించి, ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తున్నారని ఎద్దేవా చేశారు. మద్యం కుంభకోణంలో నిందితుల ఆస్తుల జప్తుకు విజయవాడ కోర్టు ఇటీవల అనుమతి ఇచ్చిన నేపథ్యంలో, రూ. 32 కోట్ల విలువైన ఆస్తులను సీజ్ చేసేందుకు ఉత్తర్వులు జారీ అయ్యాయని, ఆగస్టు 1లోపు నిందితులకు నోటీసులు ఇవ్వాలని కోర్టు ఆదేశించిందని మంత్రి వెల్లడించారు. ఈ కేసులో దర్యాప్తు ముమ్మరంగా కొనసాగుతోందని, నిందితులను ఎట్టి పరిస్థితుల్లో వదిలిపెట్టబోమని ఆయన స్పష్టం చేశారు.

## అంబర్ పేట మహాకాళి ఆలయాన్ని సందర్శించిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

అంబర్‌పేటలోని శ్రీ మహాకాళి ఆలయంలో జరుగుతున్న బోనాల జాతర సందర్భంగా కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి ఆదివారం ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సమేతంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బోనాల ఉత్సవం శాంతియుతంగా, భక్తిభావంతో జరగాలని ఆకాంక్షించారు. ఆలయ ప్రాంగణంలో భక్తులతో కలిసి ఆయన ఉత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ తో పాటు దేవస్థాన సేవా సమితి సభ్యులు కూడా పాల్గొన్నారు. కిషన్ రెడ్డి ఇవాళ మల్లేపల్లి కట్ట మైసమ్మ ఆలయం, కాచిగూడ నింబోలి అడ్డ మహంకాళి ఆలయం, హిమాయత్ నగర్ విఠలవాడి ముత్యాలమ్మ మహంకాళి ఆలయం, మల్లేపల్లి ఎల్లమ్మ గుడి, కార్వాన్ లోని దర్బార్ మైసమ్మ తల్లి ఆలయం, మెహిదీపట్నం కనకదుర్గ ఆలయాలను సందర్శించారు. షేక్ పేట, ఇంద్రా నగర్, రహమత్ నగర్, యూసుఫ్ గూడ, బేగంపేట, చిలకలగూడ, బుద్ధ నగర్ తదితర ప్రాంతాల్లో జరిగిన బోనాల వేడుకల్లో పాల్గొన్నారు. బోనాల జాతర హైదరాబాద్‌లోని ప్రముఖ ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో ఒకటిగా భావిస్తారు, ఇది భక్తులను ఆకర్షిస్తూ సాంప్రదాయ వైభవంతో జరుగుతోంది.

## క్రికెట్లోకి రాజకీయాలను లాగొద్దు.. భారత్-పాక్ మ్యాచ్ రద్దుపై కేంద్రమంత్రి అథవాలే స్పందన



భారత్-పాకిస్థాన్ మధ్య వరల్డ్ ఛాంపియన్ షిప్ ఆఫ్ లెజెండ్స్ క్రికెట్ మ్యాచ్‌ను రద్దు చేయడంపై కేంద్రమంత్రి రామ్‌దాస్ అథవాలే తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. విదేశాల్లో జరిగే క్రీడా పోటీలను రాజకీయ కారణాలతో రద్దు చేయడం సరికాదని ఆయన అన్నారు. క్రీడలు సౌహార్దాన్ని, ఐక్యతను పెంపొందించే అవకాశంగా ఉండాలని, వాటిని రాజకీయ వివాదాలతో ముడిపెట్టకూడదని ఆయన స్పష్టం చేశారు. ఈ విషయంపై అథవాలే మాట్లాడుతూ, "క్రీడలు రాజకీయాలకు అతీతంగా ఉండాలి. భారత్-పాకిస్థాన్ మ్యాచ్‌ను విదేశాల్లో నిర్వహించేందుకు రాజకీయ ఆటంకాలు సృష్టించడం దురదృష్టకరం" అని పేర్కొన్నారు. మ్యాచ్ భారత్ లో జరిగేట్టయితే ఆలోచించవచ్చు.. కానీ ఈ మ్యాచ్ జరుగుతోంది ఇంగ్లండ్ లో... ఇటువంటి మ్యాచ్‌లు రెండు దేశాల మధ్య సంబంధాలను మెరుగుపరిచే అవకాశంగా ఉపయోగపడాలని ఆయన సూచించారు. ఈ వివాదంపై ఇతర క్రీడా సంఘాలు, అభిమానులు కూడా తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. క్రీడా రంగంలో రాజకీయ జోక్యాన్ని తగ్గించాలని, ఆటగాళ్లకు స్వేచ్ఛగా పోటీపడే అవకాశం కల్పించాలని అథవాలే పిలుపునిచ్చారు.

# తమ ఊరిపై ఎగురుతున్న డ్రోన్లను కర్రలతో తరిమే ప్రయత్నం చేసిన గ్రామస్తులు!

ఉత్తరప్రదేశ్‌లో డ్రోన్ల కదలికలు స్థానికుల్లో భయాందోళనలను రేకెత్తిస్తున్నాయి. బులంద్‌షహర్ జిల్లా జైలు పైన ఒక డ్రోన్ ఎగురుతూ కనిపించడంతో ఈ భయాలు మరింత తీవ్రమయ్యాయి. శుక్రవారం సాయంత్రం జైలు పైన డ్రోన్ ఎగురుతూ కనిపించిన కొన్ని గంటల్లోనే దాని వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. దీంతో పోలీసులు వెంటనే చర్యలు చేపట్టి, డ్రోన్‌ను ఎగరేసిన భూపేంద్ర సింగ్ (25) అనే వ్యక్తిని అరెస్టు చేశారు. అనధికారికంగా డ్రోన్ ఎగరేయడం, ఫోటోగ్రఫీ నిషేధిత ప్రాంతంలో వీడియో తీయడం వంటి ఆరోపణలపై అతడిపై భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్క) సెక్షన్ 223, 351(1), ఐటీ చట్టం, జైలు చట్టం, క్రిమినల్ లా (సవరణ) చట్టం కింద కేసు నమోదు చేశారు. బిజ్నోర్, మొరాదాబాద్, అమ్రోహా వంటి జిల్లాల్లో కూడా రాత్రివేళల్లో 'వింత కాంతులు' కనిపిస్తున్నాయని స్థానికులు చెబుతున్నారు. ఈ డ్రోన్లు దొంగతనాలకు సంబంధించినవి కావచ్చనే అనుమానంతో గ్రామస్తులు రాత్రిపూట గస్తీలు నిర్వహిస్తున్నారు. సియోహారా (బిజ్నోర్)లో గ్రామస్తులు టార్చిలైట్లతో రాత్రంతా కాపలా కాస్తున్నారు. చాజ్లాట్ (మొరాదాబాద్)లో ఒక వ్యక్తి ఆకాశంలోకి కాల్పులు జరిపాడు. బుఖారీపూర్‌లో డ్రోన్ కనిపించిన కొన్ని గంటల్లో ఒక ఈ-రిక్షా బ్యాటరీ మాయమైంది. బిజ్నోర్ ఎస్పీ సంజీవ్ వాజ్‌పేయీ మాట్లాడుతూ, రాత్రి గస్తీలను పెంచామని, స్థానికంగా డ్రోన్‌ల విక్రయాలను గమనిస్తున్నామని వెల్లడించారు. సోషల్ మీడియాలో వీడియోలను పరిశీలిస్తున్నామని తెలిపారు. "కొంతమంది కేవలం కొంటెతనంతో ఇలా డ్రోన్లు ఎగరేస్తుండవచ్చు" అని అన్నారు. కాగా, జైలు ఘటన తప్ప, మరే ఇతర ఘటనలోనూ డ్రోన్ పైలట్లను గుర్తించలేదు,

పల్లె వెలుగు
సోమవారం 21 -7-2025

# ఢిల్లీకి చేరిన పంచాయితీ

**బండి వర్సెస్ ఈటల మాటల యుద్ధం..**
**హైకమాండ్ స్పందనపై ఉత్కంఠ**
**నేడు నడ్డాతో రాంచందర్‌రావు భేటీ**

కమలం పార్టీ పంచాయితీ ఢిల్లీకి చేరింది. మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌పై బహిరంగంగా చేసిన తీవ్ర విమర్శలు బీజేపీతోపాటు మిగతా రాజకీయ పక్షాల్లో చర్చనీయాంశమైన విషయం తెలిసిందే..! దీనిపై పార్టీ అధినాయకత్వం ఎలా స్పందించబోతోంది? అనేది ఉత్కంఠంగా మారింది. ఈటలపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటుందా? లేక సంజయ్‌తో సయోధ్య కుదిర్చే ప్రయత్నం చేస్తుందా? అన్నది చర్చనీయాంశమైంది. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు కూడా ఢిల్లీ వెళ్తుండడంతో.. అధిష్ఠానం వైఖరి ఆసక్తికరంగా మారిందన్న అభిప్రాయం పార్టీ వర్గాల్లో వ్యక్తమవుతోంది. ఈటల వ్యాఖ్యలకు సంబంధించి రాష్ట్ర పార్టీ ముఖ్యులు వీడియో క్లిప్పింగ్‌లను శనివారమే పార్టీ అధినాయకత్వానికి నివేదించగా, ఆదివారం మరో నివేదికను అందించినట్లు సమాచారం. ఈటల నాలుగేళ్ల క్రితం పార్టీలో చేరినప్పటి నుంచి.. ఆయనకు ఇచ్చిన ప్రాధాన్యతను ఈ నివేదికలో పొందుపరిచారు. “ఈటల రాజేందర్, ఆయన అనుచరులు బీజేపీలో చేరి నాలుగేళ్లయ్యింది. నాటి కేసీఆర్ సర్కారు ఆయనను మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేసి, కేసులు పెట్టి జైలుకు పంపేందుకు సిద్ధమైతే.. బీజేపీ ఆదుకుంది. పార్టీలో చేర్చుకుని, హుజూరాబాద్ ఉప ఎన్నికలో టికెట్ ఇచ్చింది. ఆయన గెలుపుకోసం పార్టీ శ్రేణులు అహరహం శ్రమించాయి.




3 వేల మంది కాషాయ కార్యకర్తలతోపాటు ఆరెస్సెస్ కార్యకర్తలు, జాతీయవాదులంతా హుజూరాబాద్‌లో ఊరూరా పాగా వేసి.. సొంత ఖర్చుతో తింటూ, సత్రాల్లో, చెట్ల కింద బస చేస్తూ.. ఇంటింటికీ వెళ్లి, ఈటల గెలుపును భుజాన వేసుకుని పనిచేశారు. బీజేపీలో చేరిన కొద్ది రోజులకే ఈటలను ఏకంగా బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడిగా నియమించారు. ఆయనకున్న రాజకీయ అనుభవం, నేతలతో ఉన్న పరిచయాలను దృష్టిలో పెట్టుకుని, ఏకంగా జాయినింగ్స్ కమిటీ బాధ్యతలను కూడా అప్పగించారు. అయితే.. ఒక్క ముఖ్య నేతను కూడా ఆయన బీజేపీలోకి తీసుకురాలేకపోయారు. అటు గజ్వేల్, ఇటు హుజూరాబాద్ ఎన్నికల్లో పోటీచేసే అవకాశం కల్పించడమే కాకుండా.. కేసీఆర్‌ను ఢీకొట్టడానికి అన్ని విధాలా పార్టీ అండగా నిలిచింది. అయినా రెండు స్థానాల్లో చేదు ఫలితమే మిగిలింది. అయినప్పటికీ గత పార్లమెంట్ ఎన్నికల్లో సునాయసంగా గెలిచే మల్కాజిగిరి టక్కెట్ ఇచ్చి గెలిపించుకున్నాం” అని ఆ నివేదికలో పేర్కొన్నారు. మరోవైపు, ఈటల అనుచరులకు పదవులు, ప్రాధాన్యత ఇవ్వలేదనే ప్రచారాన్ని తిప్పికొడుతూ.. కరీంనగర్ జిల్లా, మండల, బూత్ కమిటీల జాబితాను పార్టీ జిల్లా నాయకత్వం విడుదల చేసింది. అందులో ఈటల రాజేందర్ అనుచరులకే 60 శాతానికిపైగా పదవులను కట్టబెట్టినట్లు పేర్కొంటూ.. వారి వివరాలను విడుదల చేసింది. కాగా, సోమవారం నుంచి పార్లమెంటు సమావేశాలు కూడా ప్రారంభం కానుండడంతో.. కేంద్ర మంత్రులు జి.కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌తోపాటు కొంతమంది పార్టీ ఎంపీలు ఆదివారం ఢిల్లీ వెళ్లారు. ఈటల మాత్రం సోమవారం ఉదయం వెళ్లనున్నారు.

## మోదీ సేవలు ఇంకొన్నాళ్లు అవసరం

**ఆయన ప్రపంచంలోనే అత్యుత్తమ నేత**
**ఏఐతో మహిళల కొలువులకు ముప్పు**
**బీజేపీ సీనియర్ నేత రాంమాధవ్**



దేశం కోసం ప్రధాని మోదీ ఎంతో శ్రమిస్తున్నారని, ఆయన సేవలు మరికొన్నాళ్లు అవసరమని బీజేపీ మాజీ ప్రధాన కార్యదర్శి రాంమాధవ్ అన్నారు. భారత్ విశ్వగురుగా, బ్రాండ్ భారత్‌గా ఎదగాలంటే ఇంకా ఎంతో చేయాల్సింది ఉందని వ్యాఖ్యానించారు. 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యాన్ని చేరుకోవాలంటే దూరదృష్టి ఉండాలని, ప్రపంచవ్యాప్తంగా మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా మన అడుగులు ఉండాలని అభిప్రాయపడ్డారు. రాంమాధవ్ రచించిన ‘ది న్యూ వరల్డ్– ట్వంటీ ఫస్ట్ సెంచరీ గ్లోబల్ ఆర్డర్ అండ్ ఇండియా’ పుస్తకావిష్కరణ కార్యక్రమాన్ని ఫోరం ఫర్ నేషనలిస్ట్ థింకర్స్ ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్‌లోని తాజ్‌కృష్ణ హెూటల్‌లో నిర్వహించారు. 21వ శతాబ్దంలో ప్రపంచాన్ని ప్రభావితం చేసిన పరిణామాలు, ప్రపంచవ్యాప్తంగా మారుతున్న పరిస్థితుల్లో భారత్ పాత్రను పుస్తకంలో వివరించారు. ఈ సందర్భంగా రాంమాధవ్ మాట్లాడారు. ప్రధాని మోదీ ప్రపంచంలోనే అత్యుత్తమ నాయకుడని, ఆయనను ప్రపంచ దేశాలు సైతం గౌరవిస్తున్నాయని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా మారుతున్న పరిణామాల్లో సాంకేతిక పరిజ్ఞానమే కీలకపాత్ర పోషించబోతోందని చెప్పారు. అప్పుడే ఆర్టిఫిషియల్ జనరల్ ఇంటెలిజెన్స్(ఏజీఐ) కూడా అందుబాటులోకి వచ్చిందని, ఇది మరింత వాడుకలోకి వస్తే 30 శాతం ఉద్యోగాలు కోల్పోవడం ఖాయమని తెలిపారు. అందులో మహిళలే ఎక్కువ ఉంటారని, ఎందుకంటే వారికి సంబంధించిన ఉద్యోగాల్లోనే ఏజీఐ వినియోగం ఎక్కువ ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఐఎఫ్ఎస్ అధికారి వెంకటేశ్ వర్మ, నల్సార్ వీసీ ప్రొఫెసర్ కృష్ణదేవరావు, బెస్ట్ ఇన్నోవేషన్ యూనివర్సిటీ వీసీ డాక్టర్ రూప వాసుదేవన్, తదితరులు పాల్గొన్నారు.

# హనుమకొండలో అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం!

**అనుబంధంగా క్రీడా పాఠశాల కూడా..**
**వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని**
**అధికారులకు సీఎం రేవంత్ ఆదేశం**
**ఉమ్మడి వరంగల్ ఎమ్మెల్యేల విజ్ఞప్తిపై స్పందన**

రాష్ట్రంలో మరో అంతర్జాతీయ స్థాయి క్రికెట్ స్టేడియం నిర్మాణానికి సీఎం రేవంత్‌రెడ్డి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలంలోని ఉనికిచర్లలో అంతర్జాతీయ స్థాయి క్రికెట్ స్టేడియం, దానికి అనుబంధంగా క్రీడా పాఠశాలను మంజూరు చేస్తామని ఉమ్మడి వరంగల్ జిల్లా ఎమ్మెల్యేలకు ఆయన హామీ ఇచ్చారు. ఈ మేరకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, నాయిని రాజేందర్‌రెడ్డి, రేవూరి ప్రకాశ్ రెడ్డి, నాగరాజు, యశస్వినీరెడ్డి ఆదివారం సీఎం రేవంత్‌రెడ్డిని ఆయన నివాసంలో కలిశారు. రాష్ట్రానికి రెండో రాజధానిగా అభివృద్ధి చెందుతున్న వరంగల్‌లో అంతర్జాతీయ స్థాయి క్రికెట్ స్టేడియం, క్రీడా పాఠశాలను ఏర్పాటు చేయాలని వినతిపత్రం సమర్పించారు. హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ఉనికిచర్లలో జాతీయ రహదారికి ఆనుకుని 50 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని, క్రికెట్ స్టేడియం, క్రీడా పాఠశాల ఏర్పాటుకు అనువుగా ఉంటుందని సీఎం దృష్టికి తెచ్చారు.



ఉమ్మడి జిల్లాల వారీగా క్రీడా మైదానాలు, క్రీడా పాఠశాలలు ఏర్పాటు చేసే ఆలోచనలో ఉన్న సీఎం రేవంత్‌రెడ్డి.. ఉమ్మడి వరంగల్ జిల్లా ఎమ్మెల్యేల విజ్ఞప్తి పట్ల సానుకూలంగా స్పందించారు. ఓరుగల్లు నగరంలో అంతర్జాతీయ స్థాయిలో క్రికెట్ స్టేడియం, క్రీడా పాఠశాల నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాధనలు, విధివిధానాలు సిద్ధం చేయాలంటూ యువజన, క్రీడల శాఖ కార్యదర్శిని ఆదేశించారు. నెలాఖరులోగా స్టేడియం, క్రీడా పాఠశాల ఏర్పాటుకు సంబంధించిన వివరాలతో నివేదిక ఇవ్వాలని సూచించారు. అతి త్వరలోనే క్రికెట్ స్టేడియం, క్రీడా పాఠశాల మంజూరుకు చర్యలు తీసుకుంటానంటూ ఎమ్మెల్యేలకు హామీ ఇచ్చారు. ఇందుకు సంబంధించి వారం, పది రోజుల్లో ఉత్తర్వులు జారీ కానున్నట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. కాగా, తమ విజ్ఞప్తికి వెంటనే సానుకూలంగా స్పందించిన సీఎం రేవంత్‌రెడ్డికి ఎమ్మెల్యేలు కృతజ్ఞతలు తెలిపారు.

## కరిచిన పెంపుడు కుక్క.. రేబీస్‌తో యజమాని మృతి

**సూర్యాపేట జిల్లా మేళ్లచెర్వులో ఘటన**



ఎంతో అల్లారుముద్దుగా పెంచుకుంటున్న పెంపుడు కుక్కే తమ ఇంట్లో విషాదాన్ని నింపుతుందని ఆ కుటుంబసభ్యులు ఊహించలేదు. దానిపై దాడి చేసిన వీధికుక్కలను యజమాని తరుముతుండగా పొరపాటున పెంపుడు కుక్క ఆయన్ను కరవడంతో రేబిస్ సోకి మరణించారు. ఈ ఘటన సూర్యాపేట జిల్లా మేళ్లచెర్వు మండలం కందిబండ గ్రామంలో జరిగింది. కందిబండ గ్రామానికి చెందిన తాపీ మేస్త్రి దక్కం మధు (42) కొంతకాలంగా ఇంట్లో ఓ కుక్కను పెంచుకుంటున్నారు. గత నెల 20వ తేదీన ఆ కుక్కపై కొన్ని వీధి కుక్కలు దాడిచేశాయి. వాటిని మధు తరుముతుండగా పొరపాటున పెంపుడు కుక్క ఆయన్ను కరిచింది. వెంటనే ఆయన మేళ్లచెర్వు ప్రాథమిక వైద్యశాలకు వెళ్లి చికిత్స పొందారు. ఈ క్రమంలో ఆయనకు రేబీస్ సోకింది. వ్యాధి తీవ్రం కావడంతో కుటుంబసభ్యులు ఈ నెల 15వ తేదీన హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. అనంతరం వైద్యుల సూచన మేరకు ఇంటికి తిరిగొచ్చారు. ఈ క్రమంలో రేబిస్ వ్యాధి ముదిరి శనివారం మధు ఇంట్లోనే మృతి చెందారు.

## నేడు, రేపు భారీ వర్షాలు



రాష్ట్రం లో సోమ, మంగళవారాల్లో కొన్ని జిల్లాల్లో అక్కడక్కడా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. రెండు రోజుల పాటు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. సోమవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, మెదక్, కామారెడ్డి, నాగర్ కర్నూల్ జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు అక్కడక్కడా కురుస్తాయని పేర్కొంది. ఈ జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. ఇక సిరిసిల్ల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, జనగామ, సిద్దిపేట, యాదాద్రి భువనగి రి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్‌నగర్, వనపర్తి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈ జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది.

# బీటెక్ సెకండియర్‌లో బ్రాంచ్ మార్పు!



‘ఇంజనీరింగ్‌లో మొదట చేరిన బ్రాంచ్ చదవడం కష్టంగా ఉంది.. కొనసాగాలన్న ఆసక్తి లేదు.. వేరే బ్రాంచ్‌కి మారే అవకాశమివ్వండి’... ఒకటి, రెండు సెమిస్టర్లు పూర్తయి అత్యధిక పేపర్లు ఫెయిలయ్యాక విద్యార్థులు తెలంగాణ ఉన్నత విద్యామండలి కార్యాలయానికి వచ్చి చేస్తున్న విజ్ఞప్తి ఇది. గత ఏడాదికాలంలో వెయ్యి మందికి పైగా విద్యార్థులు ఇలాంటి దరఖాస్తులు చేశారు. ఇంజనీరింగ్ కాలేజీలో ఒకసారి చేరాక ఇంటర్నల్ స్లైడింగ్, స్పాట్ కౌన్సెలింగ్ ప్రవేశాల ప్రక్రియ పూర్తయ్యాక ఇతర కోర్సుల్లో చేరడం సాధ్యం కాదు. ప్రారంభంలో ఆసక్తిగా చేరిన విద్యార్థులు తర్వాత కొనసాగేందుకు ఆసక్తి చూపడం లేదు. ఇష్టంలేని కోర్సు చదవలేక, అందులో ఉత్తీర్ణత సాధించలేక చదువుకు దూరమవుతున్నారు. ఇలా అనాసక్తితో బీటెక్ మధ్యలోనే మానేసిన వారు, నాలుగేళ్లు ఎలాగోలా నెట్టుకొచ్చినా తర్వాత బీటెక్ పట్టా పొందనివారి సంఖ్య ఏటా పెరుగుతోంది. గత రెండేళ్లలో దాదాపు 9 వేల మంది విద్యార్థులు చదువు మధ్యలోనే ఆపేసినట్టు అధికారిక గణాంకాలు పేర్కొంటున్నాయి. ఈ నేపథ్యంలో విద్యార్థి ఆసక్తికి అనుగుణంగా ద్వితీయ సంవత్సరంలోనూ బ్రాంచ్ మారే అవకాశం ఇవ్వాలని తెలంగాణ ఉన్నత విద్యామండలి భావిస్తోంది. ఈ దిశగా నిపుణుల సూచనలతో ప్రతిపాదనలు సిద్ధం చేస్తోంది. ప్రభుత్వం అనుమతిస్తే ఈ విద్యా సంవత్సరం నుంచే అమలు చేసే అవకాశాలున్నాయి.

**ఇంటర్నల్ స్లైడింగ్‌తో కోర్ కోర్సులకు నష్టం..** ఇంజనీరింగ్ విద్య విద్యార్థుల ఆసక్తులకనుగుణంగా ఉండాలన్న లక్ష్యం తో కొత్త సంస్కరణలు అమలుచేయాలని తెలంగాణ ఉన్నత విద్యామండ లి భావిస్తోంది. ఇంజనీరింగ్‌లో ప్రవేశాలు పొందిన వారిలో అనేక మంది మధ్యలోనే చదువు ఆపేస్తుండగా.. మరికొందరు నాలుగేళ్ల తర్వాత కూడా తప్పిన సబ్జెక్టులు ఉత్తీర్ణులు కాలేక ఇంజనీరింగ్‌కు దూరమవుతున్నారు. దీనికి పరిష్కారంగా ద్వితీయ సంవత్సరంలోనూ బ్రాంచ్ మారే అవకాశమివ్వాలని ఉన్నత విద్యామండలి భావిస్తోంది. మొదటి సంవత్సరం ప్రవేశాల్లో రెండో విడత కౌన్సెలింగ్ పూర్తయ్యాక ఇంటర్నల్ స్లైడింగ్‌లో ఒకే కాలేజీ పరిధిలో వేరే బ్రాంచ్‌కి మారే అవకాశం ఉంటుంది. ఈ విధానంలో అనేక మంది ఆసక్తితో కోర్ ఇంజనీరింగ్ బ్రాంచ్‌లో ప్రవేశం పొందిన తర్వాత.. ఇంటర్నల్ స్లైడింగ్‌లో అవకాశం ఉంటే సీఎస్ఈకి వెళ్లిపోతున్నారు. గత ఏడాది ఎప్‌సెట్ కౌన్సెలింగ్‌లో దాదాపు 5,500 మంది ఇంటర్నల్ స్లైడింగ్ అవకాశాన్ని వినియోగించుకున్నారు. వీరంతా కోర్ కోర్సులైన ఈసీఈ, ఈఈఈ, సివిల్, మెకానికల్ వదిలి సీఎస్ఈ, అనుబంధ బ్రాంచ్‌లను ఎంచుకున్నారు. రెండు విడతల కౌన్సెలింగ్ పూర్తయ్యాక మెకానికల్ ఇంజనీరింగ్‌లోని మొత్తం 4,456 సీట్లలో 3,983 (89.38%) సీట్లు భర్తీకాగా.. ఇంటర్నల్ స్లైడింగ్ తర్వాత ఇందులోని అనేకమంది సీఎస్ఈకి వెళ్లడంతో చివరగా మెకానికల్‌లో రాష్ట్రవ్యాప్తంగా 2,086 (46.81%) సీట్లు మిగిలిపోయాయి. అలాగే ట్రిపుల్‌ఈలో మొత్తం 6,303 సీట్లుండగా.. 2,326, ఈసీఈలో మొత్తం 15,634లో 1,401 సీట్లు మిగిలిపోయాయి. మిగిలిన సీట్లన్నీ భర్తీ చేయాలన్న లక్ష్యంగా ఇంటర్నల్ స్లైడింగ్ చేస్తున్నా.. కోర్ బ్రాంచ్‌లకు తీరని నష్టం జరుగుతోంది. రెండో సంవత్సరంలో విద్యార్థులకూ ఇంకో అవకాశం ఇస్తే కోర్ బ్రాంచ్‌ల్లోనూ సీట్లు భర్తీ అయ్యే అవకాశం ఉంటుందని ఉన్నత విద్యా మండలి భావిస్తోంది.

## భారత్ మరో కీలక ఘనత... మలేరియా నివారణకు స్వదేశీ వ్యాక్సిన్

భారత్ మలేరియా నిర్మూలన దిశగా కీలక ముందడుగు వేసింది. భారత వైద్య పరిశోధన మండలి (%×జీ=%), భువనేశ్వర్‌లోని రీజనల్ మెడికల్ రీసెర్చ్ సెంటర్ (%=వీ=జదీదీ%), నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మలేరియా రీసెర్చ్ (%చీ×వీ=%) మరియు డిపార్ట్‌మెంట్ ఆఫ్ బయోటెక్నాలజీ–నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇమ్యూనాలజీ (%ఔదీ–చీ××%) సంయుక్తంగా ‘అడ్‌ఫాల్సివాక్స్’ అనే స్వదేశీ మలేరియా వ్యాక్సిన్‌ను అభివృద్ధి చేస్తున్నాయి. ఈ వ్యాక్సిన్ ను మలేరియాకు కారణమయ్యే అత్యంత ప్రమాదకరమైన ప్లాస్మోడియం ఫాల్సిపారమ్ పరాన్నజీవి యొక్క రెండు కీలక దశలను లక్ష్యంగా చేసుకుని రూపొందించారు. ప్రీ–క్లినికల్ పరీక్షల్లో ఈ వ్యాక్సిన్ అద్భుతమైన ఫలితాలను చూపింది. ఇది ప్లాస్మోడియం ఒకే దశను లక్ష్యంగా చేసుకునే సాంప్రదాయ వ్యాక్సిన్‌లతో పోలిస్తే విస్తృత రక్షణను అందిస్తుందని, రోగనిరోధక వ్యవస్థ నుంచి మలేరియా పరాన్నజీవి తప్పించుకునే అవకాశం తక్కువగా ఉంటుందని పరిశోధనలు చెబుతున్నాయి. దీర్ఘకాల రోగనిరోధక శక్తిని అందిస్తుందని, ఈ వ్యాక్సిన్ సాధారణ గది ఉష్ణోగ్రత వద్ద 9 నెలలకు పైగా స్థిరంగా ఉంటుందని పరీక్షలు సూచిస్తున్నాయి. ఈ వ్యాక్సిన్‌ను లాక్టోకాకస్ లాక్టిస్ బ్యాక్టీరియా ఉపయోగించి తయారు చేశారు, ఇది వ్యక్తులను రక్షించడమే కాకుండా మలేరియా వ్యాప్తిని కూడా తగ్గిస్తుంది. ఐసీఎంఆర్ ఈ వ్యాక్సిన్ టెక్నాలజీని పరిశ్రమలకు, తయారీదారులకు నాన్–ఎక్స్‌క్లూజివ్ ఒప్పందాల ద్వారా లైసెన్స్ చేయాలని యోచిస్తోంది. దీని ద్వారా విస్తృత ప్రజారోగ్య ప్రయోజనాలను సాధించడం లక్ష్యంగా ఉంది.

# అవసరమైతే ముద్రగడను జగన్ ఎయిర్ లిఫ్ట్ చేయమన్నారు: చిర్ల జగ్గిరెడ్డి

**అస్వస్థతకు గురైన వైసీపీ నేత ముద్రగడ పద్మనాభం**
**కాకినాడ మెడికేర్ ఆసుపత్రిలో చికిత్స**
**పరామర్శించిన కోనసీమ జిల్లా వైసీపీ అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి**
**ముద్రగడ తనయుడితో జగన్ ఫోన్ లో మాట్లాడారని వెల్లడి**

వైసీపీ నేత, కాపు ఉద్యమ నాయకుడు ముద్రగడ పద్మనాభం అస్వస్థతకు గురికావడం తెలిసిందే. ప్రస్తుతం ఆయన కాకినాడ మెడికేర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ నేపథ్యంలో, కోనసీమ జిల్లా వైసీపీ అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి కాకినాడ వెళ్లి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ముద్రగడను పరామర్శించారు. ఆసుపత్రిలో ఉంటూ తండ్రి బాగోగులు చూసుకుంటున్న ముద్రగడ కుమారుడు గిరితో మాట్లాడారు. ఆయనకు ధైర్యం చెప్పారు.



అనంతరం చిర్ల జగ్గిరెడ్డి మీడియాతో మాట్లాడారు. ముద్రగడ ఆరోగ్య పరిస్థితి ప్రస్తుతం బాగానే ఉందని వెల్లడించారు. జగన్... ముద్రగడ కుమారుడు గిరితో ఫోన్ లో మాట్లాడి పరిస్థితిని తెలుసుకున్నారని వివరించారు. ఎలాంటి ఇబ్బంది వచ్చినా, మెరుగైన వైద్యం కోసం ఎక్కడికైనా సరే ఎయిర్ లిఫ్ట్ చేయడానికి సిద్ధంగా ఉండాలని జగన్ ఆదేశించారని జగ్గిరెడ్డి పేర్కొన్నారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com